[Price: Rs.9-00 Paise.

Registered No. HSE-49.

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART-IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 12 ] HYDERABAD, SATURDAY, DECEMBER 20, 2014.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 డిశంబరు 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2014లోని 12వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ బిల్లు, 2014.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కొత్త రాజధాని ప్రాంతమును ప్రకటన చేయుటకునూ, రాజధాని అభివృద్ధి ప్రాంతమును ప్రణాళికాబద్ధంగా రూపొందించుటకై ప్రణాళికల రూపకల్పన, సమన్వయం, నిర్వహణ, పర్యవేక్షణ, ఆర్థిక సహాయం, నిధులు చేకూర్చుట వంటి వాటి కొరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థను స్థాపించుటకునూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కొత్త రాజధాని నిర్మాణమును చేపట్టుటకునూ మరియు కొత్త రాజధాని ప్రాంతములో పట్టణ సర్వీసులను నిర్వహించి పర్యవేక్షించుటకునూ మరియు ఇందుకు ఆనుషంగికమైన విషయముల కొరకునూ నిబంధించుటకైన బిల్లు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పునర్ విభజన కొరకు పార్లమెంటుచే ఆంధ్రప్రదేశ్ పునర్ విభజన చట్టము, 2014 చేయబడినందునను;

సదరు చట్టపు 4వ పరిచ్ఛేదము యొక్క నిబంధన ననుసరించి, నియమిత దినమున మరియు అప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రస్తుతమున్న ప్రాదేశిక ప్రాంతములలో, సదరు చట్టపు 3వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడినవి కాక, ఇతర ప్రాదేశిక ప్రాంతములతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కూడి ఉండవలెనని, నిర్దేశిస్తున్నందునను;

సదరు చట్టపు 5వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన కాలావధి ముగిసిన తరువాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కొత్త రాజధాని ఉండాలని సదరు పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) నిర్దేశిస్తున్నందునను;

తదనంతర రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ కు రాజధాని విషయంలో, వివిధములైన ప్రత్యామ్నాయాలను అధ్యయనం చేసి, సదరు రాష్ట్రమునకు రాజధానిని ఏర్పాటు చేయుటకు, సదరు చట్టము చేయబడిన తేదీ నుండి ఆరు నెలలకు మించని కాలావధి లోపల సముచితమైన సిఫారసులు చేయుటకును కేంద్ర ప్రభుత్వము ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయవలెనని సదరు చట్టపు 6వ పరిచ్ఛేదము ఉద్దేశిస్తున్నందునను;

రాజధాని ప్రాంతమును ఏర్పాటుచేసి దాని సర్వతోముఖాభివృద్ధి కొరకు ఒక ప్రాధికార సంస్థను ఏర్పాటుచేయు నిమిత్తం ఒక శాసనము చేయుట అవసరమని భావించినందునను;

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

## అధ్యాయము - 1

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ఈ చట్టపు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రఖ్యాపించిన విధంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత మంతటికిని విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజిటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరువిధముగా ఉన్ననే తప్ప,-

(1) "వ్యవసాయము" అను పద పరిధియందు సేద్యము చేయుట, పంటలను, పండ్లు, కూరగాయలను పండించుట, పూలు, గడ్డి, చెట్లు పెంచుట, తోటలను మరియు పూల చెట్లను పెంచుట, పశుగణము అనగా గుర్రములు, గాడిదలు, కంచరగాడిదలు, పందులు కోళ్ల పెంపకం, చేపలు పట్టుట, తేనెటీగల పెంపకం, పండ్ల తోటల నిర్వహణ మరియు సాగుకు లేక ఏదేని వ్యవసాయ ప్రయోజనాలకు అనుబంధమైన మరియు అనుషంగమైన భూమిని వినియోగించుట చేరియుండును. అయితే, భవనమునకు అనుబంధమై ఉన్న భూమిని పూలతోటకు ఉపయోగించిన యెడల అట్టి భూమి చేరియుండదు మరియు 'వ్యవసాయక' అను పదమును తదనుసారంగా అన్వయించు కొనవలెను;

(2) "సదుపాయం" అను పద పరిధియందు రోడ్లు, వీధులు బహిరంగ ప్రదేశములు, పార్కులు, పచ్చిక బయళ్లు, ఆట స్థలములు/క్రీడా మైదానములు, వినోద స్థలములు, పర్యాటక స్థలములు, నీరు మరియు విద్యుత్తు సరఫరా, వీధి దీపములు, మురుగుపారుదల, డ్రైనేజి, ప్రజాపనులు సమాచార వ్యవస్థ మరియు ఈ చట్టపు ప్రయోజనము నిమిత్తము, ప్రభుత్వం అధిసూచన ద్వారా సదుపాయముగా నిర్దిష్టపరచునట్టి ఇతర వినియోగ సేవలు మరియు సౌకర్యములు చేరియుండును;

(3) "ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక" అనగా రాజధాని ప్రాంతములోపల నివాస, వాణిజ్య, రవాణా, హరిత/బహిరంగ మిశ్రమ వినియోగము, ప్రజోపయోగ సంస్థలు, సామాజిక మౌలిక సదుపాయములు, పారిశ్రామిక ప్రాంతములు మరియు ఇటువంటి వాటి వివరములన్నింటినీ తెలుపుతూ, ఆమోదించబడిన సమ్యగ్దృష్టి (పర్స్పెక్టివ్) ప్రణాళిక మరియు బృహత్ (మాస్టరు) ప్రణాళికల పరిధిలోపల రూపొందించిన ఐదు సంవత్సరముల ప్రణాళిక అని అర్థము;

(4) "ప్రాధికార సంస్థ" అనగా ఈ చట్టపు 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటుచేయబడిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అని అర్థము; ఈ పదపరిధి యందు ఈ చట్టము క్రింద లేదా అందుచేయబడిన నియమములు లేదా స్థాయీ ఉత్తర్వుల క్రింది కొన్ని కృత్యములను నిర్వర్తించు నిమిత్తము ప్రభుత్వము ద్వారా నియమించబడిన కమీషనరు లేదా డెప్యూటీ కలెక్టరు హోదా కంటే తక్కువ కాని సమర్థ ప్రాధికారి చేరియుండును.

(5) (ఎ) "భవనము" అను పదపరిధి యందు నివాసము, పారిశ్రామిక, వాణిజ్య లేక ఏదేని ఇతర ప్రయోజనముల కొరకు ఉద్దేశించబడి వాస్తవముగా వినియోగములో ఉన్నదైనను లేక లేకున్నను ఏదేని కట్టడము లేక నిర్మాణము లేక కట్టడములోని లేక నిర్మాణములోని కొంతభాగము చేరియుండును;

(బి) "భవన నిర్మాణపు పనులు" అను పదపరిధి యందు ఈ క్రిందివి చేరియుండును,--

(i) ఏదేని భవనము లేదా భవనము యొక్క ఏదేని భాగపు నిర్మాణము లేదా పునర్నిర్మాణము;

(ii) భవనము లేదా భవనము యొక్క ఏదేని భాగంపైన లేదా ఏదేని ఖాళీ స్థలముపైన పై కప్పు వేయుట లేదా తిరిగి పై కప్పువేయుట;

(iii) ఒక భవనమునకు సంబంధించి మురుగుపారుదల పారిశుద్యపు ఏర్పాట్లను లేక భద్రతపరమైన ఏర్పాట్లను ప్రభావితంచేయు, ఏదేని వస్తు సంబంధమైన లేక కట్టడ సంబంధమైన మార్పులు లేదా భవనమునకు అదనపు చేర్పులు లేక యజమానికి చెందని భూ భాగము వైపు లేదా ఏదేని వీధిలోనికి ద్వారం నిర్మించుట;

(6) "రాజధాని నగర ప్రాంతం" అనగా ఈ చట్టపు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు రాజధాని ప్రాంతముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రాజధాని ప్రాంతంగా గుర్తించి, అధిసూచించబడిన ప్రాంతం అని అర్థము;

(7) "రాజధాని ప్రాంతం" అనగా ఈ చట్టపు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు రాజధాని ప్రాంతముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి ప్రయోజనముల నిమిత్తం అధిసూచించబడిన ప్రాంతం;

(8) "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 2013 క్రింద రిజిస్టరు చేయబడిన నిగమిత సంస్థ అని అర్థము మరియు ఇందులో ఫర్మ్ లేక వ్యక్తుల అసోసియేషను చేరియుండును; 2013లోని 30వ చట్టము.

(9) "కమీషనరు" అనగా రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ యొక్క కమీషనరు అని అర్థము;

(10) "అభివృద్ధిపరచు వ్యక్తి" అను పదపరిధిలో వైయక్తిక వ్యక్తి, కంపెనీ, లేదా అసోసియేషను నిగమితమొనర్చబడినను, లేకున్నను వ్యక్తుల సంస్థ, సహకార సంఘం, నిగమసంస్థ లేదా ఈ చట్టం క్రింద తగురీతిగా ఆమోదించబడిన ప్రణాళిక రూపకల్పన లేదా అభివృద్ధి పథకపు అభివృద్ధి పనులను చేపట్టుటకు లైసెన్సు ఇవ్వబడిన జాతీయ లేదా అంతర్జాతీయ ఏజెన్సీ అని అర్థము;

(11) "అభివృద్ధి" అనగా విభిన్న వ్యాకరణ రూపాంతరాలతోసహా భూమిలో, భూమి పైన, భూమిమీద లేక భూమి లోపల భవన నిర్మాణం, ఇంజనీరింగు, గనుల త్రవ్వకం లేక ఇతర పనులు చేపట్టుట, లేదా ఏదేని భవనము లేక భూమి లేక రెండింటిలో ఏదేని భవనపు వినియోగం లేదా భూమి లేదా ఏదేని వారసత్వపు భవనము లేక దాని ఆవరణలో ఏదేని వస్తు లేదా నిర్మాణపు మార్పు మరియు ప్రస్తుతమున్న భవనము, కట్టడము, నిర్మాణమును కూలగొట్టుట చేరియుండను మరియు ఇందులో భూమి పునర్ అభివృద్ధి, భూమిని తిరిగి గట్టిపరచుట, పరిసరాల పరిరక్షణ, లేఔట్లను రూపొందించుట మరియు ఏదేని భూమిని ప్లాట్లుగా విభజించుట మరియు సదుపాయముల అభివృద్ధి కూడ చేరి యుండును; మరియు "అభివృద్ధి చేయుట" అను పదమును తదనుసారంగా అన్వయించుకొనవలెను;

(12) "అభివృద్ధి నిధి" అనగా ఈ చట్టపు 25వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన నిధి అర్థము;

(13) "అభివృద్ధి ప్రణాళిక" అనగా ప్రాధికార సంస్థ యొక్కఅధికారితా పరిధి లోపలి స్థానిక ప్రాంతపు అభివృద్ధి లేదా పునర్ అభివృద్ధి లేదా మెరుగుపరచేందుకైన సమగ్ర ప్రణాళిక అని అర్థం; ఇవి మధ్య తరహా కాలావధి (ఐదు సంవత్సరముల) విధాన నిర్ణయాలు, కార్యక్రమాలు మరియు సామాజిక-ఆర్థిక మరియు భూమి వినియోగంలోని తీరుమ తెలియజేసేటువంటి ఉపరితల అభివృద్ధి ప్రతిపాదనల వివరములతో పర్యావలోకన ప్రణాళికను తలపెంపజేస్తూ సదరు అధికారిత పరిధి అంతటికి లేక అందలి భాగమునకు వర్తించును;

(14) "అభివృద్ధి ప్రాజెక్టు లేదా ప్రాజెక్టు" అనగా ఆమోదిత అభివృద్ధి ప్రణాళిక పరిధి లోపల రూపొందించిన ప్రణాళికలు అని అర్థము. ఇందు ఆధారిత మౌలిక సదుపాయాలతో సవివరమైన పర్కింగ్ లే అవుటులు మరియు అభివృద్ధి వ్యయము, ఆర్థిక వనరు మరియు వాటి నిర్వహణ కొరకైన పత్రములతో కూడిన దస్తావేజులు చేరి ఉండును;

(15) "అభివృద్ధి పథకము" అభివృద్ధి ప్రణాళిక కొరకు అవసరమైన భూమిని భూసేకరణ, లేదా భూ సమీకరణ లేదా ఏదేని ఇతర పద్ధతుల ద్వారా సమాకూర్చుకొను పద్ధతి మరియు సమకూర్చుకొన్న భూమిలో ప్రణాళికను అమలుపరచటకైన వివరములు. ఆ భూమి ఏవిధంగా ఉపయోగించబడుతుందీ, అభివృద్ధిపరచబడుతుందీ అభివృద్ధి జరుగుటకు ముందు అనుసరించవలసిన విధానము తెలియపరుస్తూ ఆ భూమిపై హక్కులను ఖాయపరుస్తూ ఆ వివరములన్నింటినీ దస్తావేజులో చేర్చవలెను;

(16) "ఫ్లోరు స్పేస్ ఇండెక్సు లేదా ఫ్లోరు ఏరియా దామాషా" అనగా భాగఫలము లేదా అన్ని ఫ్లోరుల మొత్తం విస్తీర్ణమునకు, ప్లాటు మొత్తం విస్తీర్ణమునకు గల దామాషాను వందచే గుణించగా వచ్చు దామాషా;

(17) "గత ప్రాధికార సంస్థ" అనగా విజయవాడ-గుంటూరు, తెనాలి-మంగళగిరి పట్టణ అభివృద్ధి ప్రాధికార సంస్థ అని అర్థము;

(18) "ప్రభుత్వం" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అని అర్థము;

(19) "వారసత్వపు భవనము" అనగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆవరణలతో కూడిన ఏదేని భవనము లేదా అందలి ఏదేని భాగము లేదా నిర్మాణము లేదా సుందర కళాకృతులు, హస్తకళలు లేదా సౌందర్య శాస్త్రం లేదా సాంస్కృతిక లేదా పర్యావరణ లేదా జీవావరణ ప్రయోజనముల సంరక్షణలు చేరిఉంటాయి;

(20) "మౌలిక సదుపాయాల ప్రణాళిక" అనగా ప్రస్తుతం ఉన్న మరియు ప్రతిపాదిత భారీ మౌలిక సదుపాయాలను అనగా రింగు/రేడియలు/గ్రిడ్ రోడ్లతోసహా అన్ని విస్తారణలు, రవాణా, విద్యుత్తు, నీటిసరఫరా, సహజ మురుగు పారుదల, సివరేజి సిస్టమ్, ఘన వ్యర్థ పదార్థాల తొలగింపు మరియు వాటి పద్ధతుల నిర్వహణ, సమాచార వ్యవస్థ మరియు విద్యుత్ ప్లాంటులు, రోడ్లు, రహదారులు, రైలుమార్గాలు, మెట్రో మార్గములు, విమానాశ్రయాలతో సహా అటువంటి వాటిని తెల్పు ప్రణాళిక చేరియుండును;

(21) "భూమి" అనగా భూమి నుండి లభించే ప్రయోజనములు మరియు భూబద్ధమై యున్న లేక భూబద్ధమైనదానికి దేనికైనను శాశ్వతముగా బిగించిన వస్తువులు చేరియుండును;

(22) "భూసమీకరణ పథకం" అనగా వివిధ యజమాన్యముల క్రింద ఉన్న చిన్న చిన్న భూ కమతములను ఒక పెద్ద భూకమతముగా ఏర్పరచి అందులో ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయములను చేకూర్చి ఆవిధంగా తయారు చేసిన భూమి నుండి పార్కులు, ఆటస్థలములు, బలహీన వర్గముల గృహనిర్మాణముల వాటి కొరకు కొన్ని బహిరంగ ప్రదేశములను మరియు పాఠశాలలు, ఆసుపత్రులు ఇతర సామాజిక సౌకర్యములు, రోడ్లు, మరియు ఈ చట్టము క్రింద తెలుపబడిన ఇతర మౌలిక సదుపాయముల కొరకు కొంత స్థలమును, అదేవిధంగా మౌలిక సదుపాయములు, సౌకర్యాల అభివృద్ధిపరచుటకైన ఖర్చును రాబట్టుకొను నిమిత్తం కొంత స్థలమును మినహాయించుకొని మిగిలిన భూమిని యజమానులకు తిరిగి ఇచ్చు పథకము అని అర్థము;

(23) "భూమి వినియోగము" అనగా ప్లాటుగా చేయబడిన భూమి లేక దానిపై గల భవనము దేని కొరకు వినియోగించబడుచున్నదో లేక వినియోగించుటకు ఉద్దేశించ బడినదో అట్టి ప్రధాన వినియోగం అని అర్థము. భూమి వినియోగము ననుసరించి ప్లాటును వర్గీకరించు నిమిత్తం, భూమి వినియోగము అనుపదపరిధిలో ఆ భూమికి సంబంధించిన అనుబంధ వినియోగము కూడా చేరి ఉన్నట్లుగా భావించవలెను;

(24) "స్థానిక సంస్థ" అనగా సంబంధిత చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన
1965 లోని 6వ చట్టము
పురపాలక కార్పొరేషను లేదా ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 క్రింద ఏర్పాటు చేయబడిన పురపాలిక లేక నగర పంచాయితీ లేదా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము,
1994లోని 13వ చట్టము.
1994 క్రింద ఏర్పాటుచేయబడిన గ్రామపంచాయతీ లేక పురపాలక సేవల కొరకు సంబంధిత చట్టము క్రింద ఏర్పడిన ఏదేని ఇతర సంస్థ అని అర్థము;

(25) "మాస్టర్ ప్లాన్" అనగా మౌలిక సదుపాయములు, రవాణా ప్రణాళిక, నివాస వాణిజ్య ప్రాంతములు, వినియోగసంస్థలు, సామాజిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక, వ్యవసాయ ప్రాంతములు, జీవావరణ రక్షిత ప్రాంతములు వంటి వాటి కొరకు రాజధాని మొత్తము ప్రాంతమును లేక అందలి భాగమును తయారుచేసి అట్టి భూమిని వినియోగించుటకైన ప్రణాళిక అని అర్థము. ఇది అట్టి రూపకల్పన స్థాయిలో 20 సంవత్సరముల కాలావధికి తయారు చేయబడి ప్రతి 5 సంవత్సరములకు పునరీక్షించబడ వచ్చును;

(26) "అధిసూచన" అనగా ఈ క్రింది విధముగా,-

(ఎ) ఆంధ్రప్రదేశ్ గెజెటు/జిల్లా గెజెటులో;

(బి) రాజధాని ప్రాంతంలో ప్రచారంలో ఉన్న రెండు దినపత్రికలలో, వాటిలో ఒకటి తెలుగు భాషలో ప్రచురితము గావలెను;

(సి) గ్రామ పంచాయితీ, పురపాలిక, పురపాలక కార్పొరేషనులో మరియు సందర్భానుసారం జిల్లా కలెక్టరు, రెవిన్యూ డివిజన్ అధికారి, తాసిల్దారు, జిల్లా రిజిష్ట్రారు, సబ్-రిజిష్ట్రారు కార్యాలయములలో తెలుగు భాషలోను;

(డి) ప్రాధికార సంస్థ యొక్క వెబ్ సైటులో అప్ లోడు చేసినట్లు; లేదా

(ఇ) ప్రాధికార సంస్థ నిర్ణయించిన విధంగా

ప్రచురించబడిన 'అధిసూచన' అని అర్థము, మరియు "అధిసూచిత" అనుపదమును తదనుసారముగ అన్వయించుకొనవలెను.

(27) "ఆక్రమణదారు" అను పదములో, -

(ఎ) కిరాయిదారు;

(బి) భూమిని స్వాధీనంలో కలిగి ఉన్న లేదా దానిని ఇతర విధముగా వినియోగిస్తున్న యజమాని;

(సి) అద్దె లేని కిరాయిదారు;

(డి) ఏదేని భూమి స్వాధీనమును కలిగి ఉన్న లైసెన్సుదారు;

(ఇ) ఏదేని భూమి వినియోగించినందులకు, స్వాధీనము నందు కలిగి ఉన్నందుకుగాను యజమానికి నష్టపరిహారము లేదా ఇతర పరిహారము చెల్లించవలసియున్న ఎవరేని వ్యక్తి

చేరియుండును.

(28) "నిర్వహణ నిర్మాణములు" అనగా ఈ క్రింది ఏవేని సర్వీసుల తాత్కాలిక లేదా శాశ్వత నిర్వహణ, సంరక్షణ, అభివృద్ధి లేదా కార్యనిర్వహణకు అవసరమైన ఏవేని నిర్మాణములు, అనగా రైల్వేలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ఇతర ముఖ్యమైన రోడ్లు, జలదారులు, ఓడరేవులు, వాయు మార్గములు మరియు విమానాశ్రయములు, తపాలా, భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ యొక్క టెలికమ్యూనికేషన్ సర్వీసులు, వైర్లెస్, ప్రసార మరియు సమాచారము వంటి ఇతర విధానములు, విద్యుచ్ఛక్తి, రక్షణ, చమురు మరియు సహజవాయు కమీషను/గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రాధికార సంస్థ లేదా ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ చేపట్టిన పనులు, సామాజిక జీవనమునకు అట్టి సర్వీసు నిర్వహణ, సంరక్షణ, అభివృద్ధి లేక కార్యనిర్వహణకు ఆవశ్యకమని భావించిన యెడల ప్రభుత్వము, ఈ ఖండపు ప్రయోజనముల నిమిత్తము అధిసూచన ద్వారా ప్రఖ్యానము చేసిన ఏదేని ఇతర సర్వీసు.

విశదీకరణ:- సందేహ నివృత్తి కొరకు ఈ క్రింది నిర్మాణములను-

(i) క్రొత్త నివాస భవనముల విషయంలో, (గేటు లాడ్జీలు, పరిమిత అత్యవసర నిర్వహణ సిబ్బంది క్వార్టర్లు వంటివి కానివి), రైల్వే కాలనీల లోని రోడ్లు మరియు మురుగు నీటి కాలువలు, హోటళ్లు, క్లబ్బులు, విద్యా సంస్థలు మరియు పాఠశాలలు;

(ii) ఏదేని ఇతర సర్వీసు విషయంలో కొత్త భవనము, కొత్త కట్టడము లేదా కొత్త స్థాపన లేదా దాని యొక్క ఏదేని విస్తరణ;

ఈ ఖండపు అర్థంలో నిర్మాణముగా భావించబడరాదు.

(29) అభివృద్ధి పథకమునకు సంబంధించి "అసలు ప్లాటు" అనగా రెవెన్యూ రికార్డుల ననుసరించి యజమాని యందు నిహితమై ఉన్న భూభాగము లేదా అభివృద్ధి పథకపు అధిసూచన ప్రకటన తేదీ నాటికి అతని స్వాధీనములో ఉన్న ప్లాటు, వీటిలో ఏది తక్కువైతే అది అని అర్థము. అభివృద్ధి పథకము తయారీ మరియు మంజూరును చేపట్టునపుడు ప్లాటుపైగల ఒప్పందపు షరతులు మరియు ఋణాధిభారములపై ప్రభారము లేకుండా ఉండును;

(30) ఏదేని ఆస్తికి సంబంధించి ఈ పద పరిధియందు "యజమాని" అనగా రెవిన్యూ రికార్డులలో ఎవరి పేరిట ఆస్తి రిజిస్టరైయున్నదో ఆ వ్యక్తి, ప్రస్తుతానికి తన సొంత అకౌంటుపై స్వీకరిస్తున్న లేదా ఎవరేని ఇతర వ్యక్తి యొక్క అకౌంటుపై లేదా తరఫున లబ్ది పొందుటకు హక్కు గలిగిన ఎవరేని ఇతర వ్యక్తి లేదా ఏజెంటు, ట్రస్టీ, సంరక్షకుడు, మేనేజరు లేదా ఎవరేని ఇతర వ్యక్తి కొరకు స్వీకరించు వ్యక్తి లేదా ఏదేని మతపరమైన లేదా ధార్మిక సంబంధ సంస్థ కొరకు ఆస్తి యొక్క అద్దెలు లేదా లాభాలను స్వీకరించు ఎవరేని ఇతర వ్యక్తి చేరియుండును. మరియు దానియొక్క స్వాధీనమును కలిగి ఉన్న తాకట్టుదారు కూడా చేరియుండును. మరియు వ్యక్తి, కంపెనీ, ట్రస్టు, సంస్థ, రిజిస్టరైన సంస్థ, రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వం మరియు వాటి క్రింది శాఖలు, సంస్థలు మరియు అలాంటివే ఇతర సంస్థలు అని అర్థము;

(31) "హద్దు ప్రాంతము" అనగా ఈ చట్టపు 148వ పరిచ్ఛేదము క్రింద అట్టి దానిగా ప్రఖ్యానము చేయబడిన రాజధాని ప్రాంతపు వెలుపలి ప్రాంతమని అర్థము;

(32) "సమ్యగ్దృష్టి (పర్స్పెక్టివ్) గల ప్రణాళిక" అనగా ప్రభుత్వ విధానాలతో సమభాగాలు గల రాజధాని ప్రాంత భూ ఉపరితల-ఆర్థిక అభివృద్ధి యొక్క గమ్యస్థానములు, విధానములు, వ్యూహరచనలు మరియు సాధారణ కార్యక్రమాలను సమకూర్చు వ్యూహరచనా దీర్ఘకాలిక (100 సంవత్సరాల) ప్రణాళిక అని అర్థము. ఇందులో రాజధాని ప్రాంతమంతటికిని తయారు చేయబడిన భూమి వినియోగం, మౌలిక సదుపాయాలు, రవాణా మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దిశానిర్దేశము చేయునట్టి మరియు అది ప్రతి పది సంవత్సరములకొకసారి సవరించడానికి వీలుగా ఉంటుంది. సదరు ప్రణాళిక భూమి వినియోగపు జోనులు అనగా వ్యవసాయ జోను, పారిశ్రామిక జోను, హరితజోను, రాజధాని ప్రాంత జోనుతో కలిసిన ఇతర మౌలిక సదుపాయాల ప్రతిపాదనలు అనగా ఎక్స్‌ప్రెస్ వేలు, రహదారులు, రైలు మరియు మెట్రో కారిడారులు, నీరు, విద్యుదుత్పత్తి మరియు పంపిణీ కేంద్రాలు, మురుగు పారుదల ప్రణాళికలు, జీవావరణ సంబంధ మరియు అటవీ జోనులు మరియు అటువంటివన్నీ చేరియుండును.

(33) "ప్రణాళిక" అనగా ప్రణాళికీకరణ ప్రాంతంలో ప్రతిపాదనలు, విధాన నిర్ణయాలు మరియు సంక్షిప్తికల వివరణ మరియు ప్రణాళిక ప్రాంతంలో అభివృద్ధిని క్రమబద్ధీకరించుట చేరియుండును. మరియు మ్యాపు లేదా మ్యాపులు లేదా వాటన్నింటి యొక్క దస్తావేజుల ప్రతులు మరియు సందర్భానుసారము ఈ చట్టము క్రింద తయారు చేయబడిన సమ్యగ్దృష్టి (పర్స్పెక్టివ్) ప్రణాళిక, రాజధాని ప్రాంత, రాజధాని నగర అభివృద్ధి ప్రణాళిక, స్థానిక సంస్థ లేదా స్థానిక ప్రాంతపు ప్రణాళికలు చేరియుండును;

(34) "విహిత" అనగా చట్టము క్రింద చేయబడిన నియమములు మరియు వినియమముల మరియు/లేదా స్థాయీ ఉత్తర్వుల ద్వారా విహితపరచిన అని అర్థము;

(35) "తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటు" అనగా అభివృద్ధి పథకము ద్వారా ఏ విధంగానైన మార్పుచేయబడిన తుదిప్లాటు/భూమి అని అర్థము;

(36) "వినియమము" అనగా ఈ చట్టపు లక్ష్యములను నెరవేర్చు నిమిత్తము ప్రాధికార సంస్థచే ఆయాసమయములందు చేయబడిన వినియమములు అని అర్థము;

(37) "నివాసం" అను పదపరిధియందు మనుషులు నివసించుట కొరకు వినియోగించు ఏదేని భూమి లేక భవనము లేక దానిలోని ఏదేని భాగము చేరియుండును మరియు 'నివాసము కొరకు వినియోగించు' అనుపదబంధమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(38) "నియమము" అనగా రాష్ట్ర శాసన మండలి సమక్షమున ప్రవేశపెట్టి ప్రభుత్వము ద్వారా ఈ చట్టము క్రింద చేయబడిన నియమము అని అర్థము;

(39) "సెక్టారు" అనగా సవివరమైన ప్రణాళిక మరియు అమలు కొరకు చేపట్టబడిన రాజధాని నగరము యొక్క భాగము అని అర్థము;

(40) "స్థాయీ ఉత్తర్వు" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన స్థాయీ ఉత్తర్వు అని అర్థము మరియు ఈ చట్టము క్రింద తయారు చేయబడిన జోనింగువినియమములు మరియు ప్రణాళికల యొక్క భాగముగా చేయబడిన ఇతర వినియమములు చేరియుండును;

(41) "బదిలీచేయదగిన అభివృద్ధి హక్కు" అనగా ఈ ప్రణాళికలోని ప్రజా ప్రయోజనము నిమిత్తం నియోగించబడిన ప్లాటు నుండి తిరిగి పొందగల పరిహారపు హక్కు. అంటే అంతస్తు విస్తీర్ణపు ఇండెక్సు లేదా ప్లాటుకు అనుమతించదగు అంతస్తు విస్తీర్ణపు దామాషా ఆధారంగా లెక్కించిన నిర్మాణపు విస్తీర్ణపు షరతులతో ఆ ప్లాటుకు అనుమతించదగు అంతస్తు విస్తీర్ణపు దామాషాలో యజమాని స్వయంగా వినియోగించుకొను హక్కు లేదా ఆయన దానిని మరొకరికి బదిలీచేయుట ద్వారా ప్రణాళికలో పేర్కొనిన మరొక చోటుకు అనుమతించదగిన హక్కు పరిమితికి అదనంగా వినియోగించు నిమిత్తం ప్రాధికార సంస్థకు రుణాధిభారములేవీ లేకుండా సంబంధిత ప్లాటును అప్పగించుట; మరియు

(42) "జోను" అనగా ఈ చట్టము క్రింద భద్రత చేకూర్చు, అభివృద్ధిచేయు, మరియు అభివృద్ధిని నియంత్రించు మరియు పట్టణ సేవలను సమకూర్చు నిమిత్తం ఒక నిర్దిష్ట ప్రధాన భూ వినియోగం లేదా పట్టణ పనితీరులో గుర్తించబడిన రాజధాని ప్రాంతం లేదా రాజధాని నగర ప్రాంతంలోని ఒక విభాగము అని అర్థము, మరియు 'జోనింగు నియంత్రణ' అను పదమును తదనుసారము అన్వయించుకొనవలెను;

అధ్యాయము - 2

రాజధాని ప్రాంతమును, రాజధాని నగర ప్రాంతమును మరియు ప్రాధికార సంస్థ ఏర్పాటును ప్రఖ్యానించుట.

3. (1) ఈ చట్టము ప్రారంభమైన తర్వాత వెంటనే రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా అందు నిర్దిష్టపరచునట్టి తేదీ నుండి మరియు ఈ చట్ట ప్రయోజనముల నిమిత్తం అట్టి పట్టణ లేదా గ్రామీణ ప్రాంతములతో కూడి ఉండు 'ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాంతము'ను రాజధాని ప్రాంతముగా ప్రఖ్యానించవచ్చును. రాజధాని ప్రాంతమును మరియు రాజధాని నగర ప్రాంతమును ప్రఖ్యానించుట.

(2) అధిసూచనలో 'రాజధాని ప్రాంతము'నకు సంబంధించి దాని యొక్క హద్దులను నిర్వచించవలెను మరియు అంతేకాక ఈ విషయంలో అవసరమైనప్పుడెల్లను అట్టి అధిసూచన నుండి ఏదేని ప్రాంతమును వదలివేయవచ్చును లేదా అందు చేర్చవచ్చును.

(3) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తం ఈ చట్టము ప్రారంభమైన తరువాత వీలైనంత త్వరగా రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా, అందు నిర్దిష్టపరచునట్టి తేదీ నుండి అట్టి పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాలతో కూడి ఉండు 'రాజధాని నగర ప్రాంతం'గా 'ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర ప్రాంతము'ను ప్రఖ్యానించవచ్చును.

(4) అధిసూచనలో 'రాజధాని నగర ప్రాంతము'నకు సంబంధించి దాని యొక్క హద్దులను నిర్వచించవలెను మరియు అంతేకాక ఈ విషయంలో అవసరమైనప్పుడెల్లను అట్టి అధిసూచన నుండి ఏదేని ప్రాంతమును వదలివేయవచ్చును లేదా అందు చేర్చవచ్చును.

(5) రాజధాని ప్రాంతంలో ప్రస్తుతమున్న గ్రామ పంచాయితీలు, పురపాలికలు మరియు పురపాలక కార్పొరేషనులు ఈ చట్టపు నిబంధనలకు అసంబద్ధం కానట్టి మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న సంబంధిత శాసనముల క్రింద చేయబడిన నియమాల ఆధారంగా వాటికి సంబంధించిన పరిధులలో నిర్వాహక విధులను నిర్వహిస్తూ ఉండవలెను.

(6) రాజధాని నగర ప్రాంతంలోపల ఉన్న రెవిన్యూ, పోలీసు, విద్యుచ్ఛక్తి, రవాణా, గృహనిర్మాణం, పరిశ్రమలు, విద్య, అగ్నిమాపక, వైద్య మరియు ఆరోగ్య, సంక్షేమ, పౌర సరఫరాలు, పర్యావరణ, రోడ్లు మరియు భవనాలు, రిజిస్ట్రేషను మరియు స్టాంపులు, అబ్కారీ, పర్యాటన మరియు సాంస్కృతిక, యువజన వ్యవహారాలు, క్రీడలు వంటి ప్రభుత్వ అధ్వర్యంలోని అన్ని శాఖలు కమీషనరుకు నివేదించవలెను.

(7) ప్రభుత్వము యొక్క ఏదేని శాఖచే నిర్వహించబడుతున్న ఏ కార్యవిధినైనను ప్రభుత్వం అధిసూచన ద్వారా ప్రాధికార సంస్థకు బదిలీ చేయవచ్చును.

రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు.

4.(1) ఈ చట్టపు నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం, 3వ పరిచ్ఛేదము క్రింద అధిసూచించబడిన రాజధాని ప్రాంతం కొరకు ఇందు ఇటుపిమ్మట 'ప్రాధికార సంస్థ' అని పిలువబడు 'ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ'ను ఏర్పాటు చేయవచ్చును. ఇది పైన పేర్కొన్న నిగమసంస్థ పేరుతో ఆస్తిని ఆర్జించు, కలిగిఉండు, వ్యయనం చేయు అధికారముతో శాశ్వత ఉత్తరాధికారమును, సామాన్య మొహరును కలిగియుండి, మరియు చర, స్థిరాస్తులు రెండింటిని కలిగి ఉండవచ్చును, సదరు నిగమనామముతో అది దావాలు వేయవచ్చును మరియు దానిపై దావాలు వేయబడ వచ్చును.

(2) ప్రాధికార సంస్థ ఈ క్రింది సభ్యులతో కూడియుండును, వారెవరనగా,-

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఈయన చైర్ పర్సనుగా ఉందురు;

(బి) ఆంధ్రప్రదేశ్ పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖను నిర్వహిస్తున్న మంత్రి, ఈయన వైస్-చైర్-పర్సనుగా ఉందురు;

(సి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న మంత్రి - సభ్యుడు;

(డి) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - సభ్యుడు;

(ఇ) ప్రభుత్వ కార్యదర్శి, పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ - సభ్యుడు;

(ఎఫ్) ప్రభుత్వ కార్యదర్శి, ఆర్థిక శాఖ - సభ్యుడు;

(జి) సభ్యులుగా ప్రభుత్వము అవసరమని భావించునట్టి రవాణా, రోడ్లు మరియు భవనములు, ఇంధనం శాఖలను లేదా అట్టి ఇతర శాఖలను నిర్వహిస్తున్న నలుగురు ప్రభుత్వ కార్యదర్శులు - సభ్యులు;

(హెచ్) ప్రాధికార సంస్థ కమీషనరు ఈయన సభ్యుడుగా-సమావేశకర్తగా ఉందురు;

(ఐ) రాష్ట్రప్రభుత్వముచే నియమించబడు నలుగురు నిపుణులు, జాతీయ లేదా అంతర్జాతీయంగా వీరు పట్టణ పరిపాలన, పట్టణ ప్రణాళిక, పరిరక్షణ పర్యావరణ మరియు రవాణా రంగాలలో అనుభవము కలిగి ఉంటారు; మరియు

(జె) ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రభుత్వం అవసరమని తలచునట్టి ఎవరేని ఇతర అధికారి లేదా నిపుణుడు.

5. ఖాళీలు ఏర్పడిన మూలంగా లేక, మరియు సభ్యులు హాజరుకాని కారణంగా ప్రాధికార సంస్థ ఏర్పాటు మరియు పునర్ ఏర్పాటు, వాటి ప్రొసీడింగులు ఈ చట్టము యొక్క మొదటి అనుసూచి ప్రకారం ఉండవలెను.

6(1) ప్రాధికార సంస్థ యొక్క కార్యనిర్వాహక కమిటీ ఈ క్రింది సభ్యులతో కూడి ఉండవలెను, వారెవరనగా-

(ఎ) పురపాలక పరిపాలన మరియు పట్టణ వ్యవహారాల శాఖకు ఇన్-ఛార్జిగా ఉన్న ప్రభుత్వ కార్యదర్శి, ఈయన చైర్మనుగా ఉందురు;

(బి) ఆర్థిక శాఖకు ఇన్-ఛార్జిగా ఉన్న ప్రభుత్వ కార్యదర్శి, ఈయన సభ్యుడుగా ఉందురు;

(సి) కమీషనరు, ఈయన సభ్యుడు -సమావేశ కర్తగా ఉందురు; మరియు

(డి) ఆరుగురికి మించకుండా ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ప్రభుత్వ కార్యదర్శులు లేదా ప్రభుత్వ శాఖాధిపతులు;

(2) ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యనిర్వాహక కమిటీ ఎవరేని ప్రభుత్వ శాఖాధిపతులను లేదా నిపుణులను ఆహ్వానించవచ్చును.

(3) ప్రాధికార సంస్థ యొక్క సాధారణ పర్యవేక్షణ మరియు నియంత్రణకు లోబడి ప్రాధికార సంస్థ యొక్క వ్యవహారాల యాజమాన్యము కార్యనిర్వాహక కమిటీ యందు నిహితమైయుండును.

(4) ప్రాధికార సంస్థ, ఈ చట్టపు వినియమములను మరియు లక్ష్యములను సాధించుటకు, కార్యనిర్వాహక కమిటీ అనుసరించవలసిన ప్రక్రియ మరియు ముఖ్యముగా సమావేశములు జరపడం, అట్టి సమావేశముల కొరకు నోటీసు ఇవ్వడం, వాటి వ్యవహారము లను, నిర్ణయములను భద్రపరచడం మరియు అట్టి యూనిట్లను అభిరక్షలో ఉంచుటకు, ఉత్పత్తి మరియు తనిఖీలను క్రమబద్ధం చేయుటకై స్థాయీ ఉత్తర్వులను చేయవలెను.

7. ప్రాధికార సంస్థ యొక్క ఆదేశముల మరియు అధికారముల ప్రత్యాయోజన మునకు లోబడి, కార్యనిర్వాహక కమిటీ లేదా కమీషనరు ప్రాధికార సంస్థ వినియోగించదగిన ఏదేని అధికారమును వినియోగించుకోవచ్చును లేదా ఏదేని చర్యను తీసుకొనవచ్చును.

ఇతర కమిటీల నియామకము.

8.(1) ప్రాధికార సంస్థ ఆయా సవిషయములందు తాను యుక్తమని భావించునట్టి సభ్యులతో కూడిన మరియు అట్టి రీతిలో అట్టి కమిటీతోసహా సంబంధంగల మరియు విహిత పరచబడునట్టి కాలావధికి కమిటీలను నియమించవచ్చును, తాను కాంక్షించు సహాయము లేదా సలహానిచ్చు ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులను, ఈ చట్ట ప్రయోజనములకు సంబంధించిన ఏదేని విషయాన్ని విచారించి, నివేదించుటకు అట్టి కమిటీలకు పంపవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ప్రతి కమిటీ, ఆయాసమయ ములందు ప్రాధికార సంస్థచే దానికి ఇవ్వబడు ఏవేని సూచనలకు కట్టుబడి వుండవలెను మరియు ప్రాధికార సంస్థ అట్లు నియమించిన ఏదేని కమిటీ ఏర్పాటును ఏ సమయములో నైనను మార్పు చేయవచ్చును లేదా ఏదేని అట్టి నియామకమును రద్దు చేయవచ్చును. ప్రాధికార సంస్థ సభ్యులలో ఒకరిని అట్టి ప్రతి కమిటీకి ఛైర్మనుగా నామనిర్దేశము చేయవలెను.

(3) కమిటీలు అనుసరించదగు ప్రక్రియ మరియు కమిటీలకు సంబంధించిన అన్ని ఇతర విషయములు స్థాయీ ఉత్తర్వులలో విహితపరచబడునట్లు ఉండవలెను.

9.(1) ప్రాధికార సంస్థకు సామాన్య మొహరు ఉండవలెను మరియు అట్టి మొహరును ప్రాధికార సంస్థ ఆయాసమయములందు తలచునట్లు మార్పు చేయవచ్చును. సామాన్య మొహరు, దస్తావేజులు నిర్వహణ.

(2) ప్రాధికార సంస్థ యొక్క మొహరు అవసరమైన అన్ని డీడ్లు, దస్తావేజులు మరియు ఇతర పత్రములపై సామాన్య మొహరును ముద్రవేయవలెను మరియు సామాన్య మొహరుతో ముద్రవేసిన ప్రతి పత్రము ప్రాధికార సంస్థ అధికారిచే సంతకం చేయబడవలెను, మరియు ప్రాధికార సంస్థ సభ్యునిచే లేదా ఇందు నిమిత్తం ప్రాధికార సంస్థచే తగువిధంగా ప్రాధికారమీయబడిన నిర్దిష్ట ఇతర వ్యక్తిచే ధృవీకరణ సంతకం కూడా చేయబడవలెను, మరియు మొహరు తగువిధంగా, యుక్తంగా ముద్రవేయబడినదని అట్టి సంతకము తగిన సాక్ష్యమై ఉండును.

(3) ప్రాధికార సంస్థ యొక్క ఏదేని విషయానికి సంబంధించి ఏదేని కరారులో ఇతర పత్రం విషయంలో ప్రాధికార సంస్థ తరఫున పత్రం వ్రాయుటకు లేదా సంతకం చేయుటకు ప్రాధికార సంస్థ తీర్మానం లేదా ఇతరత్రా వ్రాతపూర్వకముగా సాధారణంగా గాని, ఒక నిర్దిష్ట సందర్భంలోగాని ప్రాధికార సంస్థ తన అధికారిని నియమించ వచ్చును.

## అధ్యాయము - 3

## ప్రాధికార సంస్థ కృత్యములు, అధికారములు

10.(1) ఈ చట్టము యొక్క నిబంధనలకు, నియమములకు మరియు వినియమములకు లోబడి, ప్రాధికార సంస్థ ఈ క్రింది కృత్యములు కలిగి ఉండును:- ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు.

(ఎ) <u>ప్రణాళిక :</u>

(i) గణనీయమైన ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయమును సాధించుట కొరకు రాజధాని ప్రాంతములో మరియు మరింత నిర్దిష్టంగా రాజధాని నగర ప్రాంతంలో అవసరమగు సర్వేలను నిర్వహించడం ద్వారా మౌలిక ప్రణాళికలతోసహా దీర్ఘకాలిక ప్రణాళిక, బృహత్ ప్రణాళిక, అభివృద్ధి ప్రణాళికలు మరియు ప్రాంత అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి సవరించడం;

(ii) సమగ్రమైన, రవాణా లక్ష్యంగల మరియు పర్యావరణపరంగా గణనీయమైన అభివృద్ధిని చేసేటట్లు చూడడానికి వీలుగా రాజధాని ప్రాంతం కొరకు మండలీకరణ వినియమములు, భవన నిర్మాణ మరియు ఇంధన సంహితలు మరియు ఏవేని ఇతర అభివృద్ధి నియంత్రణ ప్రమాణాలను రూపొందించడం;

(iii) అభివృద్ధి నియంత్రణ ప్రమాణాలు మరియు నియమములు లేదా స్థాయి ఉత్తర్వులు మరియు రాజధాని ప్రాంతంలో భవన నిర్మాణానికి మరియు అభివృద్ధికి నిబంధించే అన్ని ఇతర సంబంధిత మరియు అదేవిధమైన ప్రమాణాల పునరీక్షణ, పరిశీలన మరియు ఆమోదించుట;

(బి) <u>ప్రాంత అభివృద్ధి:</u>

(i) ప్రాధికార సంస్థ యొక్క విధులను పూర్తిగా గాని పాక్షికంగా గాని వినియోగిస్తూ ప్రాధికార సంస్థచే ఆమోదించబడిన ప్రణాళికలను అమలుచేయడం కొరకు అభివృద్ధి ప్రణాళికలను రూపకల్పన చేయుట;

(ii) అభివృద్ధి పథకాలు లేదా అభివృద్ధి ప్రాజెక్టులు లేదా ప్రణాళికల క్రింద స్వయంగా గాని లేదా అభివృద్ధిదారు లేదా ఏదేని ఏజెన్సీ లేదా ఏదేని స్థానిక సంస్థ ద్వారా సంయుక్తంగాగాని అభివృద్ధి పథకములను అమలుచేయుట మరియు అట్టి పనులను అమలుచేయుట;

(iii) రాజధాని ప్రాంతంలో ప్రణాళికాబద్ధమైన ట్రాఫిక్ అభివృద్ధిని మరియు రవాణా పద్ధతిని, రవాణా-లక్ష్య అభివృద్ధిని పెంపొందించుటకు వీలుగా రవాణాకు సంబంధించిన అన్ని ప్రమేయములను ఆమోదించుట, సమన్వయుపరచుట మరియు అమలుపరచుట;

(iv) ఆర్థికంగా బలహీన వర్గాలు, ప్రవాసుల కొరకు తగిన గృహనిర్మాణ విధానాలను రూపొందించుట, పర్యవేక్షించుట మరియు అమలుచేయుట;

(v) రాజధాని ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి మరియు కొత్తగా జీవనోపాధి అవకాశాలను ఏర్పాటు చేయుటకు ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి వాటిని అమలుచేయుట;

(vi) ప్రాధికార సంస్థ నిర్వహణ తద్వారా నిర్వాసితులైన వ్యక్తులు తిరిగి స్థిరపడు నిమిత్తం లేదా ఏదేని ఇతర ప్రయోజనం నిమిత్తం ప్రాధికార సంస్థ యుక్తమని తలచునట్టి భూమికి ఆమోదం ఇవ్వడం, అభివృద్ధి చేయడం; అమ్మకం, లీజు, అద్దె లేదా ఇతర ప్రయోజనం కొరకు ఏదేని భవనమును నెలకొల్పడం, మార్పిడి చేయడం, మెరుగుపరచడం మరియు విస్తరణ చేయడం; మరియు ప్రజాభద్రత, రిక్రియేషన్, సంక్షేమం మరియు పార్కింగు ప్రదేశములను పెంపొందించడం కొరకు సేవలు, సౌకర్యాలను కల్పించడం వంటి వాటి కొరకు ప్రతిపాదనలు, ప్రణాళికలు మరియు ప్రాజెక్టులను తయారుచేసి నిర్వహించడం;

(vii) ఏదేని అభివృద్ధి ప్రాజెక్టు కొరకు ఆర్థిక నిధులను సేకరించడం మరియు అట్టి ప్రాజెక్టు లేదా పథకమును నిర్వహించుటకు స్థానిక సంస్థలకు సహాయమును విస్తరింపజేయడం;

(viii) ఏదేని అభివృద్ధి ప్రణాళిక లేదా పథకము యొక్క నిర్వహణ పనిని ఏదేని స్థానిక సంస్థకు అప్పగించడం.

(సి) <u>వినియమము:</u>

(i) అభివృద్ధి ప్రణాళికలు మరియు వినియములననుసరించి అభివృద్ధి కార్యక్రమములను క్రమబద్ధం చేయుటకు మరియు అభివృద్ధి ప్రక్రియలో కళాత్మకత, సమర్థత మరియు పొదుపును పాటించుట;

(ii) రాజధాని ప్రాంతంలో ప్రణాళికలు ఆమోదించుట మరియు భూమి అభివృద్ధి నిర్వహణ మరియు నియంత్రణ;

(iii) హద్దు ప్రాంతము యొక్క అభివృద్ధిని క్రమబద్ధం చేయుట.

(డి) <u>రాజధాని నగర ప్రాంతం:</u>

(i) అభివృద్ధి పథకములు లేదా ప్రాజెక్టులను చేపట్టుటకు అనుమతించుట, అభివృద్ధిపరచు వారికి సహకరించుట, మరియు ప్రాజెక్టు నిర్వహణను మానిటరు చేయుట మరియు అట్టి పథకముల మరియు ప్రాజెక్టుల ఆర్థిక వనరులను ఆమోదించుట;

(ii) రాజధాని నగర ప్రాంతము మరియు ఇతర ప్రజా ప్రయోజనము కొరకు నగరంలో విశాలమైన ఉమ్మడి మౌలిక సదుపాయాలు కల్పించుట మరియు భవన నిర్మాణం మరియు నిర్వహణను చేపట్టుట;

(iii) యూజరు ఛార్జీలను వసూలు చేయు అధికారములను ప్రత్యాయోజనము చేయుట ద్వారా ప్రత్యక్షంగా లేదా ప్రైవేటు సేవలు సమకూర్చు వారి ద్వారా రాజధాని నగర ప్రాంతమును మైత్రి పర్యావరణ సుందర నగరంగా రూపొందించేందుకు రాజధాని నగరంలో పట్టణ సదుపాయాలను సమకూర్చుట మరియు నిర్వహించుట;

(iv) రాజధాని నగరంలో పట్టణ లేక మరియు వినియోగి సేవలు ముఖ్యంగా శుభ్రత, కళాత్మకత, ఆరోగ్య మరియు పరిశుభ్రత విషయంలో అత్యుత్తమ ప్రమాణాలను సమకూర్చి, నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు కొరకు విధానాలు రూపొందించి, అమలుపరచుట;

(v) సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అందుబాటులో ఉండే మరియు సమర్థవంతమైన పట్టణ సర్వీసులను సమకూర్చుట.

(ఇ) సాధారణ విషయములు:

(i) రాజధాని ప్రాంతంలో మైత్రీ పూర్వక పర్యావరణ పెట్టుబడులను ప్రోత్సహించుట;

(ii) ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రాధికార సంస్థ యొక్క ప్రయోజనములు మరియు కృత్యములకు సంబంధించిన విషయాలలో పరిశోధనను నిర్వహించుట, పెంపొందించుట మరియు ప్రోత్సహించుట;

(iii) రాజధాని ప్రాంతపు నివాసితుల మధ్య సృజనాత్మకతను ప్రోత్సహించుట;

(iv) ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు మరియు కార్యక్రమాలను రాజధాని ప్రాంతంలో లేదా ఇతర చోట్ల ఏ రూపంలోనైనా ప్రచారమును నిర్వహించి ప్రోత్సహించుట;

(v) ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద ప్రాధికార సంస్థపై విధించబడిన కృత్యముల నిర్వర్తనకు భూమి, భవనము, నిర్మాణం, భూవినియోగం, వినోద లేదా గణాంక వివరములను సేకరించుట, సంగ్రహించుట మరియు విశ్లేషించుట;

(vi) రాజధాని ప్రాంతంలో భూ ప్రణాళిక మరియు భూమి అభివృద్ధికి సంబంధించి నట్టి విషయాలతోపాటు సలహా మరియు సమాచార సేవలను ప్రభుత్వము నకు సమకూర్చుట;

(vii) ప్రాధికార సంస్థ ఏర్పాటుకు కారణమైన లక్ష్యాల పురోభివృద్ధికి అవసరమైనట్టి లేదా అనుషంగికమైన మరియు కారణభూతమైన వాటిని చేయుట ప్రభుత్వముచే అప్పగించబడునట్టి ఇతర పనులు మరియు విషయములను చేపట్టుట;

(viii) అభివృద్ధి నిధికి మరియు శాఖల మధ్య అంతర్గత సమన్వయమునకు సంబంధించిన సమస్యలు, ప్రాజెక్టు ఆలస్యములు వంటి సమస్యలను శీఘ్రముగా పరిష్కరించుట;

(ix) ఏదేని కట్టడము మరియు చారిత్రక, సాంప్రదాయిక, ప్రాచీన, శిల్పకళ, పరిరక్షణ విషయాలలో హితం కలిగిన వాటి సంరక్షణ మరియు పరిరక్షణ కొరకు ప్రతిపాదనలను చేయుట లేదా ప్రభుత్వానికి లేదా ఎవరేని వ్యక్తి లేదా శాసనిక సంస్థకు ప్రతిపాదనలను సమర్పించుట;

(x) రాజధాని ప్రాంతంలో లేదా ఇతర చోట్ల ప్రాధికార సంస్థ సముచితమని భావించునట్టి భవన నిర్మాణ ప్రాజెక్టు లేదా పథకము లేదా పట్టణ అభివృద్ధిని నిర్వహించుటకు లేదా నిర్వహించుటకు ఉద్దేశించినట్టి ప్రభుత్వ శాఖకు, వ్యక్తికి, కంపెనీకి మరియు కార్పొరేషనుకు సమాచారమును సమకూర్చుట మరియు సలహా ఇచ్చుట మరియు ఏజెంటుగా మరియు సంప్రదింపుదారుగా చేయుట;

(xi) రాజధాని ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్ ట్రాన్సుమిషన్ కార్పొరేషను, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషను కంపెనీ లిమిటెడు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రోడ్లు మరియు భవనముల శాఖ, గృహనిర్మాణ సంస్థ, గృహ నిర్మాణ మండలి, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల కార్పొరేషను లిమిటెడు మరియు అట్టి ప్రభుత్వ సంస్థల/శాఖల మధ్య సమన్వయం చేకూర్చి వాటికి ఆదేశములిచ్చుట;

(xii) అభివృద్ధి మరియు భూ పునర్ అభివృద్ధిని ప్రభుత్వం సముచితమని భావించునట్టి ప్రయోజనముల కొరకు ప్రభుత్వమునకు చెందినట్టి భూమిని సేకరించుట, విక్రయము, బదిలీ, లీజు ఏ విధంగానైనను, వినియోగమును అన్యాక్రాంతము గావించుటకు లైసెన్సులు మంజూరు చేయుట;

(xiii) అభివృద్ధి మరియు భూ పునర్ అభివృద్ధి లేదా ఆస్తి లేదా ప్రభుత్వం లేదా శాసనిక సంస్థ ఉచితమని భావించునట్టి ఇతర ప్రయోజనముల కొరకు, భూమి వినియోగమునకు ఏజెంటుగా లేదా ఆవిధంగా చేయుటకు నియమించబడిన ఏదేని ప్రాధికార సంస్థ, భూమి లేక ఇతర ఆస్తిని సేకరించుట, విక్రయం, బదిలీ, లీజులు లేదా లైసెన్సులు గ్రాంటు చేయుట;

(xiv) అట్టి భూములు, భవనములు లేదా ప్రాధికార సంస్థ ఉచితమని భావించునట్టి ఇతర ఆస్తిని స్వంతం చేసుకొనుట మరియు నిర్వహించుట.

ప్రాధికార సంస్థ యొక్క అధికారములు.

11.(1) ప్రాధికార సంస్థ ఈ చట్టపు నిబంధనలకు లోబడి తనకు లాభదాయకమని, అవసరమని లేదా ఈ చట్టం క్రింది తన కృత్యములను నిర్వర్తించుటకు సంబంధించి, అనుకూలమని భావించు మరియు ముఖ్యంగా రెండవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అధికారములను ప్రాధికార సంస్థ వినియోగించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) ద్వారా ప్రాధికార సంస్థలో నిహితపరచబడిన అధికారములకు అదనముగా ప్రభుత్వము వ్రాతపూర్వకముగా ప్రాధికారమిచ్చునట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రభుత్వముచే ప్రాధికారమీయబడిన అధికారములను వినియోగించునపుడు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థలో నిహితపరచబడినట్టి అధికారముల వలెనే భావించవలెను.

(4) ఏదేని ఇతర శాసనము ద్వారా లేదా దానిక్రింద ఒసగబడిన ప్రాధికార సంస్థ యొక్క ఏదేని అధికారమును పరిమితము చేయునదిగా ఈ పరిచ్ఛేదమును భావించరాదు.

కార్యనిర్వాహక కమిటీ మరియు కమీషనరు యొక్క అధికారములు.

12. ప్రాధికార సంస్థ యొక్క పూర్తి అధీక్షణ మరియు నియంత్రణకు లోబడి, కార్యనిర్వాహక కమిటీ మరియు కమీషనరు రెండవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అధికారములను వినియోగించవచ్చును.

13.(1) ప్రాధికార సంస్థ, వివిధ ప్రయోజనముల నిమిత్తం ఈక్విటీ ద్వారా డబ్బును సమీకరించు అధికారములతో కంపెనీ లేదా ప్రత్యేక ప్రయోజన సంస్థ యొక్క రూపకల్పనలో పాల్గొనవచ్చును. రాజధాని నగర ప్రాంతం, భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, వినియోగిత సేవల ఏర్పాటు, పట్టణ సేవలు సమకూర్చుట సామాజిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల డిజైను మరియు నిర్మాణమునకు మాత్రమే పరిమితం కాకుండా, మరియు భూమి సేకరణ మరియు ఆర్థిక వనరుల పెంపునకు సంబంధించిన భవనములు కూడా చేరియుండును ప్రాధికార సంస్థ, సదరు సంస్థలలో ఈక్విటీదారుగా లేదా డెట్ హోల్డరుగా పాల్గొనవచ్చును మరియు ప్రాధికార సంస్థ యొక్క నిర్దేశిత సభ్యులు సదరు సంస్థలలో సభ్యులుగా చేరవచ్చును.

(2) ప్రాధికార సంస్థ, తాను ఉచితమని భావించునట్టి ప్రాంత స్థాయీ కార్యాలయాలను ఏర్పాటుచేసి, వాటికి బాధ్యత మరియు కృత్యములను ఒసగుటకు అధికారము కలిగి ఉండును.

కానుకలు.

14. ప్రాధికార సంస్థ కానుకలను, వీలునామా ఆస్తులను లేదా విరాళములను స్వీకరించవచ్చును మరియు వాటిని తన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మరియు కృత్యములకు కేటాయించవచ్చును.

ఎక్స్ గ్రేషియా చెల్లింపులు.

15. ఈ చట్టము క్రింద మరియు దాని ద్వారా ప్రాధికార సంస్థలో నిహితం చేయబడిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అధికారములను వినియోగించుట వలన వ్యక్తికి కలిగిన నష్టమునకు ప్రాధికార సంస్థ ఆ వ్యక్తికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు చేయవచ్చును.

ప్రాధికార సంస్థకు సంబంధించి ప్రభుత్వము యొక్క అధికారము.

16.(1) ప్రభుత్వము, ప్రాధికార సంస్థతో సంప్రదించిన తరువాత లేదా ఇతర విధముగా, తాను సముచితమని భావించునట్టి మరియు ఈ చట్టము క్రింది తన కృత్యములను నిర్వర్తించు నిమిత్తం ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి ఆదేశములను ప్రాధికార సంస్థకు ఇవ్వవచ్చును. ప్రాధికార సంస్థ సదరు ఆదేశములన్నింటిని పాటించవలెను.

(2) ప్రాధికార సంస్థ, తన ఆస్తికి సంబంధించినట్టి సమాచారమును లేదా సౌకర్యములను ప్రభుత్వమునకు తగురీతిగా అపేక్షించునట్టి సమయములందు మరియు అట్టి రీతిలో దానికి సమర్పించవలెను.

అధికారముల ప్రత్యాయోజనము.

17.(1) ప్రాధికార సంస్థ తీర్మానం ద్వారా, ఈ చట్టము లేదా అందుచేయబడిన నియమములు లేదా స్థాయీ ఉత్తర్వుల ద్వారా వినియోగించదగు ఏదేని అధికారమును, కొన్ని సందర్భములలో నిర్దిష్టపరచబడునట్టి షరతులు ఏవైనా ఉన్నచో వాటికి లోబడి, కార్యనిర్వాహక కమిటీ లేదా కమీషనరు లేదా స్థానిక సంస్థ లేదా ప్రభుత్వ అధికారి కూడా వినియోగించవచ్చునని ఆదేశించవచ్చును.

(2) ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములను లేదా స్థాయీ ఉత్తర్వులను చేయు అధికారము మినహా, ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే వినియోగించ బడదగు ఏదేని అధికారమును అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి సందర్భాలలో షరతులేవేని ఉన్నచో వాటికి లోబడి కార్య నిర్వాహక కమిటీ లేదా కమీషనరు లేదా ఏదేని స్థానిక సంస్థ లేదా ప్రభుత్వ అధికారి కూడా వినియోగించవచ్చునని ఆదేశించవచ్చును.

నియమములు చేయుటకు అధికారము

18.(1) ప్రభుత్వము ప్రాధికార సంస్థతో సంప్రదించిన తరువాత అధిసూచన ద్వారా ప్రాధికార సంస్థ కృత్యములను నిర్వర్తించుట కొరకు మరియు ఈ చట్టపు ప్రయోజనాలు నెరవేర్చుటకుగాను నియమములు చేయవచ్చును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద మొదటిసారిగా నియమములను చేయునపుడు ప్రాధికార సంస్థతో సంప్రదించనవసరం లేదు:

అంతేకాక, అట్టి నియమములు చేయబడిన తరువాత వాటిని సవరించుటకు సంబంధించి ప్రాధికార సంస్థ చేయునట్టి ఏవేని సూచనలను ప్రభుత్వము పరిగణన లోనికి తీసుకొనవలెను.

(2) ప్రత్యేకముగాను, పైఅధికారముల వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను అట్టి నియమములు ఈక్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా,-

(ఎ) ప్రాధికార సంస్థ ఆర్జించిన, దానియందు నిహితమైన లేక దానికి చెందిన భూములు, భవనముల నియంత్రణ మరియు యాజమాన్యము;

(బి) ఆ భూముల, భవనముల మరియు ఇతర ఆస్తి వినియోగము మరియు అనుభోగము;

(సి) ఆ భూములు, భవనములలోనికి అక్రమ ప్రవేశమును నిరోధించుట; ఆ భూములు, భవనములలోనికి అక్రమ ప్రవేశదారులను, అసౌకర్యమును, ఇబ్బందిని కలిగించుచున్న ఇతర వ్యక్తులను తొలగించుట;

(డి) ఈ చట్టము క్రింద తయారైన ప్రణాళికలను తయారుచేయుటకు, ప్రచురించుటకు, సమర్పించుటకు మరియు ఆమోదము కొరకు సంబంధించి అనుసరించవలసిన ప్రక్రియ మరియు ఏదేని అట్టి ప్రణాళికకు సంబంధించి అభ్యంతరాలు మరియు సూచనలు ఆహ్వానించుచూ ప్రచురించు నోటీసు యొక్క రీతి;

(ఇ) ఈ చట్టము క్రింద తయారు చేసిన ప్రణాళికల ప్రరూపం, రీతి మరియు మార్పుల కొరకైన ప్రక్రియ, అట్టి మార్పుల కొరకు చెల్లించబడు ఫీజు మరియు మార్పు చేయుటకైన ఛార్జీల రేట్లు;

(ఎఫ్) భూ సమీకరణ పథకము, పట్టణ ప్రణాళిక పథకము, లే-ఔటు మరియు వాటి ఆవసరాలు, నిర్దిష్ట అభివృద్ధి వివరణలు మరియు షరతులు;

(జి) ప్రాధికార సంస్థ యజమానుల నుండి తీసుకొను బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కుల ప్రరూపం మరియు రీతి;

(హెచ్) ప్రభావిత ఫీజు, సెస్సు, అభివృద్ధి ఛార్జీల, నిర్ధారణ, విధింపు మరియు వసూలు ప్రక్రియ, పట్టణ మౌలిక సదుపాయముల ఫీజు మరియు భూమి మరియు భవనముల కొరకైన పన్ను నిర్ధారణ మరియు లెక్కింపు;

(ఐ) సభ్యుల మరియు సిబ్బంది పదవీ కాలావధి వారి భత్యములు మరియు ఇతర సేవా షరతులు, సమావేశములను సమనుచేయుట మరియు నిర్వహించుట, కార్యకలాప నిర్వహణ, మరియు ఛైర్మన్, వైస్-ఛైర్మన్, కమీషనరు యొక్క అధికారాలు మరియు కృత్యాలు;

(జె) ప్రాధికార సంస్థ మరియు కార్యనిర్వాహక కమిటీ పనిచేయవలసిన తీరు, సమావేశముల నిర్వహణ, అధికారములు మరియు కృత్యములకు సంబంధించిన ఏవేని ఇతర విషయములు;

(జె) నియమముల ద్వారా చేయవలసిన, లేక చేయదగు ఏదేని ఇతర విషయం.

(3) ప్రభుత్వము ఈ పరిచ్ఛేదము క్రింద నియమములు చేయునపుడు ఈ నియమములు పాటించుటలో ఉల్లంఘనను లేక వైఫల్యమును అపరాధముగా నిబంధించి అట్టి అపరాధమునకు సంబంధించి మొదటి తరగతి జుడీషియలు మేజిస్ట్రేటు న్యాయస్థానములో విచారణ జరిపిన మీదట లక్ష రూపాలకు మించని జరిమానాతోను లేక మూడు మాసములకు మించని కాలావధికి కారావాసముతోను లేదా రెండింటితో శిక్షింపబడునట్లుగా నిబంధించవచ్చును. కొనసాగుచున్న అపరాధము విషయములో అట్టి ప్రతి రోజుకు లేదా అందులో భాగమునకు అట్టి అపరాధము కొనసాగుతున్నంత వరకు రోజుకు రూ.2,500/-లకు మించని జరిమానాతోను శిక్షింపబడవలెను.

(4) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును వెంటనే రాష్ట్ర శాసన మండలి అధివేశనమునందున్నచో ఆ అధివేశనములోను, అది అధివేశనములో లేనిచో అవ్యవహితానంతర అధివేశనములోనూ మొత్తము పదునాలుగు దినముల కాలావధి పాటు శాసనమండలి సమక్షమున ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశములోగాని లేదా రెండు లేదా అంతకు మించిన అధివేశనములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనము గాని, దాని అవ్యవహితానంతర అధివేశనము గాని ముగియు లోపల శాసన మండలి ఆ నియమములో ఏవైనా మార్పులు చేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో అధిసూచింపబడు తేదీ నుండి ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగి ఉండును లేక సందర్భానుసారముగ, రద్దగును. ఆ నియమము క్రింద అంతకు పూర్వం చేయబడినదేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

19.(1) ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటకై ప్రాధికార సంస్థ అధిసూచన ద్వారా, ఈ చట్టము మరియు దాని క్రింద చేయబడిన నియమములకు అనుగుణంగా వినియమముల మరియు అంతేకాకుండా స్థాయీ ఉత్తర్వులను చేయవచ్చును. వినియమములు/స్థాయీ ఉత్తర్వులు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకముగాను మరియు ఉప-పరిచ్ఛేదము (1)లో ఒసగబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను, ప్రభుత్వ ఆమోదంతో అట్టి వినియమములను ఈ క్రింద అన్ని లేక ఏదేని విషయములు కొరకు నిబంధించవచ్చును:

(ఎ) అప్పు, ఋణములు, డిబెంచర్లు మరియు బాండ్లు వంటి వనరులను సమీకరించుటకు మరియు వాటిని తిరిగి చెల్లింపుకు అనుసరించవలసిన ప్రక్రియ; మరియు

(బి) వినియమముల ద్వారా నిబంధించవలసిన అవసరం ఉన్నట్టి ఏదేని ఇతర విషయము.

(3) తదుపరి, ప్రత్యేకముగాను మరియు ఉప-పరిచ్ఛేదము (1)లో ఒసగబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను, అట్టి స్థాయీ ఉత్తర్వులను ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును.

(ఎ) ప్రాధికార సంస్థ యొక్క ప్రణాళిక కార్యక్రమములు, అభివృద్ధి ప్రణాళికల యొక్క అమలు కొరకైన దశలు;

(బి) సంపందింపుల ద్వారా పరిష్కారం క్రింద ప్రాధికార సంస్థ భూములను స్వాధీనము చేసుకొను ప్రరూపం మరియు రీతి;

(సి) అభివృద్ధి అనుమతి కొరకు దరఖాస్తు చేయు ప్రరూపం, రీతి మరియు ప్రక్రియ, ఫీజుల చెల్లింపు, యూజర్ ఛార్జీల రేట్లు యాజమాన్య క్లియరెన్సు ప్రరూపం మరియు చెల్లించవలసిన ఫీజులు మరియు ప్రాధికార సంస్థ ద్వారా ఈయబడిన అభివృద్ధి అనుమతి ఆధారంగా భవనముల అనుమతులను పరిశీలించినప్పుడు దరఖాస్తుదారు మరియు స్థానిక ప్రాధికార సంస్థ పాటించవలసిన షరతులు;

(డి) స్థానిక ప్రాధికార సంస్థ ద్వారా భవనముల అనుమతుల మంజూరీ చేయుటకైన ప్రరూపము మరియు రీతి మరియు పాటించవలసిన షరతులు మరియు వాటికి సంబంధించి స్థానిక ప్రాధికార సంస్థ యొక్క బాధ్యతలు;

(ఇ) ప్రాధికార సంస్థ లేక స్థానిక ప్రాధికార సంస్థ లేక రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా రోడ్డు అభివృద్ధి పథకములను చేపట్టుటకైన ప్రరూపం, రీతి మరియు షరతులు ప్రాధికార సంస్థచే లేదా దాని తరఫున కాంట్రాక్టు కుదుర్చుకొను పద్ధతి;

(ఎఫ్) ప్రాధికార సంస్థ యొక్క అధికారులకు అధికారములను ప్రత్యాయోజనం చేయడం;

(జి) ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను ప్రారంభించడం, భద్రపరచడం, ముగింపు మరియు వాటి యొక్క అంతర్గత ఆడిటు;

(హెచ్) ప్రాధికార సంస్థ అధికారులకు రుణములు మరియు భత్యములు;

(ఐ) ప్రాధికార సంస్థ అధికారుల కొరకు గృహవసతిని కల్పించడం;

(జె) ప్రాధికార సంస్థ అధికారులకు వృత్తిపరమైన మరియు సాంకేతికపరమైన శిక్షణనివ్వడం;

(కె) వారు కలిగియుండుటకు అవసరమైన నైపుణ్యములు, అనుభవం మరియు అర్హతలతోసహా ప్రాధికార సంస్థలోని వివిధ స్థాయిల యొక్క ఉద్యోగ వివరణలు, కర్తవ్యములు మరియు బాధ్యతలు;

(ఎల్) మార్కెటు నుండి సిబ్బందిని కిరాయికి తీసుకొనునపుడు కాంట్రాక్టు కుదురచుకొనుటకు లేదా ఏదేని ప్రభుత్వము లేదా ఏవేని ప్రభుత్వ సంస్థల నుండి సిబ్బందిని డిప్యూటు చేయుటకు పద్ధతి;

(ఎమ్) సభ్యులు, అధికారులు సిబ్బంది ప్రవేశ నిబంధనలు, సేవాషరతులు, జీతభత్యములు, తొలగింపు, వారి అధికారములు, కృత్యములు;

(ఎన్) లైసెన్సింగు అభివృద్ధిదారు సంస్థ, భవన నిర్మాణదారు, వాస్తుశిల్పి, సర్వేయరు, టౌన్ ప్లానరు, ఇంజనీరు మరియు తదితర సాంకేతిక సిబ్బంది ప్రరూపం మరియు షరతులు;

(ఒ) తనఖాపత్రము యొక్క ప్రరూపం, వివరాలు మరియు లైసెన్సు కలిగియున్నట్టి అభివృద్ధిదారు మరియు లైసెన్సు కలిగియున్నట్టి సాంకేతిక సిబ్బంది పాటించవలసినట్టి హామీని గూర్చిన ఇతర షరతులు;

(పి) ప్రాధికార సంస్థ యొక్క వార్షిక ప్రణాళికలు, బడ్జెటు మరియు వార్షిక నివేదికలను తయారుచేయుటకైన ప్రరూపం మరియు రీతి;

(క్యూ) స్థాయీ ఉత్తర్వుల ద్వారా నిబంధించవలసిన అవసరం ఉన్నట్టి ఏదేని ఇతర విషయము.

ప్రవేశించుటకు అధికారము మరియు హద్దులను నిర్ణయించుటకు సర్వే చేయుటకు అధికారము.

20. కమీషనరు, ఈ క్రింది విషయములకు సంబంధించి సహాయకులు లేక పనివారితో గాని, వారు లేకుండాగాని, ఏదేని భూమి లేక భవనములోనికి ప్రవేశించుటకు లేదా వాటిలో తిరుగుటకు ఎవరైనా వ్యక్తికి ప్రాధికారమొసగవచ్చును:-

(1) ఏదేని విచారణ, తనిఖీ, కొలత లేక సర్వే చేయుటకు లేక అట్టి భూమి లేక భవనముల స్థాయిలను తీసుకొనుటకు;

(2) నిర్మాణములో వున్న పనులను పరిశీలించుటకు మరియు వినియోగ సంస్థలు, డ్రెయిన్లు లేక ప్రజా భద్రతకు సంబంధించిన వాటిని నిర్ధారించుట;

(3) భూమి లోపలకి త్రవ్వుట లేక బోరువేయుట;

(4) సరిహద్దుల నిర్ణయం, వరుసలో చేర్చదలచిన రోడ్ల సరిహద్దు నిర్ణయం, ప్రజోపయోగములు మరియు ఇతర పనులు;

(5) గుర్తులను పెట్టుట, పొదలను నరికివేయుట ద్వారా అట్టి సమతౌల్యములను హద్దులను నిర్ణయించుట;

(ii) ప్రాధికార సంస్థలోని వివిధ కేడర్ల కొరకు ప్రభుత్వ సర్వీసులోనున్న ఉద్యోగుల సేవలను వినియోగించుకొనవచ్చును;

(iii) రాష్ట్రం మరియు కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు పబ్లిక్ సెక్టారు సంస్థల నుండి డిప్యూటేషనుపై వివిధ క్యాడెర్లలో అధికారులను నియమించుటకు అధికారము కలిగి యుందురు;

(iv) వెలుపల నుండి అవసరమైన కన్సల్టెంట్లను, సలహాదారులను మరియు నిపుణులను అట్టి రేట్లు మరియు అట్టి పనుల నిర్వహణకై వారిని నియమించుటకు ప్రాధికార సంస్థ నిర్ధారించవచ్చును;

(v) తన బాధ్యతల నిర్వహణలో అవసరమైన మేరకు సాంకేతిక నిపుణులను ఏదేని లోపాలను సరిదిద్దుటకు నైపుణ్యాలో కూడిన వ్యక్తులను నియమించుటకు మరియు ప్రైవేటు ఏజెన్సీల సేవలను పొందుటకు అధికారము కలదు;

(vi) స్థాయీ ఉత్తర్వుల ద్వారా నిబంధించబడిన శాఖాధిపతుల, అధికారుల మరియు ఇతర ఉద్యోగుల పనితీరును పరిశీలించుటకు అవసరమైన వారిని గుర్తించి నియమించుటకు తొలగించుటకు, తీసివేయుటకు మరియు తిరిగి నియమించుటకు, అధికారము కలిగి యుండును;

(2) ప్రాధికార సంస్థ క్రింద ఉద్యోగములో వున్న వ్యక్తుల నియామకము, పదోన్నతి, నియామకపు తొలగింపు, తొలగింపు మరియు క్రమశిక్షణా నియంత్రణ కమీషనరులో విహితమైయుండును. మరియు ఈ విషయములో స్థాయి ఉత్తర్వు, సర్వీసు షరతులు మరియు నిబంధనలతోసహా వాటిని ప్రాధికార సంస్థ రూపొందించవచ్చును.

సద్భావముతో చేసిన చర్యలకు రక్షణ.

23. ప్రాధికార సంస్థ యొక్క ఆదేశము క్రింద ప్రాధికార సంస్థ యొక్క సభ్యుడు లేక ఉద్యోగి లేదా ఎవరైనప్పటికి ఏదేని ఇతర వ్యక్తి పనిచేయుచున్నచో అతను చేసిన ఏ విషయములో గాని లేక ఏదైనను మరియు ప్రాధికార సంస్థ ద్వారా ఒప్పందము చేసుకోబడిన దేనికైనను, అట్టి విషయము లేక వస్తు విషయము చేసిన లేక ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చు నిమిత్తము సద్భావముతో చేసుకొనబడిన ఏ కాంట్రాక్టు అయినను ప్రాధికార సంస్థ యొక్క ఆదేశము క్రింద చేసిన అట్టి సభ్యుడు, ఉద్యోగి లేక వ్యక్తి వాటికి సంబంధించి చేసిన ఏదేని చర్య, తప్పిదము, క్లయిము లేక డిమాండు సద్భావముతో చేసినట్లు భావించవలెను.

ప్రాధికార సంస్థ మరియు ట్రిబ్యునలు యొక్క సభ్యులు, అధికారులు మరియు సేవకులు పబ్లికు సేవకులుగా ఉండుట.

24. ప్రాధికార సంస్థ యొక్క అందరు సభ్యులు, ప్రాధికార సంస్థ యొక్క అధికారులు, సేవకులు మరియు ట్రిబ్యునలు మరియు ఈ చట్టము క్రింద ఏదేని కృత్యమును నిర్వర్తించుటకు నియమించబడిన ఇతర వ్యక్తులందరు ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనల ననుసరించి చేసిన లేదా చేసినట్లు భావించబడు ఏదేని చర్యను లేక దాని క్రింద చేయబడిన నియమములు లేక స్థాయీ ఉత్తర్వుల క్రింద చేసిన చర్యలను భారత శిక్షా స్మృతి, 1860 చట్టము (1860లోని 45వ కేంద్ర చట్టము) యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థపరిధిలో పబ్లికు సేవకులుగా భావించవలెను.

1860లోని 45వ కేంద్ర చట్టము.

## అధ్యాయము - 5

## ఆర్థిక నిబంధనలు

అభివృద్ధి నిధి మరియు రివాల్వింగ్ నిధి.

25.(1) రాజధాని ప్రాంతములో తన యొక్క లక్ష్యాలను సాధించు నిమిత్తము ప్రాధికార సంస్థకు వీలుకల్పించే విధంగా మరియు ప్రారంభపు ఖర్చులను భరించుటతోసహా ఖర్చులను భరించుటకు మరియు పెట్టుబడి నిధిని ఏర్పాటు చేయుటకు మరియు ఈ చట్టమును అమలుపరచుటకు అభివృద్ధి నిధి అను పేరుతో రూ.1,000 కోట్ల కనీస మూలధనములో ఒక నిధిని ఏర్పాటుచేయవలెను.

(2) ప్రాధికార సంస్థ అభివృద్ధి నిధిని యాజమాన్యము వహించుటకు మరియు నిర్వహించుటకు మరియు ప్రణాళిక ఆధారముపై డబ్బును మరియు వస్తు మరియు మౌలిక వసతులను అభివృద్ధి చేయుట కొరకు నిర్వహణా శాఖల లేక లైన్ ఏజెన్సీల కార్యక్రమాలకు మరియు వివిధ పబ్లిక్ ఏజెన్సీలు, లైన్ ఏజెన్సీలు మరియు ఇతర ఏజెన్సీల ద్వారా చేయబడిన అభివృద్ధి పనులకు సంబంధించిన బడ్జెటు కేటాయింపులపై మానిటరు చేయుటకు మరియు ఆర్థిక నియంత్రణను నిర్వహించుటకు కేటాయింపులు చేయుటకు ప్రాధికార సంస్థ అధికారము కలిగియుండును.

(3) అభివృద్ధినిధిని నిర్వహించుటకు మరియు వినియోగించుటకు ఈ క్రింద పేర్కొనబడిన వాటిని ప్రాధికార సంస్థ జమచేయవలెను,-

(ఎ) కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము ద్వారా వచ్చిన రివాల్వింగ్ నిధి, గ్రాంట్లు, అప్పులు, అడ్వాన్సులు లేక ఇతర విధమైన వాటి ద్వారా పొందిన అన్ని డబ్బు మొత్తములు;

(బి) అప్పులు లేక డిబెంచర్ల ద్వారా ప్రాధికార సంస్థ తీసుకొని రాబడిన అన్ని డబ్బు మొత్తములు;

(సి) భూములు, భవనాలు మరియు ఇతర స్థిర, చరాస్తుల అమ్మకముల వలన ప్రాధికార సంస్థకు వచ్చిన అన్ని డబ్బు మొత్తములు;

(డి) అభివృద్ధి పథకాల క్రింద అమలుపరచిన ప్రాజెక్టుల నుండి వచ్చిన అన్ని డబ్బు మొత్తములు;

(ఇ) అద్దె లేక ఇతరవిధముగా మరియు ఆస్తుల అమ్మకము ద్వారా లాభదాయక ప్రాజెక్టులు మరియు పథకాల ద్వారా ఆర్జింపబడిన అన్ని డబ్బు మొత్తములు;

(ఎఫ్) యూజర్ ఛార్జీల ద్వారా పొందిన అన్ని డబ్బు మొత్తములు;

(జి) ఈ చట్టము క్రింద లేక ఈ చట్టము క్రింద చేయబడిన నియమములు లేక స్థాయీ ఉత్తర్వుల క్రింద పొందిన అన్ని అభివృద్ధి ఛార్జీలు లేక ఇతర ఛార్జీలు;

(హెచ్) ఈక్విటీ రూపములో ఆర్థిక సంస్థలు లేక ఇతర ఏజెన్సీల నుండి పొందిన అన్ని డబ్బు మొత్తములు;

(ఐ) తన కృత్యములను నిర్వహించుటలో ఏర్పాటు చేయబడిన స్థానిక సంస్థలతో సహా ఇతర వనరుల ద్వారా ప్రాధికార సంస్థ పొందిన ఏవేని ఇతర అన్ని డబ్బు మొత్తములు;

(4) ఒప్పందము ద్వారా అంగీకరించిన అట్టి షరతులు నిబంధనలపై ఈ చట్టపు అన్నీ లేక ఏవేని ప్రయోజనాల కొరకు కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వము లేక స్థానిక సంస్థ లేక ఎవరేని వ్యక్తి నిగమిత మొనర్చబడినను లేకున్ననూ అట్టి సంస్థల ద్వారా వచ్చిన గ్రాంట్లు, సబ్ వెంషన్లు, విరాళములు మరియు బహుమతులను ప్రాధికార సంస్థ అంగీకరించవచ్చును.

(5) అభివృద్ధి నిధిని ఈక్రింది వాటిని భరించుటకై వినియోగించవలెను:-

(ఎ) చట్టపు అమలు కొరకు చేయబడిన వ్యయములను;

(బి) ఈ చట్టపు అమలు కొరకు ఆక్రమించిన భూమి యొక్క విలువ కొరకు;

(సి) రాజధాని ప్రాంతములో ఏదేని భూమి అభివృద్ధి కొరకు, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయుట కొరకు చేయు వ్యయము;

(డి) నిర్దిష్ట ప్రణాళికలను, బృహత్ ప్రణాళికలను, ప్రాంత అభివృద్ధి ప్రణాళికలను, మౌలికాభివృద్ధి ప్రణాళికలను మరియు ఇతర ప్రణాళికలను తయారుచేయుటకు మరియు ప్రాజెక్టులు మరియు పథకముల సర్వేలను, అధ్యయనాలను మరియు నిర్వహణలను చేపట్టుటకు సంబంధించి ప్రాధికార సంస్థ ద్వారా చేయబడిన ఏవేని వ్యయములు;

(ఇ) ఈ చట్టము క్రింద అవసరమైన ఋణవిమోచన నిధి మరియు ఇతర ప్రత్యేక లెక్కల నిర్వహణ కొరకు;

(ఎఫ్) రాజధాని పట్టణ ప్రాంతాభివృద్ధికి అవసరమగు భవనాల నిర్మాణము, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వసతుల ఏర్పాటు మరియు అట్టి ఇతర ప్రజా ప్రయోజనాల కొరకు;

(6) పట్టణ ప్రాంతములో ఈ చట్టము క్రింద నిర్దిష్టపరచబడిన ప్రయోజనాల వినియోగము కొరకు మరియు మౌలిక ప్రయోజనాల కొరకు మాత్రమే అభివృద్ధి నిధిని దాని పరిధిలోపల వినియోగించునట్లు చూడవలెను. ఈ చట్టము క్రింది నిర్దిష్టపరచిన ప్రయోజనాలు కానట్టి వాటికి ఈ నిధిని వినియోగించరాదు మరియు కమీషనరు ద్వారా ప్రాధికార సంస్థ సమక్షములో ప్రతిపాదనలను వుంచిన పిమ్మట మరియు ప్రాధికార సంస్థ ఆమోదించిన పిమ్మట మాత్రమే వినియోగించవచ్చును.

(7) అభివృద్ధి నిధి ఈ క్రింద పేర్కొనబడిన ముఖ్యాంశాలకు లోబడి వుండవలెను, అవేవనగా:-

(ఎ) ప్రాధికార సంస్థ యొక్క ఆర్థిక శాఖాధిపతి అభివృద్ధి నిధిని వినియోగించుటకు బాధ్యులై వుందును మరియు ఆ నిధిని వినియోగము చేయుటకు, నిర్వహణ చేయుటకు మరియు మానిటరింగు చేయుటకు బాధ్యులై వుండవలెను;

(బి) పేరుపొందిన వృత్తిపర ఆడిటు సంస్థల ద్వారా అభివృద్ధి నిధిని వార్షికంగా ఆడిటు చేయించవలెను;

(సి) అభివృద్ధి నిధిని ట్రెజరీ, విత్త నిర్వహణ మరియు పెట్టుబడి నిర్వహణతోసహా వృత్తిపరమైన నిధి నిర్వహణ పద్ధతుల ద్వారా నిర్వహించవలెను;

(డి) పెట్టుబడుల వినియోగించుట ద్వారా వచ్చిన రిటర్నుల మొత్తమును తిరిగి అభివృద్ధి నిధికి జమచేయవలెను;

(ఇ) ఆర్థిక శాఖాధిపతి ప్రతి సంవత్సరమునకు పెట్టుబడి మరియు నిధి నిబద్ధత పద్ధతిని తెలియపరచుచూ (బడ్జెటుతోసహా) సాంవత్సరిక పెట్టుబడి ప్రణాళికలను తయారుచేసి సమర్పించవలెను.

(8) రాజధాని ప్రాంతములో ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వహించు నిమిత్తము అభివృద్ధి కొరకైన వసతులను మరియు మౌలిక వసతులను చేపట్టుట కొరకు రూ.250కోట్ల నిధితో ఈ చట్టపు నిబంధనలననుసరించి ప్రాధికార సంస్థ ఒక రివాల్వింగ్ నిధిని ఏర్పాటుచేయవలెను.

పన్ను విధించుటకు అధికారములు.

26. విహితపరచబడునట్టి ఫీజులు, ఛార్జీలు, యూజర్ ఛార్జీలు, సెస్సులు పాతబాకీలు లేక అట్టి ఇతర ఆదాయములను వసూలు చేయుటకు ప్రాధికార సంస్థ అధికారము కలిగియుండును.

విశదీకరణ:- అనుమానాల నివృత్తి కొరకు ప్రాధికార సంస్థ ఈక్రింది ప్రఖ్యానించబడిన విషయములకై పన్నులు విధించవచ్చును,-

(ఎ) అభివృద్ధి ప్రణాళికల ద్వారా ఉత్పన్నమగు పన్నుల నిర్వహణ కొరకు మరియు ఇతర సేవలు మరియు వసతుల ఏర్పాటు కొరకు ఫీజును విధించి వసూలు చేయవచ్చును.

(బి) అభివృద్ధి కొరకు అనుమతికై ప్రాధికార సంస్థకు సమర్పించు దస్తావేజుల పరిశీలన కొరకు అట్టి పరిశీలనా ఫీజులను విధించి వసూలు చేయవచ్చును.

(సి) అభివృద్ధి ఛార్జీలను విధించి వసూలు చేయవచ్చును.

(డి) అభివృద్ధి ప్రాంతములో అందించిన వివిధ సేవల కొరకు యూజర్ ఛార్జీలు విధించి వసూలు చేయవచ్చును.

(ఇ) నిధుల ఏర్పాటు కొరకు ప్రభావిత ఫీజు, పట్టణ మౌలిక వసతుల ఫీజు, సెస్సు లేక ఏదేని ఇతర సంబంధిత ఫీజు మరియు ఇతర ఆనుషంగిక వ్యయాల కొరకు పన్ను విధించి వసూలు చేయవచ్చును.

అమ్మకపు అధికారాలు.

27. ప్రాధికార సంస్థ ఏదేని అభివృద్ధి చేయబడిన భూమిని లేదా అందులోని భాగమును అమ్మకము చేయవచ్చును.

ఆర్థిక వనరుల సమీకరణ.

28.(1) ఈ చట్ట ప్రయోజనాల నిమిత్తము ప్రాధికార సంస్థ ఆయాసమయములందు ప్రభుత్వమునందు అప్పులను పొందవచ్చును లేదా డిబెంచర్లు, బాండ్లు లేక ఇతర విధమైన వాటి ద్వారా ఏర్పాటుచేయుట ద్వారా లేదా జారీచేయుట ద్వారా ఏదేని ఇతర వనరు నుండి వనరులను సమీకరించ వచ్చును.

(2) ప్రాధికార సంస్థ అట్టి అప్పులపై వడ్డీని అట్టి రేట్లలో మరియు అట్టి సమయములందు చెల్లించవలెను. మరియు ఆ పద్ధతులను మరియు సమయము, మరియు అసలు మొత్తమును చెల్లించుటకైన సమయములకు అట్టి నిబంధనలు చేయవచ్చును.

(3) ప్రాధికార సంస్థ తాత్కాలికముగా అవసరమైనట్టి మొత్తములకు బ్యాంకు నుండి తాత్కాలిక అప్పు లేదా ఓవర్ డ్రాఫ్ట్ లేక ఇతర విధముగా ఆయాసమయములందు అప్పు చేయవచ్చును,-

(ఎ) లెక్కింపు కాలానికి ఛార్జీ చేయబడవలసిన వ్యయముల విషయానికి సంబంధించి రావలసిన ఆదాయము పెండింగులో వుండగా వ్యయముల చెల్లింపు నిమిత్తము;

(బి) అట్టి అప్పుల ద్వారా చెల్లింపబడుటకు ఉద్దేశించిన వ్యయమును ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చెల్లించుటకు అనుమతి వీయబడిన అప్పు విషయములో బాకీయున్న డబ్బు పెండింగులో వుండగా చెల్లింపులు చేయు ప్రయోజనము కొరకు చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద అప్పులు, డిబెంచర్లు మరియు బాండ్ల జారీకి అంగీకరించిన ప్రకారము అట్టి రేటులో అసలు మరియు వడ్డీ చెల్లింపు నిమిత్తము ప్రభుత్వము ద్వారా గ్యారంటీ ఇవ్వబడును.

విశదీకరణ : సందేహాల నివృత్తి కొరకు రాజధాని ప్రాంతములో అభివృద్ధి కొరకైన ఏదేని ప్రాజెక్టులు లేదా పథకమునకు అవసరమైన డబ్బును ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసుకొనుటకు ఇందు మూలముగా ప్రఖ్యానించడమైనది మరియు అట్టి ప్రాజెక్టు లేక పథకము యొక్క అమలు కొరకు ప్రాంతములోని స్థానిక సంస్థలకు సహాయాన్ని విస్తరించవచ్చును.

(5) అన్ని వడ్డీ మొత్తములు మరియు ఇతర మొత్తముల చెల్లింపు లతో సహా ఈ క్రింది పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థ ద్వారా అన్ని రకాల అప్పులను ప్రాధికార సంస్థ యొక్క అన్ని రకముల ఆదాయములపై ఛార్జీ చేయవచ్చును మరియు ప్రాధికార సంస్థ ఆదాయముపై ఒక దానిపై మరొకటి సమాన ర్యాంకుతో, ఏదేని ఇతర ఛార్జీలపై ప్రాముఖ్యతతో ఛార్జీ చేయవచ్చును.

(6) అప్పులు మరియు తెచ్చిన డబ్బు మొత్తముల తిరిగి చెల్లింపుకు ఒక ఋణ విమోచన నిధిని ప్రాధికార సంస్థ నిర్వహించును మరియు అప్పు తెచ్చు ఒప్పందము క్రింద అవసరమైనట్టి మొత్తమును ఋణ విమోచన నిధిలో ప్రతి సంవత్సరము చెల్లించవలెను మరియు అట్టి మొత్తము ఆ విధముగా తేబడిన లేదా తీసుకురాబడిన అన్ని మొత్తముల కొరకు నిర్ధారించిన కాలావధిలోపు తగినంతగా చెల్లించవలెను.

సెక్యూరిటీలు మొదలగువాటి జారీ.

29. ఏదేని వ్రాత పూర్వకమైన శాసనము ననుసరించి ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థలో ప్రభుత్వము యొక్క ఏవేని ఆస్తులు, హక్కులు లేక బాధ్యతలు నిహితమైన సందర్భములో చేసుకొనబడిన ద్వైపాక్షిక ఒప్పందము ద్వారా ప్రభుత్వమునకు అట్టి సెక్యూరిటీలు లేక ఇతర సెక్యూరిటీలను జారీచేయవచ్చును.

వార్షిక అంచనాలు.

30.(1) ప్రాధికార సంస్థ ప్రతి సంవత్సరము రాబోవు సంవత్సరము కొరకు ప్రాధికార సంస్థ యొక్క ఆదాయ, వ్యయముల వార్షిక అంచనాలను తయారు చేయవలెను మరియు పాటించవలెను.

(2) ప్రాధికార. సంస్థ తన ఏదేని ఇతర సమావేశాల ద్వారా అనుబంధ అంచనాలను ఆమోదించవచ్చును.

(3) ప్రాధికార సంస్థ ద్వారా ఆమోదించబడిన అన్ని మరియు అనుబంధ అంచనాల ప్రతి నొకదానిని వెంటనే ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(4) ఒక అంశము యొక్క వ్యయమునకై నిర్దేశించిన అన్ని డబ్బు మొత్తములను లేదా అందులోని భాగమును అదే పద్దు క్రిందనున్న అనుబంధ అంచనాల వ్యయము క్రింద ప్రాధికార సంస్థ బదిలీ చేయవచ్చును.

(5) ప్రాధికార సంస్థ ద్వారా ఆమోదించబడిన వార్షిక అంచనాలు మరియు అనుబంధ అంచనాల వివరణ నొకదానిని అధికారిక గెజిటులో ప్రచురించవలెను.

వార్షిక ప్రణాళిక మరియు నివేదిక

31.(1) ప్రాధికార సంస్థ ఒక వార్షిక ప్రణాళికను ప్రతి సంవత్సరము తయారు చేయవలెను మరియు ప్రతి ఆర్థిక సంవత్సరం చివరలో అయితే ప్రతి సంవత్సరములో సెప్టెంబరు 30 తేదీని దాటకుండా వీలైనంత త్వరగా గత సంవత్సర కాలములో తన యొక్క కృత్యముల నిర్వహణకైన నివేదికను ఒక దానిని ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(2) అట్లు సమర్పించిన ప్రతి నివేదిక యొక్క ప్రతిని ఉభయసదనముల సమక్షములో ప్రభుత్వము వుంచునట్లు చూడవలెను.

పెట్టుబడి పెట్టుటకు అధికారము.

32. శాసనము క్రింద నిర్వచింపబడినట్లు శాసనాత్మక సంస్థల ప్రామాణిక పెట్టుబడుల అధికారముల ననుసరించి వాటి నిధులను పెట్టుబడి పెట్టుటకు ప్రాధికార సంస్థ అధికారము కలిగియుండును.

ప్రాధికార సంస్థ యొక్క ఆదాయముల వర్తింపు.

33. ప్రభుత్వము, ప్రాధికార సంస్థతో సంప్రదించిన పిమ్మట వాటి ఆదాయములను ఏ రీతిలో వర్తింప చేయవలెనో ప్రాధికార సంస్థకు ఆదేశములను ఈయవచ్చును.

పింఛను మరియు భవిష్యనిధి.

34.(1) ప్రాధికార సంస్థ తన పూర్తికాలిక చెల్లింపు సభ్యులు , అధికారులు మరియు ఇతర ఉద్యోగుల ప్రయోజనము కొరకు అట్టి రీతిలో మరియు అట్టి షరతులకు లోబడి విహిత పరచబడు విధముగా తాను సబబని భావించునట్టి కాంట్రిబ్యూటరీ ఫించను మరియు భవిష్యనిధి నొక దానిని ఏర్పాటు చేయవలెను.

(2) అట్లు ఏర్పాటు చేయబడిన అట్టి కాంట్రిబ్యూటరీ పింఛను మరియు భవిష్యనిధి ఏర్పాటు చేయబడిన సందర్భములో భవిష్యనిధి చట్టము,1925 యొక్క నిబంధనలను ప్రభుత్వము ప్రఖ్యానించవలెను. మరియు అది ప్రభుత్వ భవిష్యనిధి ఎట్లో అట్లు దానికి కూడా వర్తింప చేయవలెను. 1925లోని 19వ కేంద్ర చట్టము.

35.(1) కమీషనరు, ఆమోదించిన పెట్టుబడి ప్రణాళికల టెండర్లతో సహా పరిపాలనా మంజూరు పనులకు 10 కోట్ల రూపాయల వరకు అగు వ్యయమునకు అధికారము, కలిగి యుండును. మరియు 100 కోట్ల రూపాయల మేరకు నిర్వహణా కమిటీలు మరియు 100 కోట్ల రూపాయలు మించిన పనులకు ప్రాధికార సంస్థ కు అధికారములు కలిగియుండును. అట్టి పరిమితులను ప్రాధికార సంస్థ ఏ సమయములోనైననూ స్థాయి ఉత్తర్వుల ద్వారా మార్పు చేయవచ్చును. మూడవ అనుసూచిలో పొందుపరచిన ఆర్థిక నిబంధనలు, ప్రాధికార సంస్థ విషయంలో అమలు కలిగి యుండును. ఇతర ఆర్థిక నిబంధనలు.

(2) 3వ అనుసూచిలో పొందుపరచిన ఆర్థిక నిబంధనలు ప్రాధికార సంస్థ విషయములో ప్రభావము కలిగియుండును.

## అధ్యాయము - 6

## సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ

36.(1) 3వ పరిచ్ఛేదము క్రింద రాజధాని ప్రాంతం కొరకు ఇటు పిమ్మట సమగ్ర రవాణా ప్రాధికార సంస్థగా పిలువబడు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత సమగ్ర రవాణా ప్రాధికార సంస్థగా పిలువబడు ఒక సంస్థను ఈ చట్టము క్రింద విబంధనల ననుసరించి మరియు అది సదరు నామముతో నిగమసంస్థగా నుండి ఉత్తరాధికారముమ వహించి సామాన్య మొహరును కలిగి యుండును. సమగ్ర రవాణా ప్రాధికార సంస్థను నెలకొల్పుట.

(2) "రాజధాని ప్రాంతము" కొరకు సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ ఈ క్రింది వారితో కూడి యుండును,-

(ఎ) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - చైర్మన్;

(బి) ఆర్థిక మరియు పురపాలిక పరిపాలన మరియు పట్టణ వ్యవహారముల ఇన్-ఛార్జి ప్రభుత్వ కార్యదర్శులు - సభ్యులు;

(సి) కమీషనరు - సభ్య కన్వీనరు; మరియు

(డి) పది మంది సభ్యులలో అందులో కనీసము సగము మంది రవాణాతో సంబంధము కలిగియున్న ప్రభుత్వ శాఖాధిపతులు లేక ప్రభుత్వ కార్యదర్శులై వుండవలెను మరియు మిగిలిన వారు నిపుణులై వుండవలెను

(3) ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (డి) క్రింద నామనిర్దేశము చేయబడిన సభ్యులు ప్రభుత్వంచే విహితపరచబడు కాలావధికి పదవియందు ఉండవలెను.

(4) ప్రభుత్వము అధిసూచన ద్వారా సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని సభ్యుడిని తొలగించవచ్చును.

(5) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ, రాజధాని ప్రాంతంలో పనిచేయుచున్న శాఖల మరియు పబ్లిక్ ఏజెన్సీల ద్వారా మరియు ఇంకనూ విర్దిష్టంగా రాజధాని పట్టణ ప్రాంతం ద్వారా తీసుకోబడిన చర్యలు సమర్థవంతంగా అమలు చేయుట మరియు వివిధ ట్రాఫిక్ మరియు రవాణాల మధ్య సమన్వయం ఉండునట్లు కూడా చూడవలెను.

(6) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ యొక్క విర్దిష్టమైన ట్రాఫిక్ మరియు రవాణా అంశములను నిర్వహించుట కొరకు ఎవరేని నిపుణుని కో-ఆప్టు చేసుకొన వచ్చును.

(7) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ అభివృద్ధి ప్రాంతంలో విర్దిష్ట ట్రాఫిక్ మరియు రవాణా అంశముల కొరకు, సబ్ గ్రూపులను ఏర్పాటు చేయవచ్చును.

సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ యొక్క అధికారములు మరియు కృత్యములు.

37.(1) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ, ఈ క్రింది అధికారములు మరియు కృత్యములు కలిగియుండును:-

(ఎ) రాజధాని ప్రాంతపు రవాణా ప్రణాళిక అమలుకు అవసరమైన రవాణా ప్రణాళికలు, ప్రతిపాదనలు, ప్రాజెక్టుల మరియు విధాన విర్ణయాలను సమర్థవంతంగా అమలు జరుగు నట్లు చూచు నిమిత్తం సమన్వయముతో మరియు తోడ్పాటుతో ప్రాధికార సంస్థకు సహాయపడుట;

(బి) రాజధాని ప్రాంతములోని వివిధ ఏజెన్సీలు చేపట్టిన వివిధ ట్రాఫిక్ మరియు రవాణా చర్యలు అమలును పర్యవేక్షించుట;

(సి) రాజధాని ప్రాంతములోని సమర్థవంతమైన ప్రజా రవాణా వ్యవస్థలు ఉండునట్లు చూచుట;

(డి) వివిధ శాఖలు చేపట్టిన వివిధ ట్రాఫిక్ మరియు రవాణా చర్యలను సమన్వయంతో సమర్థతతో అమలగునట్లు జాగ్రత్తవహించుట;

(ఇ) కీలకమైన లేదా భారీ తరహా ట్రాఫిక్ మరియు రవాణా ప్రాజెక్టులను ప్రోత్సహించుట మరియు మానిటరు చేయుట;

(ఎఫ్) రాజధాని ప్రాంతము కొరకు సమర్థవంతమైన రవాణా వ్యూహాలను సిఫారసు చేయుట;

(జి) వివిధ శాఖల మరియు ఏజెన్సీల యొక్క అన్ని కార్యాచరణ ప్రణాళికలను సమీకృతం మరియు ఏకీకృతం చేయుట మరియు రాజధాని ప్రాంతం కొరకు సమన్వయంతో మరియు సమీకృతంతో ట్రాఫిక్ మరియు రవాణా ప్రణాళికల అమలునకు జాగ్రత్త వహించుట;

(హెచ్) వినియోగ సంస్థలు, సర్వీసులు లేదా సదుపాయాల బదిలీతో సహా ట్రాఫిక్ మరియు రవాణా విధానాలను మరియు చర్యలను అమలు చేయుటలో నిమగ్నమైన వివిధ ఏజెన్సీలకు ఆదేశములను ఇచ్చుట;

(ఐ) ప్రాధికార సంస్థ సూచించినట్లుగా ప్రజా రవాణా యొక్క వివిధ మార్గాలు మరియు టికెటింగు, టిక్కెట్లను ఉమ్మడిగా ఇచ్చుట, అనుబంధ సర్వీసులు మొదలగు అంశములను సమీకృతం చేయుట;

(జె) రాజధాని ప్రాంతంలో రవాణా ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న ఆర్థిక ప్రతిపాదనలను శీఘ్రపరచుట;

(కె) రాజధాని ప్రాంతములో ట్రాఫిక్ మరియు రవాణా ప్రణాళికలను మరియు చర్యలను అమలగునట్లు చూచుట కొరకు ప్రభుత్వము యొక్క వివిధ శాఖల మరియు ప్రభుత్వ ఏజెన్సీల నుండి నిధుల వినియోగమునకు లేదా ఆర్థిక సహాయమునకు ఆదేశించుట;

(2) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ యొక్క సిఫారసులకు లేదా అనుదేశములకు అన్ని సంబంధిత శాఖలు బద్ధులై ఉండవలెను.

(3) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ ఆర్థిక సంవత్సరములో కనీసము ప్రతి మూడు నెలలకొకసారైనను సమావేశములను నిర్వహించవలెను.

(4) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థకు సాంకేతిక సహాయం, సిబ్బందిని మరియు కార్యాలయ సంబంధ సహాయమును ప్రాధికార సంస్థ అందించవలెను.

(5) ప్రాధికార సంస్థ సవివరమైన డేటాబేసును రూపొందించవలెను మరియు తమ డేటాబేసును ఆధునీకరించుటకు అవసరమైన ట్రాఫిక్ మరియు రవాణా సర్వేలను చేపట్టవలెను మరియు వాటిని అధ్యయనముల నిమిత్తం ప్రజలకు అందుబాటులో ఉంచవలెను.

విశదీకరణ:- రాజధాని ప్రాంతములోని వివిధ ట్రాఫిక్ మరియు రవాణా అవసరాలను మానిటరు చేయుటకు మరియు అవగాహన కొరకు డేటాబేసు దోహదపడుతుంది.

(6) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ సాంకేతిక పరిజ్ఞాన బదిలీ కొరకు ఒక కేంద్రముగా పనిచేస్తూ మరియు ట్రాఫిక్ మరియు రవాణా రంగమునకు అన్ని సాంకేతిక అవసరాలు లేదా ప్రణాళికలను గూర్చి ఇతర ఏజెన్సీలకు మార్గదర్శకం కూడా చేయవలెను.

(7) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థలో ఎస్క్రో ఖాతాను నిర్వహించవలెను. వివిధ శాఖలు లేదా కార్యనిర్వర్తన ఏజెన్సీలు చేపట్టిన ట్రాఫిక్ మరియు రవాణా ప్రాజెక్టులకగునట్టి అంచనా వేయబడిన ఖర్చులో 2%ను డిపాజిటు చేయవలెను. సమగ్ర రవాణా ప్రాధికార సంస్థకయ్యే పరిపాలనపరమైన ఖర్చులతో పాటు ఈ మొత్తమును ట్రాఫిక్ మరియు రవాణా రంగములోని అన్ని పరిశోధనలు, అధ్యయనములు మరియు భావన సామర్థ్యం కొరకు వినియోగించవలెను.

(8) సమగ్ర రవాణా ప్రాధికార సంస్థ ఈ విషయంలో చేసిన నియమాలు మరియు వినియమములు పాటించవలెను.

## అధ్యాయము - 7
## ప్రణాళికా ప్రక్రియ

రాజధాని ప్రాంతం కొరకు అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయుట.

38. ఈ చట్టపు నిబంధనలకు లోబడి, -

(1) రాజధాని ప్రాంతము మరియు నిర్దిష్టమైన రాజధాని పట్టణ ప్రాంతం కొరకు స్థాయి ఉత్తరవుల ద్వారా విహితపరచబడిన రీతిలో మౌళిక వసతుల ప్రణాళికను చేరుస్తూ ఒక నిర్దిష్ట ప్రణాళికను ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయబడిన సంవత్సరంలోపు లేదా అట్టి సమయంలోపు లేదా విస్తరించబడునట్టి సమయం లోపు, తయారు చేయవలెను.

(2) స్థాయి ఉత్తరువుల ద్వారా విహితపరచబడిన రీతిలో మౌళిక వసతుల ప్రణాళికలతో సహా రాజధాని ప్రాంతం మరియు రాజధాని పట్టణ ప్రాంతము వివరించబడిన మాస్టరు ప్రణాళికలను మరియు అట్టి ఇతర ప్రాంతాలకు అవసరమని భావించినట్టి ప్రాంతాల కొరకు మాస్టరు ప్రణాళిక ఉద్దేశ్యమును ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయబడిన రెండు సంవత్సరాలలోపు లేదా అట్టి సమయంలోపు లేదా ప్రాధికార సంస్థ విస్తరించు సమయంలోపు దానిని తయారు చేయవలెను. ముఖ్యంగా అన్ని లేక ఏదేని ఈ క్రింది విషయములు అవసరమైన మేరకు, ప్రతిపాదనలు మరియు విధానాలు ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రణాళికలను, అవేవనగా :-

(ఎ) గృహాములు, పరిశ్రమలు , వాణిజ్య సముదాయాలు, వ్యవసాయం మరియు కాలక్షేప ప్రయోజనాల కొరకు వాడబడు భూములను గుర్తించుటకు;

(బి) పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థలు, మరియు వైద్య మరియు ప్రజా ఆరోగ్య సంస్థలు, మార్కెట్లు, సాంఘిక సంక్షేమము మరియు సాంస్కృతిక సంస్థలు, థియేటర్లు మరియు ప్రజాకాలక్షేపమునకైన స్థలములు, ప్రజా సమావేశ స్థలము, మ్యూజియములు, ఆర్ట్ గ్యాలరీలు, మత సంస్థల భవనాలు, ఆట స్థలాలు, స్టేడియములు , ఖాళీ స్థలములు, పాడి పరిశ్రమ మరియు అట్టి ఇతర ప్రయోజనాల వంటి మరియు ఆయా సమయములందు ప్రాధికార సంస్థ నిర్దిష్టపరచబడు ప్రజోపయోగమైన భూములను ప్రత్యేకించుట కొరకు;

(సి) జంతు ప్రదర్శనశాలలు, పచ్చిక బయళ్లు, సహజ అడవులు మరియు వన్యప్రాణి సంరక్షణ కేంద్రము కొరకు ప్రాంతాలను గుర్తించుట;

(డి) రింగ్ /రేడియల్/గ్రిడ్ రోడ్లను అన్ని ప్రాంతాలను కలుపుతూ మరియు మెట్రో/మోనో రైలు, త్వరిగతి బస్సు రవాణా రోడ్లు, హైవేలు, పార్క్‌వేలు, రైల్వేలు, వాటర్‌వేలు, కాలువలు మరియు విమానాశ్రయాలు, వాటి విస్తరణ మరియు అభివృద్ధి, ట్రాఫిక్ మరియు రవాణా, రవాణాకు సంబంధించి అభివృద్ధి పనులు మరియు భారీ రవాణా వసతులు మొదలగు వాటిని చూపించు రవాణా మరియు సమాచారముల కొరకు;

(ఇ) విద్యుత్తు సరఫరా మరియు గ్యాసుతో సహా నీటి సరఫరా, వర్షపు నీటి డ్రైనేజీ, మురుగు నీటి తొలగింపు, ఇతర ప్రజోపయోగ వసతులు మరియు సేవలు;

(ఎఫ్) సామాజిక వసతులు మరియు సేవల కొరకు భూమి ప్రత్యేకింపు;

(జి) భారీ మొత్తం లో సేవా పరిశ్రమలకు, పరిశ్రమలకు మరియు ఏవేని ఇతర పరిశ్రమల అభివృద్ధికి స్థలాల గుర్తింపు;

(హెచ్) రాజధాని ప్రాంతంలో పచ్చదనం పెంపొందించుటకు పట్టణ పచ్చిక బయళ్ల అమలు, సహజ ప్రకృతి సౌందర్యం మరియు పచ్చిక బయళ్ల ప్రాంత సంరక్షణ, పరిరక్షణ మరియు అభివృద్ధి కొరకు;

(ఐ) నీటి సంరక్షణ, జలశయాల నిర్వహణ, నీటి పోదుపు, భూగర్భ నీటి రీఛార్జి, వరద నివారణ మరియు గాలి, నీరు మరియు నదుల కాలుష్యమును నివారించుట కొరకు;

(జె) కళలు, నిర్మాణాలు, చారిత్రాత్మక స్థలాలు, సహజ పురాతత్వ లేక శాస్త్ర సంబంధిత మరియు విద్య విలువల పరిరక్షణ కొరకు;

(కె) అన్ని వర్గాల ప్రజలకు గృహ మరియు సమాజపు వసతులను పెంపొందించు టకు ప్రతిపాదనలు మరియు విధానాలు;

(ఎల్) అట్టి అభివృద్ధి మరియు వ్యక్తిగత స్థలాల కొరకు పట్టణ ప్రణాళికల రూపకల్పన మరియు పురాతత్వ నియంత్రణలో కూడివున్న నిర్మాణ ప్రరూపనములను పెంపొందించుట కొరకు;

(ఎమ్) ఏదేని నష్టము, స్థానిక నికాయము ఏదేని ఇతర ప్రాధికార సంస్థ లేక ఏదేని శాసనము క్రింద తత్ సమయమును అమలునందున్న సంస్థ ఏర్పాటు కొరకు కేంద్రప్రయోజనాల నిమిత్తం భూమిని ప్రత్యేకించుట కొరకు;

(ఎన్) లోతట్టు ప్రాంతాలను పూడ్చుటకు లేక చదును చేయుటకు మరియు ఆరోగ్యానికి హానికరమైన ప్రాంతాలు లేక భూముల చదును;

(ఓ) ఈ చట్టపు లక్ష్యాలను సాధించుటకు అవసరమనబడు భవనాల నిర్వహణకు ఖాళీ స్థలాలకు సంబంధించి షరతులు, నిబంధనల విధింపు, ప్లాటు యొక్క భవన ప్రాంతపు శాతము, గరిష్ఠ ఉపరితల స్థలం గుర్తింపులు, సంఖ్యా పరిమాణం, ఎత్తు, అంతస్తుల సంఖ్య, భవన ప్రరూపము, నిర్దిష్ట పరచవలసిన ప్రాంతంలో అనుమతించబడిన నిర్మిత ప్రాంత పరిమాణము భూమి యొక్క నిర్దిష్ట ప్రాంతంలోని భవన వాడుక ప్రయోజనం, ప్లాట్ల భాగాలు, ఏదేని నిర్దిష్ట కాలంలో, నిర్దిష్ట ప్రాంతంలో భూమి వాడకంపై అనుమతి లేకుండుట, పార్కింగు స్థలాలు ఏదేని భవనంలో లోడింగు అన్‌లోడింగు స్థలము ముందుకు పొడుచుకు వచ్చిన పరిమాణం మరియు సైనుబోర్డులు మరియు హోర్డింగులు వాటితో సహా అభివృద్ధి ప్రాంతంలోపల ఉన్న భూమి వాడకం మరియు అభివృద్ధికి సంబంధించిన నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ నిబంధనలు;

(పి) భూమి వాడకం వలన ఏర్పడు నీటి కాలుష్యము లేక గాలి లో కాలుష్యం లేక ఇతరమైన వాటిని నివారించుట లేదా తొలగించుటకైన నిబంధనలు;

(క్యూ) ఈ విషయంలో ప్రాధికార సంస్థ లేక రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదేశింపబడి ఆయా సమయములందు పబ్లికు మరియు ఇతర ప్రయోజనాల కొరకు ఆమోదింపబడిన అట్టి ఇతర ప్రతిపాదనలు;

(3) ఉప పరిచ్ఛేదము (2)లోని అన్ని విషయములను కలుపుకొని రాజధాని ప్రాంతములో మిగిలిన భాగము కొరకు ప్రాంత అభివృద్ధి ప్రణాళికలను సవివరంగా చేపట్టుట మరియు ప్రణాళికాబద్ధ అభివృద్ధిని సాధించు నిమిత్తం ఆ ప్రాంతాలలో అభివృద్ధి వినియమములను అమలు పరచుటను చేపట్టుట.

(4) అర్థి ప్రతిపాదనకు అవసరమైన అర్థి సమాచారము మరియు నివేదికల తయారీ, ప్రాజెక్టులు, ప్రణాళికలు మరియు మ్యాపులు మరియు సంబంధిత సలహాదారులు, కన్సల్టెంట్‌లను సమకూర్చుకొని మరియు/లేదా ఉపయోగించుట కొరకు అవసరమైన డాటాబేస్ సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి నిర్వహించుట మరియు రాజధాని ప్రాంతంలో సర్వేలను అధ్యయనాలను చేపట్టుట.

(5) నిర్దిష్ట ప్రణాళిక, మాస్టరు ప్రణాళికలను, ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలను లేదా ఇతర ప్రణాళికలను పునరాలోచించుట మరియు మార్పు చేయుట.

(6) ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక అమలులోనికి వచ్చిన మీదట అదే ప్రాంతపు నిర్దిష్ట ఆమోదింపబడిన నిర్దిష్ట ప్రణాళిక, అభివృద్ధి ప్రణాళికలో ప్రతిపాదించిన దానికి మరియు నిర్దిష్ట ప్రణాళికలో ఉన్న దానికి తేడా మేరకు మార్చవచ్చును లేదా సవరించవచ్చును.

39. (1) 38వ పరిచ్ఛేదము క్రింద ప్రణాళికను తయారుచేసిన పిమ్మట, 30 దినముల సమయమునిచ్చి, ఎవరేని వ్యక్తి లేదా సంస్థ నుండి ఆక్షేపణలు లేక సలహాలను కోరుతూ విహిత రూపములో నోటీసుతో సహా విహితపరచబడునట్లు ప్రరూపము మరియు రీతిలో ప్రాధికార సంస్థ అధిసూచన చేయవచ్చును. ప్రణాళికల ఆమోదమునకైన ప్రక్రియ.

(2) అభివృద్ధి ప్రణాళిక ప్రాంతంలో లేక స్థలాలను రంగులలో ప్రత్యేకించి చూపుతూ మరియు ఏ ప్రయోజనమునకై చూపబడినచో ప్రతిపాదిస్తూ ఈ క్రింది విషయములను చేయస్తూ వివరాలను చూపవలెను, అవేవనగా:-

(ఎ) ప్రణాళికలో చేర్చబడిన ప్రాంతములో భూమికి సంబంధించి వాటి ఉపయోగమునకైన ప్రతిపాదనను సవివరంగా చూపుతూ మరియు ముసాయిదా అభివృద్ధి తయారీకి చేసిన సర్వేను చూపు వివరణ;

(బి) మ్యాపులు, చార్ట్‌లు, మరియు ముసాయిదా అభివృద్ధి ప్రణాళిక నిబంధనలను వివరించు వివరణలు;

(సి) ముసాయిదా అభివృద్ధి ప్రణాళిక నిబంధన అమలు కొరకు ముసాయిదా నియమాలు;

(డి) ప్రాధికార సంస్థ నుండి ఏదేని భూమి అభివృద్ధికి అనుమతిని పొందురీతిని వివరించు ప్రక్రియ;

(ఇ) ముసాయిదా అభివృద్ధి ప్రణాళిక ద్వారా ప్రాధికార సంస్థ పై విధించు ఏదేని బాధ్యతను నెరవేర్చుటకు ప్రతిపాదించిన అభివృద్ధి దశ యొక్క వివరణ:

అయితే, పైన పేర్కొనబడిన ఏదేని అంశములను ప్రాధికారి మార్చవచ్చును.

(3) వ్రాత పూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ మెయిల్ ద్వారా అందిన అన్ని ఆక్షేపణలు మరియు వినతి పత్రములను పర్యాలోచించిన మీదట తాను సబబు అని భావించునట్టి రీతిలో ప్రాధికార సంస్థ ప్రణాళికలను మార్చవచ్చును లేదా పునరీక్షించవచ్చును. మరియు ముసాయిదా విధానాలతో అభివృద్ధి ప్రోత్సాహక వినియమములను మరియు రిపోర్టులను మంజూరు చేయవచ్చును.

(4) ముసాయిదా ప్రణాళికలోని మార్పులు విస్తారమైన మరియు సహజంగా గణనీయమైనపుడు, సదరు ప్రాధికార సంస్థ అట్టి నోటీసును ప్రచురణ చేసిన తేదీ నుండి 30 దినముల కాలావధిలోపల ప్రతిపాదిత మార్పులకు సంబంధించి ఎవరేని వ్యక్తి నుండి సలహాలు, ఆక్షేపణలు కోరి నిహిత రీతిలో నోటీసులతో సహా అధికార గెజిటులో మార్పులను ప్రచురించవచ్చును మరియు అటుపిమ్మట, అట్టి సలహాలు లేక ఆక్షేపణలకు సంబంధించి ఉప పరిచ్ఛేదము (1) లోని నిబంధనలు వర్తించును.

(5) ప్రాధికార సంస్థ ముప్పై రోజుల లోపుగా సదరు ప్రణాళికలను మార్పులతో గాని మార్పులు లేకుండా గాని మంజూరు చేయవచ్చును.

(6) ప్రాధికార సంస్థ చేసిన మంజూరును అధికారిక గెజిట్‌లో అధిసూచించవలెను మరియు ఆ ప్రణాళికలో ప్రచురణ చేసిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికల తయారీని చేపట్టుటకు అధికారము.

40.(1) నిర్దిష్ట ప్రణాళిక, మాస్టరు ప్రణాళిక మరియు మౌళిక వసతుల ప్రణాళికల పూర్తి ఆమోదమునకు లోబడి ప్రాధికార సంస్థ లేక ప్రాధికార సంస్థ యొక్క సూచనల క్రింద సంబంధిత స్థానిక సంస్థల , 5 నుండి 10 సంవత్సరముల కాలవ్యవధితో 38వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన ఏవేని నిబంధనల కొరకు ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికల తయారీని చేపట్టవచ్చును.

(2) స్థానిక సంస్థ యొక్క తీర్మానముతో సహా ఆక్షేపణలు సలహాలు మరియు వినతి పత్రములను ఆహ్వానించిన మీదట తన అధికారితా పరిధి కొరకు తయారు చేసిన సదరు ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలను స్థానిక నికాయము ఆమోదము కొరకు ప్రాధికార సంస్థ సమర్పించవలెను

(3) ప్రాధికార సంస్థ మంజూరు చేసిన దానిని అధికారిక గెజిట్‌లో అధిసూచించవలెను మరియు ఆ ప్రణాళికలు ప్రచురణ తేదీ నుండి అమలులోనికి వచ్చును.

మంజూరు చేయబడిన అభివృద్ధి ప్రణాళికలకు మార్పులు.

41.(1) ప్రాధికార సంస్థ తాము సబబని భావించునట్టి మరియు తన ఉద్దేశ్యములో అవసరమని భావించునప్పుడు మంజూరు చేయబడిన నిర్దిష్ట ప్రణాళిక, మాస్టరు ప్రణాళిక మరియు నిర్దిష్ట సదుపాయాల ప్రణాళిక లేదా ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలకు సంబంధిత స్థానిక నికాయము నుండి నిర్దేశము అందిన మీదట అట్టి మార్పులు చేయవచ్చును.

(2) కమీషనరు లేదా సందర్భానుసారం స్థానిక సంస్థ యొక్క ముఖ్య కార్య నిర్వహకుడు ఆ ప్రణాళికతో కూడిన ఒక నివేదికను తయారు చేయవలెను మరియు ఏవేని అట్టి మార్పుల పూర్తి వివరాలను అందులో చేర్చవలెను.

(3) అభివృద్ధి ప్రణాళికలకు ఏవేని మార్పులు చేయడానికి పూర్వము నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజుల కాలావధికి ప్రజల నుండి ఆక్షేపణలు సలహాలు కోరుతూ నోటీసును ప్రచురించవలెను మరియు అన్ని ఆక్షేపణలు మరియు సలహాలను ఆకర్షించవలెను.

(4) అందిన ఆక్షేపణలు మరియు సలహాలను పర్యాలోచించిన మీదట ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన నిబంధనల అంతిమ మార్పులను ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించవలెను మరియు అంతిమ మార్పులతో అట్టి అధిసూచన ప్రచురించిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

(5) వర్తింపదగు అభివృద్ధి ఛార్జీలు మరియు మార్పిడి ఛార్జీలు మరియు అట్టి మార్పులకు లాభం పొందువారికి లేక మార్పులు చేయబడిన యజమానుల భూమిలో మంజూరు చేసిన అభివృద్ధి ప్రణాళికను విహిత పరచబడినట్టి ఏవేని అట్టి మార్పులు చేయబడినప్పుడు అట్టి ఫీజు మరియు ఛార్జీలను ప్రాధికార సంస్థ విధించవలెను. మార్పు వలన భూయజమానులకు చేకూరు ఉపలబ్ధిని కూడా ఈ ఛార్జీలు లెక్కలోనికి తీసుకోవలెను మరియు పెరిగిన భూమి విలువ యొక్క కొంత భాగమును పొందవలెను.

42.(1) 38 వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేసిన ప్రణాళికలు రాజధాని ప్రాంతంలోని అన్ని స్థానిక సంస్థలు అన్ని వ్యవస్థలు మరియు నివాసులందరు బద్ధులై ఉండవలెను. మంజూరు చేసిన ప్రణాళికల అమలు.

(2) సదరు మంజూరులో ప్రతిపాదించబడిన విధంగా గృహవసతికి సంబంధించి మార్గదర్శకాలు, విధానాలు, నిర్దిష్ట ప్రతిపాదనలు మరియు లక్ష్యాలను రాజధాని ప్రాంతంలో గల స్థానిక సంస్థల ద్వారా అమలుపరచవలెను.

(3) కమీషనరు యొక్క పూర్తి ఆధీనము క్రింద అభివృద్ధి ప్రాంతంలో మంజూరు చేసిన ప్రణాళికల అమలు కొరకు స్థానిక సంస్థలు బాధ్యత వహించవలెను.

అధ్యాయము -8

అభివృద్ధి పథకములు.

43.(1) ఈ చట్టపు లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనలకు లోబడి ప్రాధికార సంస్థ తన అధికారిక పరిధిలోపల లేదా అందలి ఏదేని భాగములో ప్రణాళికబద్ధమైన అభివృద్ధిని సాధించేందుకు 38వ పరిచ్ఛేదము క్రింద అభివృద్ధి పథకము.

మంజూరైన ప్రణాళికలలో ప్రతిపాదనలను అమలుచేయడం ద్వారా మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా అమలుచేయడానికి తాము స్వయంగా లేదా ఇతర నికాయం లేదా ఎవరేని అభివృద్ధి సంస్థ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అభివృద్ధి ప్రణాళిక పథకములు అట్టి ప్రణాళికల కనుగుణంగా తయారు చేసి అమలు చేయవలెను:

అయితే, ఈ పథకము పబ్లిక్ రోడ్లు ద్వారా కొనసాగుతూ మరియు చేరుటకు వీలుగా వుండవలెను.

(2) ప్రాధికార సంస్థ ద్వారా నిర్ణయించబడు పట్టణ వినియోగమునకు పూర్వము, సంరక్షణ వినియోగము, వ్యవసాయ వినియోగము లేక ఏదేని ఇతర వినియోగ విషయములో విరుద్ధముగా లేకుండా 38వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేసిన ప్రణాళికలలో గుర్తించబడిన భూమి వినియోగము అభివృద్ధి పథకము క్రింద ప్రతిపాదించబడిన వినియోగములకు దానంతటదే మార్పులలో వర్తిస్తాయి:

అయితే, 38వ పరిచ్ఛేదము క్రింది ప్రణాళికలో మంజూరైన రోడ్లు మరియు వస్తువుతో సహా ప్రాధికార సంస్థ ద్వారా నిర్ణయింపబడు జీవసంరక్షణ వినియోగము, నీటి నికాయములు, తటస్థ ప్రాంత జోనులు, అటవీ వినియోగము మరియు అన్ని ఇతర నిషేధిత వినియోగాలుగా గుర్తించబడిన భూమి వినియోగములు, భూమి వినియోగము యొక్క స్వయం మార్పు లేదా మార్పు నుండి నిషేధించడమైనది:

అంతేగాక, 38వ పరిచ్ఛేదము క్రింద మంజూరైన ప్రణాళికలో ప్రతిపాదించిన రోడ్డు నెట్ వర్క్, నామమాత్రపు అమరిక పథక ప్రాంతములో తిరిగి అమరిక అయినచో మరియు ప్రాంతాభివృద్ధి యొక్క పూర్తి హితము అవసరమైనచో మరియు అభివృద్ధి ప్రణాళికలను ఏ రీతిలోనూ అనుగుణంగా లేని యెడల దానిని ప్రాధికార సంస్థ పర్యాలోచించవలెను.

(3) ప్రాధికార సంస్థ/కమీషనరు, అవసరమైనపుడు అధిసూచన ద్వారా పథక అభివృద్ధి కొరకు మంజూరు చేయునపుడు ఈ చట్టము క్రింద నిబంధనల ప్రకారము నిర్దిష్టపరచిన ప్రాధికార సంస్థతో వ్యక్తిగతంగాను, అధిసూచనలో నిర్దిష్టపరచిన షరతులు నిబంధనల ప్రకారము, ప్రాధికార సంస్థ ద్వారా పేర్కొనబడిన షరతుల ప్రకారం పథక అభివృద్ధిని చేపట్టుటకు ఏవేని అభివృద్ధిదారు సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానించ వచ్చును.

(4). అభివృద్ధి పథకములు ఈ క్రింది వాటితో కూడి యుండును, అవేవనగా:-

(ఎ) భూమి సమీకరణ పథకము (ఎల్.పి.ఎస్.);

(బి) పట్టణ ప్రణాళిక పథకము (టి.పి.ఎస్);

(సి) విహితపరచిన ఏదేని ఇతర అభివృద్ధి పథకము.

(5) ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, ప్రభుత్వము తాను అవసరమని భావించునట్టి విచారణను చేసిన తరువాత అధిసూచన ద్వారా ఈ చట్టపు నిబంధనలకు అనుగుణంగా ఉండే విధంగా అభివృద్ధి ప్రాంతం లోపలి ఏదేని ప్రాంతము విషయంలో అభివృద్ధి పథకము తయారుచేయుటకు ప్రాధికార సంస్థను కోరవచ్చును.

(6) ఈ చట్టపు నిబంధనల నిమిత్తం అధిసూచన ద్వారా ప్రభుత్వముచే కోరబడిన అభ్యర్థనను పథకమును తయారు చేయుటకు ఉద్దేశించిన ప్రఖ్యానముగా భావించవలెను.

44. అభివృద్ధి పథకము ఈ క్రింది ఏవేని విషయాల కొరకు ఏర్పాట్లు చేయవచ్చును, అవేవనగా,- అభివృద్ధి పథకముకు ఏర్పాట్లు.

(1) ఖాళీగా వున్నదైనను లేక ఇదివరకే నిర్మితమైనదైనను భూమిని లే-అవుటు లేదా తిరిగి లే-అవుటు చేయుట;

(2) రాజధాని పట్టణ ప్రాంత సెక్టార్లతోకూడిన ఇతర ప్రయోజనములు, నివాస గృహములు లేదా వాణిజ్య లేదా పారిశ్రామిక భవనముల నిర్మాణము కొరకు ఉపయోగించబడు భూములు;

(3) కొత్త వీధులను లేదా రోడ్లను, నిర్మాణమును, దారిమళ్లింపును, విస్తరణను, మార్పును, వీధుల అభివృద్ధిని మరియు కమ్యూనికేషన్ నెట్ వర్కును ఏర్పాటుచేయుట;

(4) ప్రజోపయోగముల కొరకు స్థలములు అనగా రోడ్లు, బహిరంగ స్థలములు అనగా వినోద స్థలములు, పాఠశాలలు, మార్కెట్లు, పచ్చదనములు, రవాణా సదుపాయములు, వినియోగ సంస్థలు మరియు అన్ని రకముల సౌకర్యముల కొరకు భూమిని కేటాయించుట;

(5) మురుగు నీటిపారుదల తోసహా డ్రైనేజీ, భూమి వెలుపలి లేదా భూగర్భ డ్రైనేజీ వ్యర్థ పదార్థముల తొలగింపు;

(6) విద్యుదీకరణ;

(7) నీటి సరఫరా;

(8) అభివృద్ధి ప్రాంతములోపలి మౌలిక సదుపాయాల సేవకు అవసరమైన ప్రధాన మరియు ఇతర మౌలిక వసతులు;

(9) వారసత్వమునకు సంబంధించిన ప్రదేశాల మరియు వీటి సంస్థల తోపాటు సంరక్షణ, పరిరక్షణ మరియు రక్షణ;

(10) చారిత్రక లేక జాతీయ ఆసక్తి లేక ప్రకృతి సౌందర్య ప్రదేశాల సంరక్షణ;

(11) విహితపరచబడునట్టి ఏవేని విబంధనలు.

అభివృద్ధి పథకము లోని అంశాలు

45.(1) అభివృద్ధి పథకము ఈ క్రింది వివరములను కలిగియుండవలెను, అవేవనగా,-

(ఎ) సర్వే నెంబర్లు ద్వి భాషలో లేక పునర్ సర్వే రిజిస్టరు లేక సముచిత అడంగల్, హక్కుల మరియు అడంగల్ రికార్డులోనున్న విధంగా సర్వే నెంబర్లు ఖచ్చితమైన సర్వే నెంబరు ప్రాంత కాలమానపు పుస్తకము నుండి ఉప-విభాగ స్కెచ్ మరియు ఉప-విభాగ సర్వే నెంబరు, రెవిన్యూ గ్రామము, భూమి విస్తారణ ;

(బి) భూభాగములన్నింటి యొక్క యాజమాన్యపు వివరములు;

(సి) 38వ పరిచ్ఛేదము క్రింద మంజూరైన ప్రణాళికలననుసరించి రోడ్లు, సౌకర్యవంత మైన ప్రాంతములు, భూమి వినియోగము మరియు అట్టి ఇతర అంశముల వంటివాటిని వివరముల పథకమును తయారు చేయువలెను;

(డి) పథకము యొక్క భూమి వినియోగమును విడగొట్టుట;

(ఇ) భూయజమానులకు తిరిగి కేటాయించబడునట్టి తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాట్లు

(ఎఫ్) తిరిగి కేటాయింపు లేదా రిజిస్ట్రీకరణ పద్ధతి;

(జి) అసలు భూమి ఉన్న ప్రాంతము మరియు అభివృద్ధి భూమి ఉన్న ప్రాంతము మొదలైనవి;

(హెచ్) పథకపు మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యములు మరియు పథకము అమలుకు సంబంధించి తయారీ, మంజూరు, అభివృద్ధి ఖర్చు స్థానే ప్రాధికార సంస్థకు లేదా 'అభివృద్ధిపరచు వ్యక్తి'కి కేటాయించబడు ప్లాట్లు / భూములు;

(ఐ) పథకము కొరకు మరియు వెలుపలి ప్రధాన మౌలిక సదుపాయముల కొరకు చేయబడు మరియు మౌలిక సదుపాయాల కల్పన కొరకు అభివృద్ధి ఖర్చుల స్థానే ప్రాధికార సంస్థకు కేటాయించబడు ప్లాట్లు/ భూమి;

(జె) రాజధాని పట్టణ ప్రాంతమునననుసరించి అభివృద్ధి యొక్క సెక్టార్లతో సహా అభివృద్ధి వినియోగముపై ఆధారపడి ప్రతి ప్లాటు/భూమి కొరకు హక్కు కలిగియుండు పద్ధతి;

(కె) పథకపు అభివృద్ధి కొరకు లైను అంచనాలు (విహితపరచబడిన ప్రమాణాల ననుసరించి మౌలిక సదుపాయాల స్థాయి మరియు ఖర్చు);

(ఎల్) విహితపరచబడిన వివిధ ప్రయోజనముల కొరకు ప్రతిపాదిత ప్రాంతము;

(ఎమ్) విహితపరచబడునట్టి ఏదేని ఇతర వివరములు.

46.(1) అభివృద్ధి పథకమును చేపట్టు ప్రాధికార సంస్థ లేదా అభివృద్ధిపరచు వ్యక్తి ఏవరైనను అభివృద్ధి పథకపు ప్రాంతములో ఈ క్రింది మౌలిక సదుపాయాలు మరియు మౌలిక సౌకర్యములను సమకూర్చవలెను,- సమకూర్చవలసి ఉండునట్టి మౌలిక సదుపాయములు మరియు సౌకర్యములు.

(ఎ) రోడ్ల అభివృద్ధి;

(బి) ప్రత్యేక భూభాగములలోనున్న కరెంటు తీగలు మరియు వీధి దీపములు;

(సి) నీటి సరఫరా;

(డి) మురుగు పారుదల పనులు - పంపిణీ నెట్‌వర్క్, మురుగు పారిశుధ్య సౌకర్యములు;

(ఇ) వరద నీటి కాలువ నెట్‌వర్క్;

(ఎఫ్) వర్షపు నీటి నిలువలు;

(జి) భూమిపై వున్న ప్రత్యేక భూభాగములలో లేక ఉపరితలము క్రింద నున్న డక్టులో నున్న సమాచార లైనులు;

(హెచ్) నడక దారి మార్గాలు లేదా రోడ్లకు అడ్డు తగలకుండా పార్కులు, ఆటస్థలములు మార్గములో చెట్లు నాటుట కొరకు బహిరంగ స్థలముల అభివృద్ధి;

(2) పునర్ నిర్మిత ప్లాట్లలో ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాల బాధ్యత యజమానిపై వుండును.

47. పథకపు ఖర్చులో ఈ క్రిందివి చేరియుండును,- పథకము యొక్క ఖర్చు.

(1) ఈ చట్టపు నిబంధనల క్రింద ప్రాధికార సంస్థకు చెల్లించవలసి ఉండునట్టి అన్ని పైకములు.

(2) పథకము చేపట్టుటకు ఖర్చు చేసిన మరియు ఖర్చు చేయవలసిన అంచనా మొత్తములు. వీటిలో వెలుపలి మరియు పూర్తిగా లోపలి మౌలిక సదుపాయాల దామాషా ఖర్చు లేదా అభివృద్ధి ఖర్చులు చేరియుండును.

(ఎ) పథకమును తయారు చేయుట;

(బి) పథకమును నెరవేర్చుట;

(సి) అవసరమని భావించినట్టి భాగపు పరిచర్య మరియు ప్రధాన సర్వీసులను నెరవేర్చుట.

(3) ఏవేని ఇతర సంబంధిత చట్టముల యొక్క నిబంధనల క్రింద ఏదేని ఇతర ఏజెన్సీకి లేదా ప్రభుత్వానికి చెల్లించవలసి ఉండునట్టి అన్ని సైకములు.

(4) భవిష్యత్తులో ఏర్పడగల దావాలపై ఆధారపడిన విపత్తి విధులతో కూడిన పరిపాలన మరియు న్యాయపరమైన వ్యయములు.

(5) పథకమునకు సంబంధించి వార్త పత్రికలలో ప్రచురణ ఛార్జీల ఖర్చు.

(6) రిజిస్ట్రీకరణ ఛార్జీలు ఏవైన ఉన్న యెడల ;

ప్లాట్లను తిరిగి ఏర్పాటుచేయుట.

48.(1) ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కరింద చేర్చబడిన యజమానుల భూమి హక్కును సమర్థ ప్రాధికార సంస్థ ద్వారా భూ యజమాన్య రెవిన్యూ రికార్డులు రిజిస్ట్రేషను దస్తావేజులు మరియు ఇతర సంబంధిత రికార్డుతో మరియు పథక అభివృద్ధి కొరకు భూమి యొక్క అంగీకారము లేదా ఇతర విధము నిర్ధారిస్తూ అతని ముద్ర మరియు సంతకముతో జారీచేయబడిన ఉత్తర్వులను పరిచూడవలెను.

(2) అభివృద్ధి పథకములోని ప్రతి ప్లాటు పరిమాణ, స్వరూపాన్ని నిర్ధారించవలెను అలా చేయడం వలన అభివృద్ధికి తగిన విధంగా అది ఉంటుంది మరియు పథకపు నిబంధనలను పాటించినట్లు అవుతుంది.

(3) విహితపరబడినట్టి అర్హతలను అనుసరించి యజమానులకు కేటాయించబడిన అభివృద్ధి పథకపు ప్రాంతములోని ప్లాట్లు, రోడ్లు మరియు నంబరుతో తిరిగి ఏర్పాటుచేయ బడిన అభివృద్ధి చేసిన ప్లాటు పేరు మరియు సంఖ్య వివరాలతో సెక్టర్లలో అభివృద్ధి పథకమును తయారు చేయడం జరుగుతుంది.

(4) ప్రాధికార సంస్థ, అభివృద్ధి పథకములో నిర్దిష్ట ప్రయోజనముల నిమిత్తం భూమిని ఒక ప్రత్యేక సెక్టరుగా లేదా సెక్టర్ల వర్గంగా దానికి కేటాయించబడిన భూమిని, భూమి యజమానులకు తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటు/కేటాయించబడిన భూమి ఒక ప్రత్యేక సెక్టారు లేదా సెక్టారుల వర్గమునకు అభివృద్ధి పథకములో నిర్దిష్టపరచిన పథకముల కొరకు కేటాయించ వచ్చును.

(5) అభివృద్ధి పథకములో ఈ క్రింది ప్రతిపాదనలు ఉండును,-

(ఎ) అసలు భూముల హద్దులను మార్పు చేయడం ద్వారా మరియు అవసర మైనట్లయితే చుట్టు పక్కల ఉన్న ఏవేని భూములను బదిలీ చేయడం ద్వారా తిరిగి ప్లాటు/భూమిని రూపొందించుట;

(బి) అభివృద్ధి పథకపు ప్రాంతంలో గుర్తించినట్టివి ఎక్కడైనను తిరిగి ఏర్పాటు చేయబడిన తుది ప్లాటు/భూమిగల నిర్దిష్ట ప్రాంతం;

(సి) తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటు/భూమి యొక్క కేటాయింపునకు లాటరీ తీయు పద్ధతిని అవలంభించుట;

(డి) యజమానుల సమ్మతితో తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటు/భూమిని ఉమ్మడిగా సాధారణంగా తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటుగా కేటాయించుటను నిబంధించుట;

(ఇ) పథకము పురోగమనంలో స్వాధీనపు హక్కు తొలగించబడిన ఏవరేని భూయజమానికి తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటు/భూమి కేటాయింపు.

6) ముసాయిదా అభివృద్ధి పథకమును ప్రచురించుటకు ముందు, ప్రతి భూమి యజమానికి అర్హ మైన దామాషా మరియు విస్తీర్ణమును నిర్ణయించవలెను.

ముసాయిదా అభివృద్ధి పథకము ప్రచురించబడిన తర్వాత భూమి వినిమయ మరియు అభివృద్ధిపై నిర్బంధనలు.

49.(1) ముసాయిదా అభివృద్ధి పథకము ప్రచురించబడిన తేదీన లేక అటు తరువాత ఏ వ్యక్తియు, పథకములో చేర్చబడిన ప్రాంతములో అట్లు చేయుటకు కమీషనరుచే విహితపరచ బడునట్టి ప్రరూపము వినియమముల ద్వారా విహితపరచబడునట్టి పరిశీలన ఫీజులు మరియు ఛార్జీలు చెల్లించి విహితపరచబడిన ప్రాంతంలో అభివృద్ధి కొరకు అవసరమైన అనుమతి కొరకు దరఖాస్తు చేసి దానిని పొందిన తప్ప, ఎటువంటి అభివృద్ధి చేయరాదు.

(2) కమీషనరు, అనుమతి కొరకైన దరఖాస్తును స్వీకరించిన మీదట, అది అందినట్లు వ్రాతపూర్వకమైన రసీదును దరఖాస్తుదారుకు పంపవలెను. కమీషనరు తాను అవసరమని భావించునట్టి విచారణ జరిపిన తరువాత, తనచే ప్రాధికృతమైన అధికారితో సంప్రదించి, అనుమతి మంజూరు చేయవచ్చును లేదా తిరస్కరించ వచ్చును లేదా తాను విధించడానికి సముచితమని భావించిన షరతులకు లోబడి దానిని మంజూరు చేయవచ్చును.

3) ఎవరేని వ్యక్తి తనపై విధించబడిన నిబంధనలను లేదా ఏవేని షరతులను ఉల్లంఘించిన యెడల, కమీషనరు, జరుగుతున్న ఏదేని అభివృద్ధిని నిలుపు చేయుటకు వ్రాతపూర్వకమైన నోటీసు ద్వారా అట్టి వ్యక్తిని ఆదేశించవచ్చును మరియు విహిత పరచబడిన రీతిలో విచారణ జరిపిన మీదట అట్టి ఉల్లంఘనకు సంబంధించిన భూమిని లేదా భవనాన్ని తిరిగి యధార్థ స్థితిలో ఉంచుటకు అవసరమైన దానిని తొలగించి, కూల్చేసి లేదా ఏదేని మార్పు లేదా ఇతర అభివృద్ధి చేయవచ్చును.

వివాదగ్రస్త యాజమాన్యము.

50.(1) అభివృద్ధి పథకము క్రింద నున్న ప్రాంతమునకు సంబంధించి చేసిన ఉద్దేశపు ప్రఖ్యానము మరియు సరిగాలేక అసంపూర్ణముగానున్న అట్టి వివాదగ్రస్త క్లైయిముకు సంబంధించి హక్కుల లేదా బదిలీ రికార్డులో ఏదేని నమోదు, పునర్నిర్మిత ప్లాటు లేక భూమి ప్రయోజనాల కొరకు అంతిమంగా చేసిన కేటాయింపుకు పూర్వము ఏదేని సమయములో ఏదేని అభివృద్ధి పథకమునకు సంబంధించి సమర్ధ ప్రాధికారిచే చేయబడిన విచారణతో సహా ఏదేని భూభాగము యొక్క యాజమాన్యపు వివాదగ్రస్త క్లైయిము వున్నచో ఈ చట్టము క్రింద ప్రయోజనాల కొరకు ఎవరు యజమానిగా భావించబడునని నిర్ధారించబడునో దాని కొరకు సమర్ధ ప్రాధికారి అతని ముద్ర మరియు సంతకము క్రింద ఉత్తర్వులు చేయవలెను

2) అట్టి నిర్ణయము అపీలుకు లోబడి ఉండనవసరం లేదు కాని సమర్ధ అధికారిత గల న్యాయస్థానములో రెగ్యులర్ దావా వేయడానికి ఎట్టి అడ్డంకి ఉండబోదు.

రిజిస్ట్రీకరణ అవసరం ఉండదు. 1908లోని 16వ కేంద్ర చట్టము.

51.(1) రిజిస్ట్రీకరణ చట్టము, 1908లో ఉన్నదేదియు ప్రాధికార సంస్థచే ప్రారంభించ బడిన అభివృద్ధి పథకము అమలులోనికి వచ్చినపుడు దానికి సంబంధించి తయారుచేయ బడిన ఏదేని దస్తావేజు, ప్లాను లేదా మ్యాపు, యొక్క రిజిస్ట్రీకరణను కోరినట్లు భావించరాదు.

(2) రిజిస్ట్రీకరణ చట్టము, 1908 యొక్క 48వ మరియు 49వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తం, అట్టి దస్తావేజులు, ప్లానులు మరియు మ్యాపులన్నియు ఆ చట్టపు నిబంధనలననుసరించి రిజిస్టరు చేయబడినట్లుగా భావించవలెను:

అయితే మంజూరీ అయిన పథకమునకు సంబంధించిన దస్తావేజులు, ప్రణాళికలు మరియు మ్యాపులు విహితపరచబడిన రీతిలో ప్రజలకు అందుబాటులో ఉంచబడవలెను.

## అధ్యాయము - 9

## భూసమీకరణ పథకము

భూసమీకరణ పథకము

52.(1) "భూసమీకరణ పథకము" అభివృద్ధి మరియు తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటు లేదా భూమిని తిరిగి ఇచ్చు గ్యారెంటీతో వారి భూమిని యజమానులు స్వయంగా వదులుకొనుట కొరకు ఉద్దేశింపబడింది.

ప్రత్యేకించుట మరియు కేటాయించుట.

53.(1) భూసమీకరణ పథకములో వివిధ ప్రయోజనముల నిమిత్తం భూమి ప్రత్యేకింపు మరియు కేటాయింపు ఈ క్రింద నిర్దేశించబడిన విధంగా ఉండును,-

(ఎ) పథకపు మొత్తము ప్రాంతపు భూమిలోని 10% మేరకు పార్కులు, ఆట స్థలములు, ఉద్యానవనములు మరియు ఖాళీ ప్రదేశముల కొరకు;

(బి) పథకపు మొత్తం ప్రాంతపు భూమిలోని 30% మేరకు రోడ్లు మరియు ఉపయోగిత సేవలు కొరకు భూమిని కేటాయించుట;

(సి) పథకపు మొత్తం ప్రాంతపు భూమిలోని 5% మేరకు పాఠశాలలు, చికిత్సాలయములు, మరియు ఇతర సామాజిక సర్వీసుల నిమిత్తం భూమిని కేటాయించుట;

(డి) పథకపు మొత్తం ప్రాంతపు భూమిలో కనీసము 5% మేరకు సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాల వారి గృహసముదాయాలు సమకూర్చేందుకు;

(ఇ) ప్రాధికార సంస్థచే నిర్దేశించబడినట్లుగా పథకపు మొత్తం ప్రాంతమంత టిని తిరిగి కేటాయించబడిన ప్లాట్లు (తుది ప్లాట్లు) నిమిత్తం భూమి యజమానులకు తిరిగి కేటాయించబడును;

(ఎఫ్) పథకము మరియు వెలుపలి ప్రధాన మౌలిక సదుపాయాల కొరకు ఖర్చు చేయబడు ఇతర ఖర్చులు మరియు వ్యయములు, మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యములు సమకూర్చు నిమిత్తం అభివృద్ధి ఖర్చుస్థానే ప్రాధికార సంస్థ ద్వారా నిర్దిష్టపరచిన విధంగా పథకపు మొత్తం ప్రాంతములోని భాగము మేరకు ప్రాధికార సంస్థకు కేటాయించేందుకు భూమిని సమకూర్చుట. రాజధాని పట్టణ ప్రాంతపు అభివృద్ధి కొరకు లేదా నివాస, వాణిజ్య లేదా పబ్లిక్ లేదా సెమి పబ్లిక్ లేదా ప్రాధికార సంస్థచే ఆమోదించబడునట్టి ఏవేని ఇతర ప్రయోజనముల నిమిత్తం ఈ భూమిని ప్రాధికార సంస్థ వినియోగించవచ్చును:

అయితే. ఖండము (బి) నుండి (డి)లో నిర్దిష్టపరచిన భూమి కేటాయింపు శాతమును 38వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేసిన అభివృద్ధి ప్రణాళిక ప్రకారము ప్రస్తుతమున్న మరియు ప్రతిపాదింప బడిన అభివృద్ధిపై ఆధారంగా భూమి సమీకరణ పథకము తయారు చేయునపుడు ప్రాధికార సంస్థ మార్పులు చేయవచ్చును మరియు వాటిని కారణాలతోసహా వ్రాతపూర్వకముగా రికార్డు చేయవలెను.

(2) భూమి సమీకరణ పథకపు ప్రాంతము, ఈ చట్టపు 55వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థచే అధిసూచించబడిన విధంగా ఉండవలెను.

54. భూ సమీకరణ పథకము చేపట్టుటకు ఉద్దేశించిన అభివృద్ధిదారు సంస్థ విహితపరచబడునట్టి వివరములు మరియు విషయాలు కలిగియున్న భూమి సమీకరణ పథకము రూపకల్పన మరియు అమలు కొరకు కమీషనరు నుండి లైసెన్సును పొందవలెను. అభివృద్ధిదారు సంస్థ యొక్క పాత్ర.

అయితే,-

(1) ఈ చట్టపు 43వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద పేర్కొనబడినట్లు ప్రాధికార సంస్థ ద్వారా జారీచేయబడిన అధిసూచన తరువాత మాత్రమే భూసమీకరణ పథకము రూపకల్పన మరియు అమలుకు 'అభివృద్ధిపరచువ్యక్తి' దరఖాస్తును సమర్పించవలెను.

(2) ఈ చట్టము క్రింద విహితపరచబడునట్లుగా పథకపు ఆవశ్యకతలను పాటించవలెను.

(3) అభివృద్ధిదారు, అభివృద్ధి పనిని చేపట్టుటకు ముందుగా అభివృద్ధి పథకపు అభివృద్ధి ఖర్చులను ప్రాజెక్టు కారకములుగా పరిగణించవచ్చును.

(4) చట్టము క్రింద కోరబడినట్లుగా పథకమును చేపట్టుటకు విహితపరచబడిన ఫీజులు మరియు ఛార్జీలను తగురీతిగా చెల్లించి కమీషనరు నుండి అవసరమైన అన్ని అనుమతులను 'అభివృద్ధి పరచువ్యక్తి ' కోరవలెను.

(5) అభివృద్ధి పథకపు షరతులను పాటించుచూ విహితపరచబడిన విధంగా పథకంలో కొంత భాగపు ప్రాంతమును ప్రాధికార సంస్థ పేరున 'అభివృపరచువ్యక్తి ' తాకట్టు పెట్టవలెను పథకము పూర్తి అయినట్లు ధృవపత్రాన్ని జారీచేయునపుడు కమీషనరు దానిని తిరిగి పొందవచ్చును.

భూసమీకరణ ఉద్దేశ్యము. 55.(1) ఈ ప్రయోజనము నిమిత్తము, కమీషనరు భూసమీకరణ సమర్థ ప్రాధికారిగా వుండును మరియు ఇందులో ప్రభుత్వముచే నియమించబడిన అట్టి సిబ్బందితోసహా ఇతర అధికారులు వుందురు.

(2) కమీషనరు తనంతతానుగా లేదా భూయజమానుల నుండి లేదా అభివృద్ధిపరచువ్యక్తుల నుండి అందిన దరఖాస్తుల ఆధారంగా భూ సమీకరణ పథకము కొరకు ప్రాంతమును గుర్తించవలెను.

(3) కమీషనరు, ప్రాధికార సంస్థ యొక్క అనుమతిని పొందవలెను మరియు గుర్తించబడిన ప్రాంతము కొరకు భూ సమీకరణ పథకమును ప్రారంభించవలెను:

అయితే, 43వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5), (6) క్రింద ప్రభుత్వము ద్వారా అధిసూచింపబడిన ఏదేని ప్రాంత విషయములో అట్టి ఏ ఆమోదము అవసరము లేదు.

(4) భూసమీకరణ కొరకైన సమర్థ ప్రాధికారి అట్టి అధిసూచన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల కాలావధి లోపు భూసమీకరణ పథకములో చేర్చబడిన వారి భూముల యొక్క యజమానులు లేదా హితము కలిగియున్న పక్షకారుల ఆక్షేపణలు లేదా సలహాలు మరియు అనుమతికి ఆహ్వానిస్తూ విహితపరచబడిన కాలావధిలోపు విహితపరచబడిన రీతిలో అట్టి ప్రాంతమునకు చెందిన భూ సమీకరణ పథకము చేయుటకు (ఇందు ఇటు పిమ్మట "ప్రఖ్యాన ఉద్దేశము"గా పేర్కొనబడు) తన ఉద్దేశ్యమును ప్రఖ్యాపించుచూ అధిసూచనను జారీచేయవలెను.

(5) ప్రాధికార సంస్థ విహితపరచిన కాలావధిలోపు అట్టి అన్ని ఆక్షేపణలు మరియు సలహాలను ఆకర్షించవలెను మరియు విహితపరచిన కాలావధిలోపు గాని మార్పులు లేకుండా గాని ఆ ప్రాంతమును ఆమోదించవలెను.

(6) విహితపరచిన కాలావధిలోపు భూసమీకరణ సమర్థ ప్రాధికారి భూ సమీకరణ పథక ముసాయిదాను తయారు చేయుటకు భూ సమీకరణ పథకపు మార్పు చేయబడిన ప్రాంతమును అధిసూచించవలెను.

(7) సమ్మతించిన భూ యజమానుల హక్కులు మరియు విస్తీర్ణమును 48వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సరిచూడవలెను.

(8) 50వ పరిచ్ఛేదము క్రింద యాజమాన్య వివాదమును పరిష్కరించవలెను.

56.(1) భూ సమీకరణ సమర్థ ప్రాధికారి విహితపరచబడిన కాలావధిలోపు భూ యజమానుల సంప్రదింపుతో మంజూరుచేయబడిన అభివృద్ధి ప్రణాళికలననుసరించి ఆ ప్రాంతము యొక్క భూ సమీకరణ పథకము యొక్క ముసాయిదాను తయారుచేయవలెను. అట్టి సంప్రదింపులు ఈ చట్టపు 44వ పరిచ్ఛేదము క్రింద చేసిన నిబంధనలై వుండవలెను. మరియు ప్రతి అట్టి సంప్రదింపును వ్రాతపూర్వకముగా రికార్డు చేయబడవలెను మరియు ప్రాధికార సంస్థ తరపున భూ సమీకరణ కొరకు సమర్థ ప్రాధికారిచే సంతకము చేయబడవలెను.

ముసాయిదా భూసమీకరణ పథకమును అధిసూచించుట.

(2) ప్రాధికార సంస్థ, అధిసూచనను ప్రచురించిన తేదీ నుండి ముప్పది దినముల సమయమును ఇస్తూ భూ సమీకరణ పథకములో చేర్చబడిన భూముల భూయజమానుల నుండి ఆక్షేపణలు మరియు సలహాలను ఆహ్వానిస్తూ పథకపు నిబంధనలను నెరవేర్చుటకైన ఏవేని షరతులతో సహా విహితపరచబడిన కాలావధిలోపు భూమి సమీకరణ పథకపు ముసాయిదాను ఆమోదించవలెను మరియు అధిసూచించుచూ ప్రచురించవలెను.

తిరిగి ఏర్పాటుచేసిన భూసమీకరణ పథకమును అధిసూచించుట.

57.(1) అట్టి పథకము వలన గురికాబడిన ఎవరేని వ్యక్తి ప్రాధికార సంస్థను వ్రాతపూర్వకముగా తెలియపరచినచో ప్రాధికార సంస్థ, అట్టి పథకమునకు సంబంధించిన ఏవేని ఆక్షేపణలను పర్యాలోచించి లేదా తాను సబబని భావించు విధముగా అట్టి తిరిగి ఏర్పాటు చేయబడిన భూమి సమీకరణ పథకమును ఆమోదించుటకు పూర్వము ఏ సమయములోనైననూ మార్పుచేయవచ్చును.

(2) అధిసూచించబడిన తుది భూసమీకరణ పథకపు ప్రాంతం రుణాధి భారములు లేకుండా భూసమీకరణ పథకమును తిరిగి ఏర్పాటుచేయుటకు, దానిని అమలు చేయుటకు ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారం అభివృద్ధి పరచువ్యక్తి యందు పూర్తిగా నిహితమై ఉండును.

(3) నిహితపరచిన కాలావధిలోపల తుది భూసమీకరణ పథకము ప్రచురించబడిన తర్వాత సదరు ప్రతి భూమి యజమానికి భూ సమీకరణ యాజమాన్యపు ధృవపత్రమును (ఎల్.పి.ఓ.సి) సమర్థ ప్రాధికార సంస్థ జారీచేయవలెను.

1908లోని 16వ కేంద్రచట్టము.

(4) భూసమీకరణ యాజమాన్యపు ధృవపత్రము (ఎల్.పి.ఓ.సి) భూయజమానుల యొక్క మొదటి భూమి వివరములు మరియు తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటు/ భూమి యొక్క యాజమాన్యపు వివరములతో ఉండవలెను ఈ ధృవపత్రం ప్లాట్లు/భూముల యాజమాన్యపు హక్కు విషయంలో నిశ్చయాత్మక సాక్ష్యముగా ఉండి మరియు రిజిస్ట్రీకరణ చట్టము, 1908 యొక్క నిబంధనలను అనుసరించి సదరు ఆస్తి యొక్క బదిలీ కొరకు అర్హ మైనదిగా ఉండును.

(5) తుది భూసమీకరణ పథకము అధిసూచించబడిన పిమ్మట, సందర్భాను సారము 38వ పరిచ్ఛేదము క్రింద అధిసూచించిన ప్రణాళికలో దానిని చేర్చవలెను.

(6) తుది భూసమీకరణ పథకపు అధిసూచన జారీ అయిన మీదట, పార్కులు, ఆటస్థలములు మరియు ఖాళీ ప్రదేశములుగా ప్రత్యేకించబడిన అన్ని భూములు మరియు రోడ్లు, సామాజిక సౌకర్యముల కొరకు మరియు సాధారణ గృహ నిర్మాణము కొరకు కేటాయించబడిన అన్ని భూములు, ప్రాధికార సంస్థకు అప్పగించబడినట్లుగా భావించవలెను.

(7) ప్రాధికార సంస్థకు లేదా సందర్భానుసారం అభివృద్ధిదారునికి కేటాయించ బడిన అన్ని భూములు ప్రాధికార సంస్థకు లేదా సందర్భానుసారం అభివృద్ధిదారునికి అప్పగించినట్లు కూడా భావించవలెను.

(8) అధిసూచింపబడిన తుది భూ సమీకరణ పథకం, ప్రాధికార సంస్థ ద్వారా అనుమతించబడిన అభివృద్ధి లే-అవుటుగా భావించబడవలెను.

(9) ప్లాటు యొక్క యజమాని ఈ క్రింది వాటి కొరకు బాధ్యత వహించవలెను, అవేవనగా:-

(ఎ) వర్తించదగు వినియమములననుసరించి ప్లాటు లేదా భూమి లోపల అన్ని ఆవశ్యకమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు మరియు అభివృద్ధి అనుమతులను పొందుట కొరకు బాధ్యత వహించవలసి వుండుట;

(బి) తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటు యొక్క అభివృద్ధి కొరకు ఆవశ్యకమైన అన్ని అనుమతులు మరియు ఆక్షేపణలు లేని ధృవపత్రమును పొందుటకు;

(సి) తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాట్లలో ఏదేని నిర్మాణపు కార్యకలాపాలను ప్రారంభించుటకు ముందు అభివృద్ధి అనుమతి మంజూరు కొరకైన నియమములను అనుసరించి అవసరమైనట్టి అన్ని ఫీజులు మరియు ఛార్జీలను చెల్లించుటకు.

58.(1) విహితపరచబడునట్టి కాలావధిపాటు తుది భూసమీకరణ పథకము కొరకైన అనుమతి శాసనమాన్యతను కలిగి ఉండును. తిరిగి ఏర్పాటు చేసిన పథకము యొక్క అమలు.

(2) తుది భూసమీకరణ పథకము కొరకైన రోడ్లు మరియు ప్లాట్ల యొక్క హద్దుల ఏర్పాటు తుది మంజూరు అయిన వెనువెంటనే ప్రారంభించబడి విహితపరచబడు నట్టి కాలావధిలోపల పూర్తిచేయవలెను.

(3) విహితపరచబడిన కాలావధిలోపు, తుది భూసమీకరణ పథకము ప్రకారము రోడ్లు రూపొందించిన పిమ్మట భూ యజమానులకు తిరిగి ఏర్పాటుచేసిన ప్లాట్లను భూసమీకరణ సమర్ధ ప్రాధికారికి అందజేయవలెను.

(4) విహితపరచబడిన కాలావధి లోపు క్రమపద్ధతిలో మిగిలిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయవలెను.

(5) విహితపరచబడిన కాలావధి లోపు పనులు పూర్తి కాని యెడల, విహితపరచబడు గరిష్ఠ కాలవధి కొరకు ప్రాధికార సంస్థ ద్వారా తుది మంజూరీ మరియు అనుమతి తిరిగి అమలగునట్లు చూడవలెను.

59.(1) కమీషనరు, అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళికలతోపాటు పూర్తి అయిన పనుల వివరములను తగురీతిగా సమర్పిస్తూ, విహితపరచబడునట్టి కాలావధిలోపల తుది భూసమీకరణ పథకము పూర్తి అయినట్లు ఒక ప్రకటన ప్రచురించవలెను. తిరిగి ఏర్పాటుచేసిన భూ సమీకరణ పథకమును పూర్తిచేయుట.

(2) కమీషనరు, భూమి మార్పు రికార్డులు లేదా భూసమీకరణ ధృవపత్రంతో పాటు తిరిగి ఏర్పాటుచేయబడిన తుది ప్లాట్లు/భూములు యొక్క తిరిగి కేటాయింపులు చేయబడిన వివరములను కూడా ప్రచురించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2)లోని వివరములను సరిచూచిన మీదట అసలు, తిరిగి ఏర్పాటుచేసిన భూసమీకరణ పథకపు లే-అవుటుతోపాటు పూర్తి అయినట్లు ధృవపత్రాన్ని జారీచేయవలెను.

మౌలిక సదుపాయముల నిర్వహణ.

60.(1) రోడ్లు, వీధిదీపాల ఏర్పాటు, వ్యర్థ పదార్థాల తొలగింపు, నిర్వహణ, మురుగు నీటి శుద్ధి ప్లాంటు, నీటి సరఫరా, పార్కులు మరియు ఆట స్థలములు మరియు ఇతర సదుపాయాలతో కూడిన ఉమ్మడి మౌలిక సదుపాయములు మరియు ఆయా సేవల నిమిత్తం బాధ్యత వహించే ఏజెన్సీలచే విధించబడు ఉపయోగం, వినియోగపు మరియు నిర్వహణ ఛార్జీల కొరకు తిరిగి ఏర్పాటుచేసిన ప్లాటు/భూమి యజమానులు చెల్లించవలసి ఉండును.

(2) ప్రాధికార సంస్థ, ఉమ్మడి మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యములను సొంతంగా నిర్వహించడం గాని ప్రాధికారం పొందిన స్థానిక ప్రాధికార సంస్థ లేదా నివాసిత సంక్షేమ సంఘం అవసరమైనట్టి నిర్వహణ ఛార్జీలను తగురీతిగా వసూలు చేస్తూ నిర్వహించ వచ్చును.

## అధ్యాయము - 10

## పట్టణ ప్రణాళిక పథకము లు

పట్టణ ప్రణాళిక పథకము.

61.(1) ఈ చట్టపు లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థ, రాజధాని ప్రాంతం లేదా అందలి ఏదేని భాగమునకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పట్టణ ప్రణాళిక పథకములను, 38వ పరిచ్ఛేదము క్రింద అభివృద్ధి ప్రణాళిక ఏవేని ఉన్న యెడల ప్రతిపాదనలను పరిగణనలోనికి తీసుకుంటూ చేయవచ్చును.

(2) ఈ క్రింది ఏదేని భూమి విషయంలో, పట్టణ ప్రణాళిక పథకము ఈ చట్టపు నిబంధనలననుసరించి ఉండవచ్చును, అదేదనగా:-

(ఎ) అభివృద్ధి జరుగుతున్న భూమి;

(బి) నివాస యోగ్యమైన లేదా వాణిజ్య లేదా పారిశ్రామిక లేదా భవనముల నిర్మాణమునుల కొరకు ఉపయోగించదగు భూమి; లేదా

(సి) ఇదివరకే నిర్మాణం జరిగి ఉన్న భూమి.

విశదీకరణ:- ఈ ఉప-పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తం "భవన నిర్మాణ ప్రయోజనముల కొరకు ఉపయోగించదగు భూమి" అను పదబంధమునందు ఖాళీ ప్రదేశములు, రోడ్లు, వీధులు, పార్కులు, ఆహ్లాద లేదా వినోదపు ప్రదేశములు, వాహనములు నిలుపు స్థలములు లేదా భవన నిర్మాణ పని స్వభావంతో ఉన్న దైనప్పటికిని లేదా అట్టిది కానప్పటికిని పట్టణ ప్రణాళిక పథకమునకు అనుషంగికముగా ఉన్న భూమిపైన లేదా లోపల ఏదేని పనిని నిర్వహించేందుకు ఉపయోగించబడు ఏదేని భూమి చేరియుండును.

(3) పట్టణ ప్రణాళిక పథకములో వివిధ ప్రయోజనముల కొరకు భూమి ప్రత్యేకింపు మరియు కేటాయింపు 53(1) పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచబడినట్లు మంజూరైన అభివృద్ధి ప్రణాళికలననుసరించి ఉండవలెను:-

పథకమును చేయుటకైన ఉద్దేశ్యము యొక్క ప్రఖ్యానము.

62.(1) ఏదేని ప్రాంతమునకు సంబంధించి ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని పట్టణ ప్రణాళికను తయారు చేయుటకు ముందుగా ప్రాధికార సంస్థ, అట్టి ప్రాంతం విషయంలో అట్టి పథకమును తయారు చేయుటకు గల తన ఉద్దేశమును తీర్మానము ద్వారా ప్రకటన చేయవచ్చును.

(2) (ఇందు ఇటు పిమ్మట పథకమును తయారు చేయుటకు గల ఉద్దేశపు ప్రకటనగా నిర్దేశించబడిన) అట్టి ప్రకటన తేదీ నుండి పదిహేను దినముల లోపల, ప్రాధికార సంస్థ దానిని విహిత రీతిలో ప్రచురించవలెను.

(3) ఆ ప్రణాళిక ప్రతినొకదానిని ప్రాధికార సంస్థ కార్యాలయం వద్ద బహిరంగంగా కార్యాలయ పనివేళల యందు ప్రజల తనిఖీ నిమిత్తం ఏర్పాటుచేయవలెను.

(4) ప్రాధికార సంస్థచే పట్టణ ప్రణాళిక పథకం తయారు చేయుటకు గల ఉద్దేశము యొక్క ప్రకటన చేయబడిన పిదప, అట్టి పథకములో తప్పనిసరిగా పాల్గొనుట భూమి యజనమానులందరి కర్తవ్యమై ఉండును.

ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకము చేయుట మరియు ప్రచురణ.

63. 62వ పరిచ్ఛేదము క్రింద పథకమును తయారుచేయు ఉద్దేశము యొక్క రూఢి ప్రకటన తేదీ నుండి ఆరు నెలల లోపల, ప్రాధికార సంస్థ, అట్టి ప్రకటనకు సంబంధించిన ప్రాంతమునకు ముసాయిదా పట్టణ ప్రణాళికను తయారుచేసి పథకపు నిబంధనలను నెరవేర్చుటకు ముసాయిదా వినియమములతోను, పథకంలో చేర్చబడిన భూమి యజమానుల నుండి ఆక్షేపణలు మరియు సూచనలను కోరుతూ ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకం ప్రచురణ తేదీ నుండి ముప్పై దినముల లోపల ప్రాధికార సంస్థకు అందునట్లు అధిసూచనను ప్రచురించవలెను.

*ముసాయిదా పథకమునకు గల ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనవలసి ఉండుట.*

64. ఎవరేని వ్యక్తి అట్టి పథకము వలన వ్యధితుడైన యెడల, సదరు పథకమునకు సంబంధించిన ఏవేని ఆక్షేపణలను వ్రాతపూర్వకంగా ప్రాధికార సంస్థకు తెలియజేసిన యెడల, అట్టి ఆక్షేపణలను ప్రాధికార సంస్థ పరిశీలించవలెను. ప్రాధికార సంస్థ ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకమును ప్రభుత్వమునకు సమర్పించుటకు ముందు ఎప్పుడైనను తాను అవసరమని భావించునట్టి విధంగా సదరు పథకమును మార్పుచేయవచ్చును.

*ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకమును మంజూరుచేయుటకు ప్రభుత్వము యొక్క అధికారము.*

65.(1) విహితపరచబడునట్టి రీతిలో ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకమును ప్రచురించిన తేదీ నుండి అరవై దినములలోపల ప్రాధికార సంస్థ దానికి తెలియజేయ బడినట్టి ఆక్షేపణలతోపాటు 64వ పరిచ్ఛేదము క్రింద అందచేయబడిన ఏవేని మార్పులతో, మంజూరు కొరకు ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(2) ప్రభుత్వం అట్టి పథకమును మంజూరు చేసిన యెడల, తాను ఉచితమని భావించునట్టి రీతిలో, ఆ పథకం తనకు అందిన తేదీ నుండి ముప్పై దినముల లోపల తాను ఉచితమని భావించునట్టి షరతులతో అధిసూచన ద్వారా ఉచితమని భావించునట్టి మార్పులతోను లేదా అట్టి మార్పులు లేకుండాను మంజూరుచేయవచ్చును లేదా దానిని మంజూరు చేయుటకు నిరాకరించవచ్చును.

(3) అట్టి పథకమును ప్రభుత్వం మంజూరు చేసినట్లయిన యెడల, అది ఏ స్థలములో, ఏ సమయములో ముసాయిదా పథకం ప్రజల తనిఖీ కొరకు బహిరంగ పరచడం జరుగునో అధిసూచన ద్వారా ప్రచురించవలెను.

*ప్రాధికార సంస్థ యందు భూమిని నిహితముచేయుట*

66.(1) (ఇందు ఇటు పిమ్మట 'మంజూరైన ముసాయిదా పథకము'గా పేర్కొనబడు) 65వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రభుత్వంచే మంజూరుచేయబడిన ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకం 44వ పరిచ్ఛేదపు ఖండములు (3), (5), (6), (7) మరియు (8)లోని ప్రయోజనముల కొరకు ప్రాధికార సంస్థ కోరునట్టి భూములన్నిటిని ఋణాధిభారములు లేకుండా ప్రాధికార సంస్థలో సంపూర్ణముగా నిహితం కావలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఉన్నదేదియు, ఆ ఉప-పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థలో భూమిని నిహితంచేయు యజమాని యొక్క ఎట్టి హక్కును ప్రభావితం చేయబోదు.

(3) 85వ మరియు 86వ పరిచ్ఛేదముల యొక్క నిబంధనలు 'మంజూరైన ముసాయిదా పథకం' ప్రారంభ పథకమైన ఎట్లో అట్లే 'మంజూరైన ముసాయిదా పథకమునకు' అవసరమైన మార్పులతో వర్తించవలెను.

67.(1) ముసాయిదా పథకానికి ప్రభుత్వ మంజూరు అధిసూచించబడిన తేదీ నుండి ముప్పై రోజుల లోపల, ప్రభుత్వం అట్టి పథకము ప్రయోజనం కొరకు విహితపరచబడినట్టి అర్హతలు కలిగిన ప్రణాళికాధికారిని నియమించవలెను. మరియు అవసరమని భావించునంత మంది అధికారులను సిబ్బందిని ఆయనకు సమకూర్చవలెను, ఆయన కర్తవ్యములు ఈ క్రింద నిబంధించబడినట్లు ఉండవలెను: ప్రణాళికాధికారి నియామకము.

అయితే, ప్రభుత్వం, ప్రాధికార సంస్థచే చేయబడిన అభ్యర్థన మేరకు 61వ పరిచ్ఛేదము క్రింద ముసాయిదా పట్టణ ప్రణాళిక పథకంను ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజుల లోపల ఒక ప్రణాళికాధికారిని నియమించవలెను.

(2) ప్రభుత్వం ఏ సమయంలోనైనను, తాను యుక్తమని భావించినట్లయితే, అసమర్థత లేదా దుష్ప్రవర్తన లేదా ఏదేని ఇతర సబబైన మరియు తగిన కారణములపై ఈ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ప్రణాళికాధికారిని తొలగించవచ్చును మరియు వెంటనే అతని స్థానములో మరొక వ్యక్తిని నియమించవలెను. ప్రణాళికాధికారి తొలగింపు తేదీకి అవ్యవహిత పూర్వము అతని సమక్షంలో పెండింగులో ఉన్న ఏదేని ప్రొసీడింగును, అతని స్థానములో నియమించబడిన కొత్త ప్రణాళికాధికారి కొనసాగించి, పరిష్కరించవలెను:

అయితే, ఏ ప్రణాళికాధికారినీ, ఈ పరిచ్ఛేదము క్రింద విచారణ చేసి తర్వాత ఆయనపై గల ఆరోపణలను అతనికి తెలియజేసినమీదట, ఆ ఆరోపణలకు సంబంధించి ఆ వ్యక్తికి ఆకర్ణించబడుటకు సబబైన అవకాశం ఈయబడిననే తప్ప, తొలగించరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు లోబడి, ఏదేని పథకం ప్రయోజనం నిమిత్తం ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ప్రణాళికాధికారి 82వ పరిచ్ఛేదము క్రింద చివరి పట్టణ ప్రణాళిక పథకం, మంజూరు అయిన తేదీ నుండి తన పదవి నుండి విరమించవలెను.

68. ప్రణాళికాధికారి నియమించబడిన తేదీ నుండి ఆరు నెలల కాలావధి లోపల, విహితపరచబడిన ప్రక్రియను అతను అనుసరించిన తర్వాత, "మంజూరైన ముసాయిదా పథకాన్ని" ప్రాథమిక పథకము మరియు తుది పథకముగా ఉప-విభజన చేయవలెను: ప్రణాళికాధికారి కర్తవ్యములు.

అయితే, ప్రభుత్వం ఆయాసమయములందు, వ్రాత పూర్వకమైన ఉత్తర్వు ద్వారా సదరు కాలావధిని ఉత్తర్వులో నిర్దిష్టపరచినట్లుగా అట్టి తదుపరి కాలావధికి లేదా కాలావధులకు పొడిగించవచ్చును మరియు కాలావధిని పొడిగిస్తూ చేసిన ఏదేని అట్టి ఉత్తర్వు గతకాలిక ప్రభావంతో ఉండవలెను.

69.(1) ప్రారంభిక పథకంలో, ప్రణాళికాధికారి ఈ క్రింది విధంగా చేయవలెను,- ప్రారంభిక మరియు తుది పథకము యొక్క అంశములు.

(ఎ) ఈ పథకం ద్వారా ప్రభావితులైన వ్యక్తులకు విహితపరచబడిన రీతిలో, విహితపరచబడిన నమూనా పత్రంలో నోటీసు ఇచ్చిన తర్వాత, ఏదేని సార్వజనీక ప్రయోజనం కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనం కొరకు కేటాయించబడిన లేదా రిజర్వు చేయబడిన ప్రాంతాలను మరియు తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటు/భూమిని నిర్వచించి హద్దులు నిర్ణయించడం;

(బి) పైన పేర్కొన్న విధంగా నోటీసు ఇచ్చిన తర్వాత, ఉమ్మడి యాజమాన్యం లోని వ్యక్తులకు కేటాయించవలసిన తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటు/భూమి విషయంలో అట్టి వ్యక్తుల వాటాలను నిర్ణయించడం;

(సి) ఈ చట్టపు నిబంధనల ప్రకారం అసలు ప్లాటులోని ఏదేని హక్కును తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటుకు పూర్తిగా లేదా పాక్షికంగా బదిలీచేయుటకు నిబంధించవలెను లేదా అసలు ప్లాటులోని ఏదేని హక్కును బదిలీచేయుటకు నిబంధించ వలెను;

(డి) పథకంలో సమకూర్చబడిన పనుల కాలావధిని నిర్ధారించి ప్రాధికార సంస్థచే పూర్తి చేయబడవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనల ప్రకారం ప్రణాళికాధికారి తయారు చేసిన ప్రారంభిక పథకాన్ని మంజూరు నిమిత్తం ప్రభుత్వమునకు సమర్పించవలెను మరియు అటు తర్వాత తుది పథకమును తయారుచేసి ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(3) తుది పథకములో, ప్రణాళికాధికారి ఈ క్రింది విధముగా చేయవలెను,-

(ఎ) 95వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి) యొక్క నిబంధనల ప్రకారం పథకంలో చేర్చబడిన ప్లాట్ల యొక్క విలువల మొత్తం మరియు అసలు ప్లాట్ల యొక్క విలువల మధ్యగల వ్యత్యాసాన్ని నిర్ధారించడం;

(బి) ప్రజా ప్రయోజనం కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనముల కొరకు ఉపయోగించబడిన, కేటాయించబడిన లేదా రిజర్వు చేయబడిన ప్రాంతములు పథకం యొక్క ప్రాంతములోని యాజమానులు లేదా నివాసితులకు పూర్తిగా లేదా పాక్షికముగా లాభసాటి అయినవా, కావా అని నిర్ధారించడం;

(సి) ప్రజా ప్రయోజనం కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనము కొరకు ఉపయోగించబడిన లేదా కేటాయించబడిన లేదా రిజర్వు చేయబడిన ప్రతి ప్లాటు పైన ప్రాంతం లోపల గల యజమానులు లేదా నివాసితులకు పాక్షికముగా మరియు సార్వజనీకమునకు పాక్షికముగా లాభసాటి అయిన దానిని నష్టపరిహారంగా చెల్లించదగు మొత్తము భాగమును అంచనావేయడం, ఆ అంచనాను పథకము వ్యయములలో చేర్చవలెను;

(డి) 97వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రజా ప్రయోజనం కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనము కొరకు ఉపయోగించబడిన లేదా కేటాయించబడిన లేదా రిజర్వు చేయబడిన ప్రతి ప్లాటు పైనప్రాంతం లోపల గల యజమానులు లేదా నివాసితులకు పాక్షికముగా మరియు సార్వజనీకమునకు లాభసాటి అయిన దానిని విధించదగియుండు అంశదాయమును లెక్కకట్టవలెను;

(ఇ) 96వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ప్రకారం పథకములో చేర్చబడిన ప్రతి ప్లాటు విషయములో చేకూరు పెంపుదలను లెక్కకట్టవలెను;

(ఎఫ్) 97వపరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అట్టి ప్లాటు విషయంలో చేకూరుటకు అంచనా వేయబడిన పెంపుదలపై తుది పథకములోని ప్రతి ప్లాటుపైన విధించదగియుండు అంశదాయము యొక్క దామాషాను లెక్కకట్టడం;

(జి) తుది పథకములో చేర్చబడిన ప్రతిప్లాటుపైన విధించదగియుండు అంశదాయమును లెక్కకట్టడం;

(హెచ్) 97వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలననుసరించి ఒక వ్యక్తి నుండి విధించదగియుండు అంశదాయము నుండి తగ్గించవలసిన లేదా సందర్భానుసారం అంశదాయమునకు చేర్చవలసిన మొత్తమును నిర్ధారించడం;

(ఐ) 100వ పరిచ్ఛేదపు నిబంధల ప్రకారం విహితపరచబడిన రీతిలో మరియు విహితపరచబడిన నమూనా పత్రములో అతనిచే నోటీసు ఇవ్వబడిన తర్వాత, అతని సమక్షంలో చేయబడు క్లెయిములు, పట్టణ ప్రణాళికా పథకమును చేయడం ద్వారా ఏదేని ఆస్తి యొక్క యాజమానికి లేదా హానికరమునకు గురైన హక్కుకు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని నిర్ధేశించి అంచనావేయడం;

(జె) ముసాయిదా పథకం ప్రకారం ప్రారంభిక మరియు తుది పథకములో విహితపరచబడిన నమూనా పత్రములో వ్రాయడం:

అయితే, ప్రణాళికాధికారి "మంజూరైన ముసాయిదా పథకము" నుండి మార్పుచేయవచ్చును, అయితే అట్టి మార్పు గణనీయమైనదైన యెడల, ప్రభుత్వ పూర్వానుమతితో తప్ప మరియు ప్రాధికార సంస్థనూ, ఆక్షేపణలు చేయు ఎవరేని యజమానులనూ విచారణ చేసిన పిమ్మట తప్ప, అట్టి ఎటువంటి మార్పును చేయరాదు:

విశదీకరణ:-

(i) ఈ వినాయింపు నిమిత్తం "గణనీయమైన మార్పు" అనగా ప్రణాళికాధికారిచే రూపకల్పన చేయబడిన ప్రారంభిక పథకములో చేర్చిన ప్రజా ప్రయోజనముల కొరకు కొత్త పనులు లేదా అదనపు స్థలముల కేటాయింపు నిబంధనల కారణంగా, 95వ పరిచ్ఛేదములో వివరించినట్లు పథకము యొక్క వ్యయాలలో పదిశాతం పెరుగుదల చేయుటకు ప్రణాళికాధికారి అంచనా వేసిన మార్పు అని అర్థము;

(ii) ప్రణాళికాధికారిచే చేయబడిన మార్పు గణనీయమైనది అయినను, కాకున్నను దాని విషయంలో ప్రణాళికాధికారి మరియు ప్రాధికార సంస్థ మధ్య అభిప్రాయంలో ఏదేని తేడా వచ్చినచో, ఆ విషయాన్ని ప్రాధికార సంస్థ ద్వారా ప్రభుత్వమునకు సమర్పించవలెను, దానిపై ప్రభుత్వం యొక్క నిర్ణయం అంతిమమైనదై ఉండును.

ప్రణాళికాధికారి యొక్క కొన్ని నిర్ణయములు అంతిమమై ఉండుట.

70. 69వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని (సి), (డి), (ఇ), (ఎఫ్), (జి) మరియు (ఐ) ఖండములలో ఉత్పన్నమైన విషయంలో మినహా, ప్రణాళికాధికారి యొక్క ప్రతి నిర్ణయము అంతిమమై ఉండవలెను మరియు అందరి వ్యక్తులపైన బద్ధమై ఉండవలెను.

అపీలు.

71. 69వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని (సి), (డి), (ఇ), (ఎఫ్), (జి) మరియు (ఐ) ఖండముల క్రింద ప్రణాళికాధికారి యొక్క ఏదేని నిర్ణయమును విహితపరచబడిన నమూనా పత్రంలో సంబంధిత వ్యక్తికి తెలియజేయవలెను మరియు అట్టి నిర్ణయంపై వ్యధితుడైన ఎవరేని వ్యక్తి అట్టి నిర్ణయము తెలియజేయబడిన తేదీ నుండి పదిహేను రోజుల లోపల 72వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటైన అపీలు బోర్డుకు అపీలును దాఖలు చేయవచ్చును.

అపీలు బోర్డు ఏర్పాటు.

72.(1) ప్రభుత్వము 71వ పరిచ్ఛేదము క్రింద అపీళ్లను విచారించి, నిర్ణయించుట కొరకు ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురితమైన ఉత్తర్వు ద్వారా ఆయాసమయములందు, అపీలు బోర్డును ఏర్పాటు చేయవలెను.

(2) అపీలు బోర్డులో ముగ్గురు సభ్యులు ఉండవలెను. వారిలో ఒకరు అధ్యక్షుడుగా ఉండవలెను మరియు మిగతా ఇద్దరు న్యాయ నిర్ధారకులుగా విహితపరచబడునట్టి అర్హతలను మరియు అనుభవమును కలిగి ఉండవలెను.

(3) అధ్యక్షుడైన వ్యక్తి జిల్లా జడ్జి లేదా సిటీ సివిలు కోర్టు జడ్జిగా ఉన్న లేక ఉండియుండిన వ్యక్తి అయి వుండవలెను.

(4) అపీలు బోర్డు యొక్క అధ్యక్షుని నియామక నిబంధనలు మరియు సేవా షరతులు విహితపరచబడునట్లు ఉండవలెను.

(5) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన అపీలు బోర్డు 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అపీలు తన యొక్క నిర్ణయ ప్రతిని ప్రణాళికాధికారికి పంపిన వెంటనే రద్దు చేయబడును.

(6) ప్రభుత్వము, తాను యుక్తమని భావించినట్లయితే, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ఎవరేని న్యాయ నిర్ధారకుని అసమర్థత లేదా దుష్ప్రవర్తన లేదా ఏదేని ఇతర సబబైన లేదా తగిన కారణంపై తొలగించవచ్చును.

(7) ఎవరేని న్యాయ నిర్ధారకుడు తొలగించబడిన లేదా మరణించిన లేదా వ్యవహరించుటకు నిరాకరించిన లేదా అశ్రద్ధ వహించిన లేదా వ్యవహరించుటకు అసమర్థుడైన యెడల, అట్టి న్యాయనిర్ధారకుని నియమించిన ప్రాధికార సంస్థ వెంటనే అతని పదవిలో అర్హుడైన, తగిన వ్యక్తిని నియమించవలెను.

ప్రణాళికాధికారి సలహా హోదాలో బోర్డుకు సహాయపడుట.

73.(1) అపీలు బోర్డు సమక్షంలోని ప్రొసీడింగులలో ప్రణాళికాధికారి హాజరుకావలెను.

(2) ప్రణాళికాధికారి అట్టి ప్రొసీడింగులలో సాక్ష్యమును ఇవ్వవలసిన అవసరం లేదు, అయితే అధ్యక్షుడు అతనిని సలహాదారు హోదాలో బోర్డుకు సహాయపడవలసిందిగా కోరవచ్చును.

బోర్డు సమావేశమగు స్థలము.

74. అపీలు బోర్డు దాని సమక్షంలో ఉన్న ఏదేని విషయమును పరిశీలించి, నిర్ణయము తీసుకొనుటకు దాని ప్రధాన కార్యస్థానములోగాని, లేదా దాని అధ్యక్షుడు తనకు సౌలభ్యమని భావించునట్టి తన యొక్క అధికారిత పరిధిలోని స్థానిక పరిధులలోపల ఏదేని ఇతర ప్రదేశములోగాని సమావేశము కావచ్చును.

న్యాయపరమైన అంశములు మరియు ఇతర అంశములపై నిర్ణయము.

75. న్యాయపరమైన అంశములపై మరియు ప్రక్రియాపరమైన అంశములు అధ్యక్షునిచే నిర్ణయించబడవలెను, అన్ని ఇతర అంశములు అధ్యక్షుడు మరియు ఇద్దరు న్యాయ నిర్ధారకులచే లేదా వారిలో మెజారిటీచే నిర్ణయించబడవలెను.

విషయమును అంతిమంగా నిర్ణయించుటకు బోర్డుకు గల అధికారాలు.

76.(1) తాము యుక్తమని భావించునట్టి విచారణ జరిపిన తర్వాత, అపీలు బోర్డు ప్రణాళికాధికారిని తన ప్రతిపాదనలను పునః పరిశీలించవలసిందిగా ఆదేశించడం గాని లేదా ప్రణాళికాధికారి ప్రతిపాదనలను అంగీకరించడం, పరివర్తనం చేయడం, మార్పు చేయడం లేదా తిరస్కరించడం చేయవచ్చును.

(2) అపీలు బోర్డు యొక్క ప్రతి నిర్ణయము అంతిమమైనదై ఉండవలెను మరియు అందరి వ్యక్తులపై బద్ధమై ఉండవలెను.

బోర్డు న్యాయస్థానము కాదు.

77. ఈ చట్టములో ఉన్నదేదియు అపీలు బోర్డు ఏర్పాటును న్యాయస్థానముగా భావించరాదు.

పథకం వ్యయములకు చేర్చవలసిన న్యాయ నిర్ధారకుల ప్రతిఫలము మరియు ఆనుషంగికమైన ఖర్చుల చెల్లింపు.

78.(1) న్యాయ నిర్ధారకులు జీతములు తీసుకొంటున్న ప్రభుత్వ అధికారులు అయితే తప్ప, ప్రభుత్వము ఆయాసమయములందు నిర్ణయించునట్టి నెలసరి జీతం రూపంలో లేదా ఫీజు రూపంలో లేదా పాక్షికంగా జీతం రూపంలో మరియు పాక్షికంగా ఫీజు రూపంలో అట్టి ప్రతిఫలమును పొందుటకు అర్హులై ఉందురు.

(2) అపీలు బోర్డు యొక్క అధ్యక్షుని, జీతము పొందుతున్న ప్రభుత్వ అధికారి అయిన న్యాయ నిర్ధారకుని జీతము మరియు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చెల్లించదగు ఏదేని ప్రతిఫలము మరియు అపీలు బోర్డు నిర్వహణకు అయ్యే ఆనుషంగికమైన ఖర్చులు, ప్రభుత్వము ఇతర విధముగా నిర్ణయించిననే తప్ప, ప్రాధికార సంస్థ యొక్క నిధుల నుండి భరించవలెను మరియు పథకము వ్యయములకు చేర్చవలెను.

కొన్ని విషయాలలో ప్రణాళికాధికారి నిర్ణయము అంతిమమై ఉండుట మరియు అపీలులో నిర్ణయము దృష్ట్యా పథకం మార్పు.

79.(1) 69వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (3) లోని (సి), (డి), (ఇ), (ఎఫ్), (జి) మరియు (ఐ) ఖండముల నుండి ఉత్పన్నమైన విషయమునకు సంబంధించి, 71వ పరిచ్ఛేదము క్రింద ఎటువంటి అపీలును దాఖలు చేయనపుడు, ప్రణాళికాధికారి నిర్ణయము అంతిమమై ఉండవలెను మరియు అది కక్షిదారులందరిపైన బద్ధమై ఉండవలెను.

(2) అపీలు బోర్డు అపీలులో తన యొక్క నిర్ణయ ప్రతిని ప్రణాళికాధికారికి పంపవలెను, ఆయన అవసరమైనట్లయితే, అట్టి నిర్ణయమునను సరించి పథకములో ఏదేని మార్పును చేయవలెను మరియు 70వ పరిచ్ఛేదము క్రింద తన యొక్క నిర్ణయపు ప్రతితోపాటు అపీలులో అపీలు బోర్డు యొక్క నిర్ణయ ప్రతిని చేర్చుచూ తుది పథకమును మంజూరు కొరకు ప్రభుత్వమునకు పంపవలెను.

మంజూరైన ముసాయిదా పథకమును ప్రత్యేక విభాగములుగా విభజించుటకు అధికారము.

80.(1) 67వ పరిచ్ఛేదము క్రింద ప్రణాళికాధికారి నియమించబడిన తర్వాత, "మంజూరైన ముసాయిదా పథకము"ను వేర్వేరు విభాగములుగా విభజించవలసినదిగాను మరియు అట్టి విభాగము మంజూరైన ఒక ప్రత్యేక ముసాయిదా పథకము అయిన ఎట్లో, అట్లే ప్రతి విభాగమును వేరుగా వ్యవహరించవలసినదిగా ప్రాధికార సంస్థ ఆయనకు దరఖాస్తు చేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు అందిన మీదట, ప్రణాళికాధికారి తాను యుక్తమని భావించునట్టి విచారణను చేసిన తర్వాత, "మంజూరైన ముసాయిదా పథకము"ను రెండు విభాగాలుగా విభజించవచ్చును.

(3) అట్టి ప్రతి విభాగమునకు అది ప్రత్యేక "మంజూరైన పథకం" అయిన ఎట్లో అట్లే ఈ చట్టము యొక్క నిబంధనలు మరియు దానిక్రింద చేసిన నియమములు, వర్తించవలెను.

ప్రభుత్వమునకు ప్రారంభిక పథకమును మరియు తుది పథకమును సమర్పించుట.

81. ప్రణాళికాధికారి 70వ పరిచ్ఛేదము క్రింద తన యొక్క నిర్ణయపు ప్రతితోపాటు 69వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రభుత్వమునకు తుది పథకమును పంపుటకు ముందుగా, ప్రారంభిక పథకమును మంజూరు నిమిత్తం ప్రభుత్వమునకు సమర్పించవలెను.

పథకము మంజూరు చేయుటకు లేదా మంజూరు నిరాకరించుటకు మంజూరు అమలుకు ప్రభుత్వ మునకు గల అధికారము.

82.(1) ప్రాథమిక పథకము లేదా సందర్భానుసారం తుది పథకము అందిన మీదట, ప్రభుత్వము,-

(ఎ) ప్రారంభిక పథకము విషయములో, అది అందిన తేదీ నుండి ముప్పై రోజుల కాలావధి లోపల; మరియు

(బి) తుది పథకము విషయములో, అది అందిన అరవైరోజుల కాలావధి లోపల,

అధిసూచన ద్వారా ప్రారంభిక పథకమును లేదా తుది పథకమును మంజూరు చేయవచ్చును లేదా మంజూరు చేయుటకు నిరాకరించవచ్చును, అయితే ఏదేని అట్టి పథకమును మంజూరు చేయుటలో ప్రభుత్వము పథకములోని ఏదేని పొరపాటును నియమ విరుద్ధమును లేదా క్రమరహితమును దిద్దుబాటు చేయు నిమిత్తం తన అభిప్రాయంలో అవసరమగునట్టి మార్పులను చేయవచ్చును.

(2) ప్రభుత్వము ప్రారంభిక పథకమును లేదా తుది పథకమును మంజూరు చేయునపుడు, అది అధిసూచనలో,-

(ఎ) ప్రజలచే తనిఖీ కొరకు పథకమును ఉంచవలసిన ప్రదేశము; మరియు

(బి) పథకము ద్వారా ఏర్పడిన అన్ని చెల్లింపు బాధ్యతలు అమలు లోనికి వచ్చు తేదీని;

అది తెలియజేయవలెను:

అయితే, ప్రభుత్వము ఆయాసమయములందు అట్టి తేదీని, అధిసూచన ద్వారా తాను యుక్తమని భావించునట్టి కాలావధి వరకు ఒకే పర్యాయం ముప్పై రోజులకు మించకుండా పొడిగించవచ్చును.

(3) అట్టి అధిసూచనలో నిర్ణయించిన తేదీన మరియు ఆ తేదీ తర్వాత, తుది పథకము, ఈ చట్టములో శాసనము చేసిన ఎట్లో అట్లు అమలులోకి వచ్చును.

పథకమును ఉపసంహరించుట.

83.(1) ప్రణాళికాధికారిచే ప్రభుత్వమునకు ప్రారంభిక పథకము పంపబడుటకు ముందు ఎప్పుడైననూ ప్రాధికార సంస్థచే ప్రణాళికాధికారికి ఒక నివేదన చేయబడినచో మరియు అట్టి పథకమును ఉపసంహరించవలయునని పథకం ప్రాంతంలోని మెజారిటీ భూయజమానులు నివేదించినచో, ప్రణాళికాధికారి పథకముతో ప్రమేయము గల వ్యక్తులందరి నుండి అట్టి నివేదనకు గల ఆక్షేపణలను ఆహ్వానించిన తర్వాత, ఆక్షేపణలు ఏవేని ఉన్నట్లయితే వాటితో పాటు అట్టి నివేదనను ప్రభుత్వమునకు పంపవలెను.

(2) ప్రభుత్వము తాను యుక్తమని భావించునట్టి విచారణ చేసిన తర్వాత, అట్లు చేయుట అవసరమని లేదా ఉపయుక్తమని తాను అభిప్రాయపడినచో, అధిసూచన ద్వారా ఆ పథకమును ఉపసంహరించవలయునని మరియు అట్టి ఉపసంహరణ జరిగిన మీదట ఎటువంటి తదుపరి చర్యలు తీసుకొనరాదని ఆదేశించవచ్చును.

ప్రారంభిక పథకము అమలు.

84. ప్రారంభిక పథకము అమలులోనికి వచ్చిన దినమున,-

(1) ప్రాధికార సంస్థచే అవసరమగు అన్ని భూములు, అట్టి పథకములో ఇతర విధముగా నిర్ణయించిననే తప్ప, ఎట్టి ఋణాధిభారములు లేకుండా ప్రాధికార సంస్థలో పూర్తిగా నిహితం చేయబడవలెను;

(2) తిరిగి కేటాయించబడిన ప్లాట్లు/భూమిగా తిరిగి ఏర్పాటు చేయబడిన అన్ని అసలు ప్లాట్లు/ భూమిలోని అన్ని హక్కులను నిర్ణయించవలెను మరియు తిరిగి కేటాయించబడిన ప్లాట్లు/భూమి, ప్రణాళికాధికారిచే పరిష్కరించబడిన హక్కులకు లోబడి ఉండును.

85. ప్రారంభిక పథకము అమలులోకి వచ్చిన తేదీన మరియు తర్వాత, ఈ ప్రారంభిక పథకము క్రింద ఆక్రమించుకొనుటకు హక్కులేని, ఏదేని భూమిని ఆక్రమించుకొనుటను కొనసాగించుచున్న ఎవరేని వ్యక్తి విహితపరచబడిన ప్రక్రియ ప్రకారం, ప్రాధికార సంస్థచే వెంటనే తొలగించవలెను. వెంటనే తొలగించుటకు ప్రాధికార సంస్థకు గల అధికారము.

86.(1) ప్రారంభిక పథకము అమలులోకి వచ్చిన తేదీన మరియు అటు పిమ్మట, ప్రాధికార సంస్థ, విహితపరచబడిన నోటీసును ఇచ్చిన పథకము యొక్క నిబంధనల ప్రకారం,- పథకమును అమలు చేయుటకు అధికారము.

(ఎ) పథకమును ఉల్లంఘించునట్లుగా ఉన్న లేదా నిర్మించుటలో లేదా దానిని అమలుచేయుటలో పథకము యొక్క ఏదేని నిబంధనను పాటించని, పథకములో చేర్చబడిన ప్రాంతములోని ఏదేని భవనమును లేదా ఇతర పనిని తొలగించడం, పడదోయడంలో మార్పుచేయడం;

(బి) పనిని నిర్వహించుటలో జాప్యం, పథకం యొక్క సామర్థ్య నిర్వహణకు భంగము కలుగునని ప్రాధికార సంస్థకు తోచినపుడు ఏమైనప్పటికీ ఈ పథకము క్రింద అమలు జరుపుటకు ఎవరేని వ్యక్తి యొక్క కర్తవ్యమైనట్టి ఏదేని పనిని నిర్వహించడం.

(2) ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద ప్రాధికార సంస్థకు బకాయిపడ్డ మొత్తములను వసూలు చేయుటకు నిబంధించు రీతిలో పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థచే ఖర్చు చేయబడిన ఏదేని వ్యయములను వ్యతిక్రమించిన వ్యక్తి నుండి లేదా ప్లాటు యొక్క యజమాని నుండి వసూలుచేయవలెను.

(3) పట్టణ ప్రణాళిక పథకమును ఏదేని భవన నిర్మాణము లేదా పని ఉల్లంఘించిననూ లేదా ఏదేని అట్టి భవన నిర్మాణము లేదా పని స్థాపన లేదా అమలు చేయుటలో పట్టణ ప్రణాళిక యొక్క ఏదేని నిబంధనను పాటించకపోయినను ఆ విషయంలో ఏదేని ప్రశ్న ఉత్పన్నమైన యెడల దానిని ప్రభుత్వమునకు నిర్దేశించవలెను మరియు ప్రభుత్వము యొక్క నిర్ణయము అంతిమమై ఉండును మరియు అది వ్యక్తులందరిపై బద్ధమై ఉండవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన తేదీకి ముందు ఆరంభించిన భవన నిర్మాణము లేదా పని విషయములో మరియు ఆ తేదీ వరకు అట్టి భవన నిర్మాణము లేదా పని ముందుకు సాగినంత వరకు గల విషయంలో మాత్రమే మినహా, ఈ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద ప్రాధికార సంస్థచే తీసుకొనబడిన చర్యల ఫలితంగా ఏదేని ధ్వంసము, నష్టము లేదా హానికరమునకు సంబంధించి నష్టపరిహారమును పొందుటకు ఏ వ్యక్తి హక్కు కలిగి ఉండదు:

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదము ద్వారా ప్రతిబంధకం కానట్టి నష్టపరిహారమునకు చేయు ఏదేని క్లెయిము, క్లెయిముదారు మరియు ప్రాధికార సంస్థ మధ్య చేసుకొన్న ఏదేని కరారు యొక్క షరతుకు లోబడి ఉండవలెను.

(5) కేంద్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వముచే చేపట్టబడిన ఏదేని నిర్వహణ నిర్మాణమునకు ఈ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు వర్తించవు.

పొరపాటు, నియమ విరుద్ధము లేదా క్రమరాహిత్య కారణంపై పథకమును మార్పు చేయుటకు అధికారము.

87.(1) ప్రారంభిక పథకము లేదా తుది పథకము అమలులోకి వచ్చిన తర్వాత, పొరపాటు, నియమ విరుద్ధము లేదా క్రమరాహిత్యము కారణంగా ఆ పథకము లోపభూయిష్ఠమైనదని ప్రాధికార సంస్థ భావించిన యెడల, పథకం యొక్క మార్పుకొరకు ప్రాధికార సంస్థ వ్రాతపూర్వకముగా ప్రభుత్వమునకు దరఖాస్తు చేసుకొనవచ్చును.

(2) అట్టి దరఖాస్తు అందిన మీదట లేదా ఇతర విధంగా, అవసరమగు మార్పు గణనీయంగా లేదని ప్రభుత్వం తలచిన యెడల, విహితపరచబడునట్టి రీతిలో ప్రభుత్వం అట్టి ముసాయిదా మార్పును ప్రచురించవలెను కాబట్టి తద్వారా బాధితుడైన ఎవరేని వ్యక్తి ముసాయిదా మార్పును ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజుల లోపల అట్టి మార్పు గురించి అతని యొక్క ఆక్షేపణలను వ్రాతపూర్వకముగా ప్రాధికార సంస్థ ద్వారా ప్రభుత్వమునకు తెలియజేయవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రచురించబడిన ముసాయిదా మార్పులో ఈ పథకములో చేయాలని ప్రతిపాదించిన ప్రతి మార్పును తెలియజేయవలెను మరియు ఏదేని అట్టి మార్పు 44వ పరిచ్ఛేదము యొక్క (1) నుండి (8) వరకు గల ఉప-పరిచ్ఛేదములలోని దేనిలోనైనా నిర్దిష్టపరచిన విషయానికి సంబంధించినదైన యెడల, విహితపరచబడునట్టి ఇతర విషయములు ముసాయిదా మార్పులో కూడ ఉండవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రచురించబడినట్లు అట్టి కార్యాలయములలో ప్రజల తనిఖీ నిమిత్తం ముసాయిదా మార్పును ఉంచవలెను.

(5) ఆక్షేపణలు అందిన తర్వాత, ప్రభుత్వము ప్రాధికార సంస్థను సంప్రదించిన తర్వాత మరియు తాను యుక్తమని భావించునట్టి విచారణను చేసిన తర్వాత, అధిసూచన ద్వారా,-

(ఎ) ప్రణాళికాధికారిని నియమించవచ్చును మరియు అందుమీదట ప్రభుత్వముచే మంజూరుచేయబడిన ముసాయిదా పథకము మాదిరిగానే ఈ అధ్యాయము యొక్క నిబంధనలు అవి సాధ్యమైనంత వరకు, అట్టి ముసాయిదా మార్పునకు వర్తించవలెను; లేదా

(బి) సవరింపు లేక సవరింపు లేకుండా మార్పును చేయవచ్చును; లేదా

(సి) మార్పు చేయుటకు నిరాకరించవచ్చును.

(6) సవరింపుతో లేదా సవరింపు లేకుండా మార్పును చేయుచూ అధిసూచన చేసిన తేదీ నుండి పథకములో అది పొందుపరచిన మాదిరిగానే అట్టి మార్పు అమలులోకి రావలెను.

ప్రజా ప్రయోజనము నిమిత్తము కేటాయించ బడిన భూమి కొరకు పట్టణ ప్రణాళిక పథకము నకు మార్పు.

88. తుది పట్టణ ప్రణాళికా పథకము అమలులోకి వచ్చిన తర్వాత ఎప్పుడైననూ 61వ పరిచ్ఛేదము యొక్క (ఎ) మరియు (సి) ఖండములలో దేని క్రిందనైనను అట్టి పథకములో కేటాయించబడిన ఏదేని భూమి ప్రయోజనమును సదరు ఉప-ఖండములలో దేనిలోనైనా నిర్దిష్టపరచిన ఏదేని ఇతర ప్రయోజనము కొరకు మార్పుచేయుట అవసరమని ప్రాధికార సంస్థ అభిప్రాయపడినచో, అట్టి మార్పు వినియమముల సవరణ మాదిరిగానే, 90వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన వినియమముల సవరణకు సంబంధించిన ప్రక్రియను అనుసరించిన తర్వాత ప్రాధికార సంస్థ అట్టి మార్పును చేయవచ్చును.

మరొక పథకము ద్వారా పట్టణ ప్రణాళిక పథకమును మార్పు చేయుట.

89. 87వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికినీ, పట్టణ ప్రణాళికా పథకమును ఎప్పుడైననూ ఈ పథకము యొక్క నిబంధనల ప్రకారం చేసి, ప్రచురించి మరియు మంజూరు చేసిన తదనంతర పథకము ద్వారా మార్పుచేయవచ్చును.

వినియమములకు సవరణ.

90.(1) తుది పట్టణ ప్రణాళిక అమలులోకి వచ్చిన తర్వాత, పట్టణ ప్రణాళిక పథకము నకు సంబంధించిన వినియమములను సవరణ చేయుట అవసరమని ఏదేని సమయములో ప్రాధికార సంస్థ అభిప్రాయపడినచో, విహితపరచబడిన రీతిలో తాను అవసరమైన ముసాయిదా సవరణను ప్రచురించవచ్చును మరియు ముసాయిదా సవరణను ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజుల లోపల సమర్పించవలసిందిగా ఎవరేని వ్యక్తి నుండి దానికి సంబంధించిన సూచనలను లేదా ఆక్షేపణలను ఆహ్వానించవచ్చును.

(2) అట్టి సవరణకు సంబంధించిన సూచనలు లేదా ఆక్షేపణలు అందినచో, ప్రాధికార సంస్థ అట్టి సూచనలు లేదా ఆక్షేపణలను పరిశీలించవలెను మరియు ఇటు తర్వాత పొందుపరచినట్లు ప్రభుత్వమునకు ముసాయిదా సవరణను సమర్పించే ముందు ఏ సమయములోనైనను, తాను యుక్తమని భావించునట్టి సవరణను మార్పుచేయవచ్చును.

(3) ప్రాధికార సంస్థ దానిని ప్రచురించిన తేదీ నుండి అరవై దినముల కాలావధి లోపల, సూచనలు లేదా ఆక్షేపణల తోపాటు ముసాయిదా సవరణను ప్రభుత్వమునకు సమర్పించవలెను మరియు అదేసమయములో దాని యొక్క మంజూరు కొరకు దరఖాస్తు చేయవలెను.

(4) ప్రభుత్వం అట్టి దరఖాస్తు అందిన తర్వాత మరియు తాను యుక్తమని భావించునట్టి విచారణ చేసిన తర్వాత, సమర్పించబడిన సవరణను తాను అవసరమని భావించినట్లు మార్పులతో లేదా మార్పులు లేకుండా మంజూరుచేయవచ్చును లేదా సవరణను మంజూరు చేయుటకు నిరాకరించవచ్చును.

(5) సవరణ ప్రభుత్వముచే మంజూరుచేయబడినచో, తుది పట్టణ ప్రణాళికను సవరణ ప్రకారం మార్పు చేసినట్లుగా భావించబడవలెను.

పథకం మార్పుచేసినప్పుడు నష్టపరిహారం

91. పథకము అమలులోకి వచ్చిన తేదీ తర్వాత, అట్టి పథకము మార్పు చేయబడినచో మరియు అట్టి పథకమును పాటించు నిమిత్తం ఏదేని వ్యయం ఖర్చు చేసిన ఎవరేని వ్యక్తి, అట్టి పథకము మార్పు చేయబడిన కారణముగా అట్టి వ్యయం వలన ఫలితం లేకపోయినట్లయితే చేసిన వ్యయమునకు ప్రాధికార సంస్థచే నష్టపరిహారం పొందు హక్కును కలిగిఉండును.

మంజూరుకాకుండా ఉపసంహరించిన పథకము యొక్క వ్యయముల విభజన నిర్ణయం.

92. పట్టణ ప్రణాళికను ఉపసంహరిస్తున్న సందర్భములో, పథకము వ్యయములను ప్రాధికార సంస్థచే భరించబడవలెనని లేదా ప్రతి కేసులోను ప్రభుత్వము నిర్ణయించువట్టి దామాషాలో సంబంధిత యజమానులచే ప్రాధికార సంస్థకు చెల్లించబడవలెనని ప్రభుత్వం ఆదేశించవచ్చును.

గుర్తింపు పొందిన ఏజెంటు ద్వారా హాజరగుహక్కు.

93. ఏదేని ప్రొసీడింగులపై ప్రతి కక్షిదారు వ్యక్తిగతముగా గాని, తన యొక్క గుర్తింపు పొందిన ఏజెంటు ద్వారాగాని ప్రణాళికాధికారి సమక్షంలో లేదా అపీలు బోర్డు సమక్షములో హాజరగుటకు హక్కు కలిగి ఉండవలెను.

కొన్ని విషయములకు సంబంధించి సివిలు న్యాయస్థానములకు అధికారములు. 1908లోని 16వ కేంద్ర చట్టము.

94. ఈచట్టము ప్రయోజనము నిమిత్తం, 50వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ప్రాధికారి లేదా ప్రణాళికాధికారి లేదా అపీలు బోర్డు ఈ క్రింది విషయములకు సంబంధించి సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద దావాను విచారిస్తున్న సమయములో సివిలు న్యాయస్థానమునకు గల అధికారములనే వారు కలిగియుండవలెను, అవేవనగా,-

(ఎ) ఎవరేని వ్యక్తిని సమనుచేసి, తప్పనిసరిగా హాజరగునట్లు చేయుటకు మరియు ప్రమాణముపై అతనిని పరీక్షించుటకు;

(బి) ఏదేని దస్తావేజును ప్రకటించి మరియు దాఖలుపరచమని కోరుటకు;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యమును స్వీకరించుటకు;

(డి) సాక్షిని లేదా దస్తావేజులను పరీక్షించుటకు కమీషనులను జారీచేయుటకు.

ప్రణాళిక పథకము యొక్క వ్యయములు.

95.(1) ఈ చట్టపు 47వ పరిచ్ఛేదములో తెలియజేసిన ఆవశ్యకములకు అదనముగా, పట్టణ ప్రణాళికా పథకము యొక్క వ్యయములలో ఈ క్రిందివి చేరి ఉండవలెను, అవేవనగా,-

(ఎ) పథకము యొక్క ప్రాంతము లోపల గల భూ యజమానులకు లేదా నివాసితులకు ఏకైక లాభదాయకమైన ఏదేని ప్రజా ప్రయోజనముల కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనముల కొరకు రిజర్వు చేయబడిన లేదా నియోగించబడిన భూమికి నష్టపరిహారమును చెల్లించదగు అన్ని మొత్తములు;

(బి) పథకము యొక్క ప్రాంతము లోపల గల భూయజమానులకు లేదా నివాసితులకు పాక్షికముగా మరియు అట్టి రిజర్వేషను లేదా వినియోగము నుండి పథకము ప్రాంతము లోపలగల భూయజమానులు లేదా నివాసితులకు ప్రాప్తించిన, సంబంధించినది అవదగిన లాభం మాదిరిగా సార్వజనీకమునకు పాక్షికముగా, ఏదేని ప్రజాప్రయోజనము కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనము కొరకు రిజర్వు చేయబడిన లేదా వినియోగించబడిన భూమికి నష్టపరిహారమును చెల్లించదగు మొత్తములలోని అట్టి భాగము;

(సి) తుది పథకములో చేర్చబడిన ప్లాట్ల విలువ వెరశి మొత్తము కంటే మౌలిక ( అసలు ) ప్లాట్ల విలువ వెరశి మొత్తము అధికమైనపుడు, ఆ ప్లాట్లపై ఉన్న భవన నిర్మాణములు మరియు పనులన్నింటితోసహా పథకము ఉద్దేశము ప్రఖ్యానించు తేదీ నాటికి మార్కెటు విలువలపై అంచనా వేయబడిన ప్రతిప్లాటు యొక్క మొత్తము. ఇందులో సరిహద్దుల మార్పుల వలన జరుగు అభివృద్ధులు కానట్టి ప్రతిపాదించిన ఇతర అభివృద్ధులు చేరవు;

(డి) పథకము యొక్క ప్రయోజనము కొంత ఉన్నది ఉన్నట్లు అవసరమగునట్టి పథకము యొక్క ప్రాంతమునకు ఆనుకొని ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేయబడిన మౌలిక పదుపాయముల వ్యయము మొత్తంలో ఇరవైశాతం;

(2) తుది పథకములో చేర్చబడిన ప్లాట్ల విలువ వెరశి మొత్తం ఏదేని సందర్భములో మౌలిక (: అసలు ) ప్లాట్ల విలువల వెరశి మొత్తమును మించినచో, అట్టి ప్లాట్లలోని ప్రతిప్లాటును ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి)లో నిబంధించబడిన రీతిలో అంచనా వేయడమవుతున్నది, అట్టి పెరిగిన హైకమును ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్వచించబడినట్లు పథకము యొక్క వ్యయముల ద్వారా వచ్చినదాని నుండి తగ్గించవలెను

96. ఈ చట్ట ప్రయోజనము నిమిత్తము, ఇంక్రిమెంట్లు (పెరుగుదలలు) పథకము చేయు ఉద్దేశము ప్రఖ్యానించు తేదీ నాటికి ఉండే మొత్తముగా భావించవలెను. ప్రతిపాదించిన పథకము చేపట్టు తేదీ నాటికి అంచనా వేయబడి, తుది పథకములో చేర్చబడిన ప్లాట్ల మార్కెటు విలువ, అదే తేదీ నాటికి పథకములో పూర్తి చేసిన అభివృద్ధిలతో సంబంధము లేకుండా అంచనా వేయబడిన అదేప్లాటు యొక్క మార్కెటు విలువను మించినపుడు మొత్తమును పరిగణనలోకి తీసుకొనవలెను: ఇంక్రిమెంట్లను (పెరుగుదలలను) లెక్కించుట.

అయితే, అట్టి విలువను అంచనా వేయడంలో, అట్టి ప్లాటుపై నిర్మించిన లేదా నిర్మించు క్రమములో భవన నిర్మాణములు లేదా ఇతర పనుల విలువను పరిగణనలోకి తీసుకొనరాదు.

పథకముల యొక్క వ్యయముల క్రింద అంశదాయము

97.(1) అట్టి ప్లాటు విషయములో ప్రాప్తించుటకు అంచనావేయబడిన అంశదాయమునకు దామాషాలో ప్రణాళికాధికారిచే లెక్కకట్టిన తుది పథకములో చేర్చబడిన ప్రతిప్లాటుపైన ప్రాధికార సంస్థచే విధించబడు అంశదాయములను పూర్తిగా లేదా పాక్షికముగా భరించవలెను.

అయితే,-

(ఎ) పథకము యొక్క వ్యయము-

(i) ఇంక్రిమెంటు (పెంపుదల) యొక్క సగమునకు మించకుండా ఉన్నపుడు, వ్యయమును అంశదాయము ద్వారా పూర్తిగా భరించవలెను; మరియు

(ii) ఇంక్రిమెంటు (పెంపుదల) యొక్క సగమునకు, ఇంక్రిమెంటు యొక్క సగము మేరకు మించినపుడు దానిని అంశదాయము ద్వారా భరించవలెను మరియు అధికమొత్తమును ప్రాధికార సంస్థచే భరించబడవలెను.

(బి) ప్లాటు స్వాధీనముతో కూడిన తాకట్టుకు లేదా లీజుకు లోబడి ఉన్నపుడు, ఒక వైపు తాకట్టు గుణదాత లేదా లీజుకు తీసుకున్న వ్యక్తికి మరియు మరొక వైపు తాకట్టు బాకీదారు లేదా లీజుదాతకు ఏ దామాషాలో అట్టి అంశదాయమును చెల్లించవలయునో అనే విషయాన్ని ప్రణాళికాధికారి నిశ్చయించవలెను;

(సి) పథకము యొక్క ప్రాంతము లోపల భూయజమానులకు లేదా నివాసితులకు ఏకైక లాభదాయకముగా ఉండు ప్రజాప్రయోజనము కొరకు లేదా ప్రాధికార సంస్థ ప్రయోజనము కొరకు ఉపయోగిస్తున్న, కేటాయించబడిన లేదా రిజర్వు చేయబడిన ప్లాటుపై ఎటువంటి అంశదాయమును విధించకూడదు; మరియు

(డి) పథకము యొక్క ప్రాంతము లోపల గల భూమి యజమానులకు లేదా నివాసితులకు పాక్షికముగా మరియు సార్వజనీకమునకు పాక్షికముగా లాభదాయముగా ఉండు ఉపయోగించబడిన, కేటాయించబడిన లేదా రిజర్వు చేయబడిన ప్లాటుపై విధించిన అంశదాయమును, అట్టి ఉపయోగము, కేటాయింపు లేదా రిజర్వేషను నుండి సార్వజనీకమునకు ప్రాప్తించుటకు అంచనావేయబడిన లాభము గురించి దామాషాలో లెక్కకట్టవలెను.

(2) తుది పథకములో చేర్చబడిన ప్రతి ప్లాటు యొక్క యజమాని, అట్టి ప్లాటు విషయములో విధించబడు అంశదాయము చెల్లింపుకు ప్రాథమికముగా పాత్రుడు కావలెను.

వ్యక్తి నుండి వసూలు చేయవలసిన అంశదాయమునకు చేర్చబడు లేదా తగ్గించబడు నిర్దిష్ట మొత్తములు.

98. ఒక వ్యక్తికి కేటాయించబడిన అన్ని భవన నిర్మాణములు మరియు వాటి పనులలో తుది పథకములో చేర్చబడిన ప్లాట్ల యొక్క మొత్తం విలువ ద్వారా వచ్చిన మొత్తము, అట్టి వ్యక్తి దానిపై చేయు అన్ని భవన నిర్మాణములు మరియు పనులతో మౌలిక ప్లాట్ల యొక్క మొత్తం విలువలో తగ్గిన లేదా మించినపుడు అట్టి వ్యక్తి నుండి వసూలుచేయబడు అంశదాయము నుండి తగ్గించవలెను, లేదా సందర్భానుసారం అంశదాయమునకు చేర్చవలెను, అట్టి ప్రతి ప్లాటును, పథకమును చేపట్టు ఉద్దేశమును ప్రఖ్యానించు తేదీన లేదా 43వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (5) క్రింద ప్రభుత్వముచే జారీచేయబడిన అధిసూచన తేదీన మరియు వాటి యొక్క సరిహద్దులను మార్పుచేసిన కారణముగా అభివృద్ధులు కానట్టి పథకములో ఉద్దేశించిన అభిప్రాయాలకు నిర్దేశించకుండా వాటి యొక్క మార్కెటు విలువ ప్రకారం అంచనా వేయడ మవుతున్నది.

మౌలిక (అసలు) ప్లాటు నుండి తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటుకు హక్కును బదిలీచేయడం లేదా అట్టి హక్కును అంతరింపచేయడం.

99. పట్టణ ప్రణాళిక పథకమును చేయుటకు భంగము కలుగకుండా, మౌలిక (అసలు) ప్లాటులోని ఏదేని హక్కును తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాటుకు పూర్తిగా లేదా దానిలో భాగాన్ని బదిలీచేయుటకు యోగ్యమైనదని ప్రణాళికాధికారి అభిప్రాయపడినపుడు అట్లు బదిలీ చేయవలెను మరియు మౌలిక ప్లాటులోని ఏదేని హక్కును అట్లు బదిలీ చేయుటకు యోగ్యము కాదని ప్రణాళికాధికారి అభిప్రాయపడినచో దానిని అంతరింప చేయవలెను:

అయితే, అట్టి లీజుకు సంబంధించిన కక్షిదారులందరి సమ్మతము లేకుండా మౌలిక ప్లాటు నుండి తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటుకు వ్యవసాయ లీజు బదిలీ చేయబడరాదు.

పథకము చేపట్టుట వలన హానికరముగా నష్టము వాటిల్లిన ఆస్తి లేదా హక్కు విషయములో నష్టపరిహారము.

100. పట్టణ ప్రణాళిక పథకమును చేపట్టటం ద్వారా హానికరముగా నష్టము వాటిల్లిన ఏదేని ఆస్తి లేదా హక్కుకు సంబంధించిన యజమాని, విహితపరచబడిన గడువు లోపల ప్రణాళికాధికారి సమక్షములో క్లెయిము చేసిన యెడల, ప్రతియొక కేసులోను ప్రణాళికాధికారి నిశ్చయించినట్లు ప్రాధికార సంస్థ ద్వారా లేదా లాభము పొందిన ఎవరేని వ్యక్తి ద్వారా లేదా ప్రాధికార సంస్థ ద్వారా పాక్షికముగాను మరియు అట్టి వ్యక్తి ద్వారా పాక్షికముగాను వాటి యొక్క విషయములో నష్టపరిహారమును పొందుటకు హక్కు కలిగి ఉండవలెను:

అయితే, 43వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (5) క్రింద, ఉద్దేశించబడిన అభివృద్ధులను నిర్దేశించకుండా పథకమును చేపట్టు ఉద్దేశమును ప్రఖ్యానించిన తేదీన లేదా సందర్భానుసారం ప్రభుత్వముచే జారీచేయబడిన అధిసూచన తేదీన అట్టి ఆస్తి లేదా హక్కుల యొక్క విలువను వాటి యొక్క విలువగా భావించవలెను.

**కొన్ని సందర్భాలలో నష్టపరిహారమును మినహాయించడం.**

101.(1) పట్టణ ప్రణాళిక పథకములో ఉన్న ఏదేని నిబంధన కారణంగా హానికరముగా నష్టము వాటిల్లినదని ఆరోపించబడు ఏదేని ఆస్తి లేదా ప్రైవేటు హక్కు విషయములో తత్సమయమున అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనము క్రింద అట్టి పథకము చేయబడిన ప్రాంతమునకు వర్తింపజేయదగినచో, అట్టి హానికరమైన నష్టమునకు ఎటువంటి నష్టపరిహార మును చెల్లించనవసరము లేదు.

(2) అభివృద్ధి నియంత్రణ/వినియమములు, జోనింగు వినియమములు లేదా భవన నిర్మాణ నియమావళి/ఉప-నిబంధనావళి వంటి భవన నిర్మాణములకు సంబంధించి ఏవేని విషయములలో, పట్టణ ప్రణాళిక పథకము విధించు ఏవేని షరతులు మరియు ఆంక్షలు, సదరు పథకములో చొప్పించబడిన ఏదేని నిబంధన కారణంగా ఏదేని ఆస్తికి లేదా ప్రైవేటు హక్కుకు హానికరముగా నష్టము వాటిల్లబడునట్లుగా భావించబడరాదు.

**యజమానులకు చెల్లించవలసిన మొత్తము అతని నుండి రావలసిన మొత్తమునకు అధిగమించిన సందర్భాలలో నిబంధన.**

102. 97వ పరిచ్ఛేదము క్రింద ప్రాథమిక పథకములో మౌలిక (అసలు) ప్లాట్ల యొక్క యజమానికి ప్లాటును సమకూర్చనిచో లేదా అతని నుండి వసూలు చేయవలసి యున్న అంశదాయము ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనల క్రింద తద్వారా తగ్గించవలసిన నికర మొత్తం కంటె తక్కువగా ఉన్నచో, అతను నష్టపోయిన నికర మొత్తమును కక్షిదారులచే అంగీకరించబడినట్లు నగదు రూపంలో లేదా అట్టి ఇతర రీతిలో ప్రాధికార సంస్థలచే అతనికి చెల్లించబడవలెను.

**యజమానులచే చెల్లించవలసిన మొత్తము కంటే అభివృద్ధి చేయబడిన ప్లాటు విలువ తక్కువగా ఉన్న సందర్భములో నిబంధన.**

103.(1)తుది పథకములో చేర్చబడు ప్లాటు యొక్క యజమాని నుండి ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద ఏవేని కారణముల వలన ప్రాధికార సంస్థకు బకాయి పడనున్న మొత్తము పైకాన్ని, ఆ పథకము పూర్తయినట్లు భావించి అంచనా వేయబడినట్టి ప్లాటు యొక్క విలువను మించిన యెడల, ప్రాధికార సంస్థ అభ్యర్థనపై ప్రణాళికాధికారి అట్టి మించిన మొత్తమును ప్రాధికార సంస్థకు చెల్లించవలసిందిగా అట్టి ప్లాటు యొక్క యజమానిని ఆదేశించవలెను.

(2) విహితపరచబడిన కాలావధి లోపల అట్టి చెల్లింపు చేయుటలో అట్టి యజమాని విఫలమయినచో, ప్రాధికార సంస్థ ఆ విధముగా అభ్యర్థించినచో, ప్రణాళికాధికారి, 43వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (5) క్రింద పథకమును చేయుటకైన ఉద్దేశమును ప్రఖ్యానించు తేదీన లేదా ప్రభుత్వముచే జారీచేయబడిన అధిసూచన తేదీన మరియు ఈ పథకములో ఉద్దేశించబడిన అభివృద్ధులను నిర్లక్షించకుండా వాటి యొక్క మార్కెట్ విలువ ప్రకారం అంచనా వేయబడిన అట్టి ప్లాటు యొక్క విలువను ప్రాధికార సంస్థ చెల్లించిన మీదట, మౌలిక ప్లాటును అట్టి అతిక్రమణదారునుండి అధ్యార్జించి, యజమాని మరియు ప్లాటులో ప్రమేయం వున్న ఇతర వ్యక్తుల మధ్య పరిహారమును కేటాయింపు చేయవలెను, మరియు

అందుమీదట, తుది పథకములో చేర్చబడిన ప్లాటును పూర్తిగా రుణాధిభారం నుండి విముక్తం చేస్తూ అయితే ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థలో పూర్తిగా నిహితము చేయవలెను:

అయితే మౌలిక ప్లాటు యొక్క విలువ కారణంగా ప్రాధికార సంస్థచే చేయబడిన చెల్లింపును పథకము యొక్క వ్యయములలో చేర్చరాదు.

104. ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే సదరు వ్యక్తికి బకాయి పడి ఉన్న అన్ని చెల్లింపులను, సాధ్యమయినంత వరకు సంబంధిత ప్లాటు లేదా అతని హితము గల ఏదేని ఇతర ప్లాటుకు సంబంధించిన ప్రాధికార సంస్థ వద్ద ఉన్నట్టి అకౌంట్‌లో సర్దుబాటు చేయుట ద్వారా చెల్లించవలెను మరియు అట్టి సర్దుబాటు చేయుటలో విఫలమయినపుడు కక్షిదారుల ద్వారా అంగీకరించబడినట్లుగా నగదు రూపములో లేదా అట్టి ఇతర రీతిలో చెల్లించవలెను. అక్కౌంటు సర్దుబాటు ద్వారా చెల్లింపు.

105.(1) ఈ చట్టపు నిబంధనల క్రింద తుది పథకములో చేర్చబడిన ప్లాటు యొక్క యజమాని ద్వారా చెల్లించదగు నికర మొత్తమును అంశదాయకుని అభీష్టము మేరకు ఏక మొత్తములో లేదా పదికి మించని వార్షిక వాయిదాలలో చెల్లించవలెను. ప్రాధికార సంస్థకు బకాయిపడ్డ నికర మొత్తము.

(2) యజమాని వాయిదాల ద్వారా చెల్లించుటకు ఎన్నుకొనిన యెడల, భారత రిజర్వు బ్యాంకు చట్టము, 1934 (1934లోని 2వ చట్టము)లోని 50వ పరిచ్ఛేదము క్రింద, ఆయా సమయములందు ప్రచురితమైన బ్యాంకు రేటుకు రెండింతలు చేర్చడం ద్వారా వచ్చినట్టి రేటువంతున వడ్డీ, చెల్లించదగు నికర మొత్తముపై వార్షికమునకు చార్జీ చేయబడవలెను. 1934లోని 2వ చట్టము.

(3) ప్రాధికార సంస్థచే ఈ విషయంలో ప్లాటు యజమానికి జారీచేయబడిన నోటీసులో నిర్దిష్టపరచిన తేదీన లేదా దానికి ముందు సదరు ప్లాటు యజమాని అభీష్టమును వినియోగించుకొనుటకు విఫలుడైన యెడల, అంశదాయమును వాయిదాలలో చెల్లించు అభీష్టమును అతను వినియోగించుకున్నట్లుగా భావించబడవలెను మరియు అంశదాయముపై వడ్డీని, అతను అభీష్టమును వినియోగించుకొనుటకైన తేదికి ముందుగా ఉండునట్టి, నోటీసులో నిర్దిష్టపరచిన తేదీ నుండి లెక్కించవలెను.

(4) తుది పథకములో చేర్చబడిన రెండు లేదా అంతకు మించిన ప్లాట్లు ఒకే యాజమాన్యం క్రింద ఉన్నప్పుడు, ఈ చట్టపు నిబంధనల క్రింద అట్టి యజమానిచే చెల్లించదగు నికర మొత్తమును, యజమాని మరియు ప్రాధికార సంస్థ వేర్వేరు పంపిణీ పద్ధతికి అంగీకరించిననే తప్ప ప్రతి ప్లాటు విషయములో ప్రాప్తించుటకు అంచనా వేయబడిన ఇంక్రిమెంట్లకు దామాషాలో తన వంతు అనేక ప్లాట్లపై పంపిణీ చేయవలెను.

ఒప్పందం చేసుకొనుటకు ప్రాధికార సంస్థకు గల అధికారము.

106.(1)పట్టణ ప్రణాళిక పథకములో నిబంధించబడు ఏదేని విషయమునకు సంబంధించి ఎవరేని వ్యక్తితో ఏదేని ఒప్పందం చేసుకొనుటకు అట్టి ఒప్పందమును మార్పు చేసుకొనుటకు లేదా నిరాకరించుటకు ప్రభుత్వమునకు గల అధికారమునకు లోబడి ప్రాధికార సంస్థ సమర్థత కలిగి ఉండును, మరియు దానిలో ఇతర విధముగా వ్యక్తం చేయబడిననే తప్ప పట్టణ ప్రణాళిక పథకము అమలులోకి వచ్చిన తేదీన మరియు ఆ తర్వాత రోజున అట్టి ఒప్పందం అమలులోకి రావలెను.

(2) అట్టి ఒప్పందం ఏ విధంగాను ౬౮వ పరిచ్ఛేదము క్రింద వివరించినట్లుగా ప్రణాళికాధికారి కర్తవ్యములకు లేదా మూడవ పక్షకారుల హక్కులకు భంగము కలిగించరాదు. అయితే అది, ప్రణాళికాధికారిచే జారీచేయబడినట్టి ఏదేని నిర్ణయంలో ఏమి ఉన్నప్పటికిని ఒప్పందంకు పక్షకారులు బద్ధమై ఉండవలెను:

అయితే, ప్రభుత్వముచే ఒప్పందం మార్పు చేయబడిన యెడల, ఎవరేని పక్షకారు అట్లు కోరుకున్నట్లయితే దాని నుండి తొలగుటకు అవకాశము కలిగి ఉండవలెను.

బకాయిలను వసూలు చేయుట.

107.(1)ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన ఏదేని వినియమము క్రింద ప్రాధికార సంస్థకు బకాయిపడ్డ ఏదేని మొత్తము, దానిపై ప్రభుత్వమునకు బకాయిపడిన భూమి రెవిన్యూ ఏదేని ఉన్నచో ముందుగా చెల్లించుటకు లోబడి అది బకాయిపడ్డ ప్లాటుపై ప్రథమ ప్రభారము అయి ఉండవలెను.

(2) ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన ఏదేని వినియమము క్రింద ప్రాధికార సంస్థచే నిర్ధారించబడిన తేదీన లేదా డిమాండ్‌పై చెల్లించని రోజున ప్రాధికార సంస్థకు బకాయిపడ్డ ఏదేని మొత్తమును, అందులో ఉన్న మొత్తము అతిక్రమణదారుచే బకాయిపడ్డ ఆస్తి పన్ను అయిన ఎట్లో అట్లు అతిక్రమణదారు యొక్క వస్తువులు మరియు అనుభోగమును జప్తు మరియు విక్రయించడం ద్వారా ప్రాధికార సంస్థచే వసూలు చేయబడవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2)లో నిబంధించబడిన రీతిలో ప్రాధికార సంస్థ యొక్క బకాయిలను వసూలు చేయుటకు బదులుగా అట్టి అతిక్రమణదారుచే బకాయిపడ్డ ఏదేని మొత్తము లేదా సందర్భానుసారం ఏదేని బకాయిపడ్డ మొత్తము యొక్క నిల్వను, సమర్థ అధికారితా పరిధిలోని ఏదేని న్యాయస్థానములో దావా వేయుటద్వారా అతని వద్దనుండి వసూలు చేయవచ్చును.

## అధ్యాయము - 11

## భూముల అభివృద్ధి మరియు వినియోగమును ప్రోత్సహించుట

108.(1) ఈ చట్టము ప్రారంభము అయిన తరువాత, ఈ చట్టపు నిబంధనలకు లోబడి అభివృద్ధి ప్రాంతములో (లేఅవుట్ లేదా ప్లాటు కొరకు సబ్ డివిజన్ లేదా నిర్మాణము కొరకు) ఏదేని భూమి లేదా భవనము అభివృద్ధి లేదా స్థాపన యొక్క వినియోగము లేదా ఏదేని భవనము లేదా భూమి వినియోగపు మార్పును ఈ క్రిందివి లేకుండా చేపట్టరాదు లేదా నెరవేర్చరాదు:- అభివృద్ధి అనుమతి తప్పనిసరి.

(ఎ) వర్తించు మరియు పాటించవలసియుండుటకు ఆవశ్యకమగు అభివృద్ధి షరతులకు లోబడి కమీషన్ నుండి పొందిన అభివృద్ధి అనుమతి ఉత్తర్వు;

(బి) ఈ చట్టము క్రింద విధించబడు అభివృద్ధి ఛార్జీలు మరియు ఇతర ఫీజులను ప్రాధికార సంస్థకు చెల్లించుట.

(2) కమీషనర్ అనుమతి మంజూరు చేసినవే తప్ప, స్థానిక ప్రాధికార సంస్థ లేదా ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ ఏదేని అభివృద్ధి పనికి లేదా ఏదేని భూమి లేదా భవనము, లేక ఏదేని సంస్థ యొక్క భూమి లేక భవన వినియోగపు మార్పు లేదా ఏదేని భూమి లేదా వినియోగమునకైన భవనపు అనుమతిని మంజూరు చేయరాదు.

(3) ఈ క్రింది కార్యకలాపాల కొరకు అట్టి ఏ అనుమతి అవసరం లేదు, అవేవనగా:-

(ఎ) భవనము లేదా భూమిని భౌతికమైన మార్పులతో ఏ విధముగా ఎట్టి ఇతర ప్రభావమును చూపని విధంగా భవనము లేదా భూమి యొక్క నిర్వహణ కొరకైనట్టి పనులను చేయుట;

(బి) వ్యవసాయ ప్రయోజనముల కొరకు మరియు వ్యవసాయ కార్యకలాపాల కొరకు, బోరులు, బోరుబావులతో సహా త్రవ్వకం, వ్యవసాయ ప్రయోజనాల నిమిత్తం మాత్రమే అందుబాటులో ఉండే విధంగా మెటల్ రోడ్లు వేయడానికి ఉద్దేశించిన త్రవ్వకాలు నిర్వహించడం;

(సి) ఏదేని కార్యవర్తన నిర్మాణము విషయంలో.

అయితే సంబంధిత వ్యక్తి, ప్రాధికార సంస్థ యొక్క సమాచారము మరియు రికార్డు చేయు నిమిత్తము వ్రాతపూర్వకంగా తెలియజేస్తూ పైవాటికి అవసరమైన సవివరమైన ప్లానులు, స్థలం ప్లానులు, లేఅవుట్ ప్లానులు, భవన ప్లానులు సమర్పించవలసి ఉంటుంది

ప్రాధికార సంస్థ యొక్క ప్రణాళికలకు అనుగుణంగా ఉన్న భూమి మరియు భవనముల వినియోగం మరియు అభివృద్ధి.

109. మాస్టర్ ప్లాన్, మౌలిక సదుపాయాల ప్రణాళిక (ఐడిపి) లేదా ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక లేదా భూమి సమీకరణ పథకం (ఎల్‌ఎస్‌పి) లేదా పట్టణ ప్రణాళిక పథకము (టీపిఎస్) లేదా ఏదేని ప్రాంతములోని ఏదేని ప్రాంతపు అభివృద్ధి ప్రణాళిక అమలులోనికి వచ్చిన తరువాత అట్టి ప్రణాళికలకు అనుగుణంగా ఉన్ననే తప్ప ఆ ప్రాంతములో ఏదేని అభివృద్ధిని చేపట్టుటకు ఏ వ్యక్తి లేదా సంస్థ ఏదేని భూమిని వినియోగించరాదు లేదా వినియోగించుటకు అనుమతించరాదు.

అభివృద్ధి అనుమతి కొరకు దరఖాస్తు.

110.(1)భూమిని ప్లాట్లుగా విభజించు లేదా ఏదేని భవన నిర్మాణము లేదా పునర్నిర్మాణము, చేర్పులు లేదా మార్పులు చేయు ప్రయోజనం నిమిత్తం ఏదేని భూమిని అభివృద్ధి చేయదలచిన ఎవరేని వ్యక్తి లేదా సంస్థ సంబంధిత స్థానిక సంస్థలు క్రింద చేయబడిన శాసనిక నిబంధనలకు అదనంగా ఈ చట్టము యొక్క నియమములు మరియు వినియమములచే విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి వివరములు మరియు అట్టి ప్లానులు, దస్తావేజులు, భూమి ప్లాటుకైన యాజమాన్య దస్తవేజులు మరియు ఫీజులు, ఛార్జీల చెల్లింపుతో కూడియున్నట్టి వ్రాతపూర్వకమైన దరఖాస్తును అభివృద్ధి అనుమతి కమీషనరుకు సమర్పించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అభివృద్ధి అనుమతి కొరకు దరఖాస్తును స్వీకరించిన మీదట కమీషనరు, మాస్టర్ ప్లాను, ప్రాంత మౌలిక సదుపాయాల ప్రణాళిక మరియు వినిమయములు ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక అధిసూచిత అభివృద్ధి పథకము, లేఅవుట్ వినిమయములు, అభివృద్ధిని పెంపొందించు వినియమములు, సుందరమైన, వాస్తు సంబంధమైన పట్టణ డిజైన్ నియంత్రణ సంక్షిప్తి, పచ్చిక మైదానముల నియమములు లేదా వాటికి సంబంధించిన ఏవేని విషయములలో అవసరమని భావించునట్టి విచారణ జరిపిన మీదట,-

(ఎ) షరతులు ఏవి లేకుండా అనుమతిని మంజూరి చేస్తూ లేదా

(బి) అవసరమని భావించునట్టి షరతులకు లోబడి అనుమతిని మంజూరీ చేస్తూ; లేదా

(సి) ఉత్తరువులో వ్రాతపూర్వకంగా రికార్డు చేయదగు నిరాకరణ కారణములపై అనుమతిని నిరాకరించుచూ,

అభివృద్ధి అనుమతి ఉత్తరువును ఈయవచ్చును.

(3) అనుమతి నిరాకరణకు లేదా అనుమతి మంజూరులో విధించిన మార్పులు లేదా షరతుల విషయములో ఎట్టి పరిహారమును చెల్లించనవసరం లేదు.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద లేఅవుట్ కొరకు అభివృద్ధి అనుమతిని పొందుటకు లేదా అదే విధమైన అభివృద్ధి పథకము లేదా ఏదేని సమాచారము లేదా అవసరమైనట్టి అదనపు సమాచారము కొరకు చేయబడిన అట్టి దరఖాస్తు అందిన అరవై దినముల లోపల కమీషనర్ తన అనుమతిని ఇచ్చుటగాని నిరాకరించుటగాని జరగనిచో అట్టి అనుమతి ఈయబడినట్లు భావించవలెను. మరియు కమీషనర్‌కు వ్రాతమూలకముగా తెలియజేసిన తరువాత వీలైనంత వరకు ఈ చట్టపు నిబంధనలు లేదా ప్లానులు లేదా పథకములు లేదా ఈ చట్టము క్రింద చేయబడిన నియమములు లేదా వినిమయములను ఉల్లంఘించని రీతిలో అభివృద్ధి పనులను చేపట్టుటకు ఉపక్రమించవచ్చును.

(5) ఈ చట్టపు నిబంధనలలో లేదా ఈ చట్టము క్రింద మంజూరు చేయబడిన ఏదేని అభివృద్ధి ఉత్తరువును ఉల్లంఘిస్తూ ఏవరేని వ్యక్తి ఏదేని అభివృద్ధి పనిని లేదా ఏదేని భవనపు వినియోగాన్ని లేదా పనిని కొనసాగిస్తూ లేదా భూమిని వినియోగిస్తూ ఉన్న యెడల, కమీషనర్ రాతపూర్వకమైన నోటీసు ద్వారా అట్టి పనిని కొనసాగించుటను లేదా దానిని ఉపయోగించుటను నిలిపివేయుమని ఆదేశించవచ్చును. విహితరీతిలో విచారణ జరిపిన మీదట లేదా నిర్వహించిన ఏదేని పనిని లేదా ఏదేని భవనమును తొలగించుట, కూల్చివేయుట చేసిన పిమ్మట ఆ భూమిని వాస్తవ స్థితిలో ఉంచుట లేదా సందర్భానుసారం వాటిని ఉపయోగించుటను నిలిపివేయుటగాని చేయవచ్చును.

(6) ఉప-పరిచ్ఛేదము (5) క్రింద కమీషనర్‌చే చేయబడిన ఏదేని వ్యయమును ఈ చట్టము క్రింద తప్పిదము చేసిన వ్యక్తి నుండి ప్రాధికార సంస్థకు రావలసిన బకాయిగా భావించవలెను.

(7) అభివృద్ధి అనుమతి ఉత్తరువు, ఇతర షరతులతో పాటు మాస్టర్ ప్లాను మరియు మౌలిక సదుపాయాల ప్రణాళిక, ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక, అధిసూచిత అభివృద్ధి పథకము, లేఅవుట్, వినియమములు, అభివృద్ధి పెంపుదల వినియమములు, రోడ్డు నెట్‌వర్క్ మరియు ఇతర సమాచార నెట్‌వర్క్ వ్యవస్థ మరియు ప్రభావానికి గురైన భూమి యొక్క ప్రాంతము మరియు మంజూరైనట్టి ప్రణాళిక లేదా వినియమముల ననుసరించి అభివృద్ధి కొరకైన ప్రాధికార సంస్థకు ఉచితంగా అప్పగించ వలసిన అమలుతో కూడియుండును.

(8) అట్టి లేఅవుట్లు మరియు అట్టి ఇతర అదేమాదిరి స్థల అభివృద్ధి విషయములో,-

(ఎ) లైసెన్సు కలిగియున్న అభివృద్ధిదారుని ద్వారా చేపట్టినట్టి అదే విధమైన అభివృద్ధి అనుమతిని మాత్రమే పరిశీలించవలెను.

(బి) అభివృద్ధి పనులను చేయుటకు మరియు నిర్దిష్టముల ప్రకారం మరియు ఇచ్చిన సమయము లోపల మరియు ఇతర నిబంధనలను పాటించుట కొరకు పూచీగా ప్రాధికార సంస్థకు అమ్మకము కొరకైన ప్లాట్లుగా చేసిన భూమిలో పదిహేను శాతము వరకు లైసెన్సు ఈయబడిన అభివృద్ధిదారుడు తాకట్టు పెట్టవలసి ఉండును. ఆ విధంగా చేయుటకు విఫలమైనపుడు, కమీషనరు, తాకట్టు పెట్టిన ప్లాట్లను అమ్మివేయుటకు అధికారము కలిగి ఉండును మరియు అట్టి అమ్మకము ద్వారా వచ్చిన మొత్తమును అభివృద్ధి పనులను పూర్తి చేయుటకు వినియోగించవలెను.

అభివృద్ధికైన అనుమతి గడువు ముగియుట.

111.(1)ఈ చట్టము క్రింద మంజూరు చేయబడిన ప్రతి అభివృద్ధి అనుమతి గడువు మూడు సంవత్సరముల వరకు అమలులో ఉండును. ఆ సమయము లోపల అభివృద్ధి పనులను, లేఅవుట్ పనులను, సివిల్ పనులను ముగించవలెను. ఒకవేళ ముగియనిచో దరఖాస్తును సమర్పించిన మీదటను మరియు విహిత పరచబడునట్టి అదనపు ఫీజాలు మరియు ఛార్జీలు చెల్లించిన మీదట మరొక రెండు సంవత్సరముల కాలావధికి సదరు అనుమతికి శాసనమాన్యత లభించును.

(2) ఈ చట్టము క్రింద అభివృద్ధి అనుమతిని పొందిన మీదట, అట్టి మంజూరీ తేదీ నుండి ఒక సంవత్సరము లోపల ఆ పనులు ప్రారంభించని యెడల సదరు అభివృద్ధి అనుమతి గడువు ముగిసినట్లు భావించవలెను:

అయితే, అట్టి గడువు ముగియుట వలన ఈ చట్టము క్రింద కొత్తగా అభివృద్ధి అనుమతి కొరకు ఏదేని తదుపరి దరఖాస్తు చేసుకొనుటకు ఎట్టి నిషేధము ఉండదు, అయితే అట్టి దరఖాస్తు, అట్టి దరఖాస్తు తేదీ నాటికి అమలులో ఉన్న నియమములు/వినియమము లకు మరియు ఫీజాలు మరియు ఛార్జీలు చెల్లింపుకు లోబడి యుండును.

అభివృద్ధి చేయుటలో అతిక్రమణలు.

112. ఏవేని అభివృద్ధి పనులు లేదా లేఅవుట్ పనులు లేదా నిర్మాణము మరియు సివిల్ పనులు చేయునపుడు అభివృద్ధి అనుమతిలో మంజూరీ చేయబడిన విధంగా కాక ఏదేని మార్పు జరిగినయెడల, ఈ చట్టపు నిబంధనలకు లేదా అందు చేయబడిన ఏవేని నియమములు లేదా వినియమముల ననుసరించి అవి సక్రమంగా ఉన్న యెడల ఈ చట్టము క్రింద సవరించబడిన అభివృద్ధి అనుమతిని పొందవలసి ఉండును.

అభివృద్ధి అనుమతిని ఉపసంహరించుట.

113. కమీషనరు, లేదా ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారంగా ప్రభుత్వం, అనుమతిని మంజూరుచేయుటలో ఏదేని తప్పుడు ప్రకటన చేయబడినదని లేక తప్పుడు అనుమతి జారీచేయబడినదని లేక ఏదేని వాస్తవము లేదా నియమము తప్పుగా అన్వయించబడినదని కనుగొనినపుడు, సంబంధిత వ్యక్తికి విన్నవించుకొనుటకు తగిన అవకాశము నిచ్చిన మీదట, ఆ అభివృద్ధి అనుమతిని ఉపసంహరించవచ్చును.

114.(1)ఎవరేని వ్యక్తి స్వయంగా గాని లేదా ఏదేని ప్రభుత్వ శాఖతోసహా ఎవరేని ఇతర వ్యక్తి ప్రేరణపైగాని మాస్టర్ ప్లాను, మౌలిక సదుపాయముల ప్రణాళికకు లేదా ప్రాంత అభివృద్ధి ప్రణాళికకు లేదా అధిసూచిత అభివృద్ధి పథకమునకు లేదా ఈ చట్టము క్రింద మంజూరు చేయబడిన ప్రణాళికకు విరుద్ధంగా :- అనధికృత అభివృద్ధి లేదా మంజూరైన ప్రణాళికలతో అనుగుణంగా లేని వాటిని ఇతర విధంగా వినియోగించినందుకు పెనాల్టీ.

(ఎ) ఈ చట్టం క్రింద అవసరమైన అనుమతి లేకుండా; లేదా

(బి) మంజూరైన అనుమతి ప్రకారం కాకుండా లేదా మంజూరైన ఏదేని అనుమతి లోని నిబంధనలకు అందుకు సంబంధించిన నిబంధనకు వ్యతిరేకంగా; లేదా

(సి) అభివృద్ధి అనుమతి మంజూరును ప్రతిసంహరించిన మీదట; లేదా

(డి) తగురీతిగా మార్పు చేయబడిన ఏదేని అనుమతికి విరుద్ధంగా వ్యవహరించి;

ఏదేని భూమి లేక భవన అభివృద్ధిని ప్రారంభించిన యెడల లేదా ఏదేని భూమి, భవనము యొక్క వినియోగములో మార్పు చేసిన యెడల మూడు సంవత్సరముల వరకు విస్తరించ గల కాలావధికి కారావాసముతోనూ, లేదా భూమి లేదా భవనము అభివృద్ధిని చేపట్టు సమయంలో రిజిస్ట్రీకరణ శాఖ స్థిరీకరించిన విధంగా భూమి విలువలో 20 శాతమునకు సమానమైన జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను. అది కొనసాగుతున్న అపరాధము అయిన యెడల, అపరాధము జరిగినట్లు మొదట నిర్ధారించబడిన తరువాత అది కొనసాగిన ప్రతి దినమునకు రిజిస్ట్రీకరణ శాఖ నిర్ధారించు భూమి విలువలో ఒక శాతం చొప్పున లెక్కించిన దానికి సమానమైన దానికి విస్తరించదగు జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

(2) ఈ చట్టము యొక్క నిబంధనలు లేదా దానిలో చేయబడిన నియమములు మరియు వినియమములను పాటించకుండా, లేదా విరుద్ధమైన ఇతర విధంగా ఏదేని భూమి లేక భవనపు అభివృద్ధి విషయంలో వ్యవహరించు ఎవరేని వ్యక్తి, మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను లేదా ఏదేని భూమి అభివృద్ధిని చేపట్టిన సమయమున రిజిస్ట్రేషను శాఖచే నిర్ధారించబడినట్లుగా ప్రశ్నగత భూమి యొక్క విలువలో ఇరవై శాతమునకు సమానమైన జరిమానతోను లేదా రెండింటితోను మరియు కొనసాగుతున్న అపరాధము విషయములో ఇంకనూ అదనంగా మొదటి అపరాధమునకు నేర నిర్ణయము చేయబడిన తరువాత అపరాధము కొనసాగుచున్నట్టి ప్రతి దినమునకు ఏదేని భూమి అభివృద్ధిని చేపట్టిన సమయమున రిజిస్ట్రేషను శాఖచే నిర్ధారించబడినట్లుగా ప్రశ్నగత భూమి యొక్క ఒక శాతము విలువకు సమానమైన జరిమానాతో శిక్షింపబడ దగియుండును.

(3) మాస్టర్ ప్లాన్ లేదా ఈ చట్టము క్రింద మంజూరు చేయబడిన ఏవేని ఇతర ప్రణాళికల యొక్క నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈ చట్టపు నిబంధనల క్రింద అట్లుచేయుటకు అనుమతించబడకుండానే ఏదేని భూమి లేక భవనమును ఉపయోగించుటను కొనసాగించు లేక ఉపయోగమునకు అనుమతించు. లేదా ఈ చట్టము క్రింద అట్టి ఉపయోగమును కొనసాగించుటకు అనుమతించబడి. మరియు ఉపయోగించు టను కొనసాగించుటకైన నిబంధనలను మరియు షరతులను పాటించకుండ అనుమతించ బడిన కాలావధి తరువాత కూడ ఉపయోగించుటను కొనసాగించిన ఎవరేని వ్యక్తి, ఏదేని భూమి లేక భవన అభివృద్ధిని చేపట్టిన సమయమున రిజిస్ట్రేషను శాఖచే నిర్ధారించబడినట్లు భూమి యొక్క విలువలో పది శాతమునకు సమానమైన జరిమానాతోను; మరియు ఇంకనూ కొనసాగుతున్న అపరాధ విషయములో మొదటి అపరాధమునకు నేర నిర్ణయము చేయబడిన తరువాత అపరాధము కొనసాగుతున్నట్టి ప్రతి దినమునకు భూమి అభివృద్ధిని చేపట్టిన సమయమున రిజిస్ట్రేషను శాఖచే నిర్ధారించబడినట్లుగా భూమి యొక్క విలువ ఒక శాతమునకు సమానమైన జరిమానాతోను శిక్షింపబడదగి యుండును.

(4) ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని భూమి లేదా భవనములోనికి ప్రవేశించుటకు ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిని అడ్డగించిన లేదా అట్టి ప్రవేశము తరువాత అట్టి వ్యక్తులను ఇబ్బంది పెట్టిన ఎవరేని వ్యక్తి ఆరు మాసముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను లేదా పదివేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను లేదా రెండింటితోనూ శిక్షింపబడదగి ఉండును.

అనధీకృత అభివృద్ధిని తొలగించుటకైన అధికారములు.

115.(1) 114వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో తెలియజేయబడినట్లు ఏదేని భూమి అభివృద్ధి లేదా భవనపు నిర్మాణమును ప్రారంభించిన లేదా వాటిని కొనసాగించుచున్న లేదా పూర్తి చేసిన యెడల కమీషనరు, ఈ చట్టపు నిబంధనలకు లోబడి అట్టి అనధీకృత నిర్మాణమును లేదా పునర్ నిర్మాణము లేదా పనిని లేదా అభివృద్ధిని నిర్దిష్టపరచబడిన కాలావధి లోపల ఈ చట్టపు నిబంధనలకు అనుగుణంగా భూమి లేదా పనిని అట్టి నిర్మాణము లేదా పునర్ నిర్మాణము లేదా అభివృద్ధి అనుమతిననుసరించి మరియు అందు చేయబడిన నియమములు లేదా ఉప-విధుల క్రింద కూలగొట్ట వలసినదని కోరుతూ తాత్కాలిక ఉత్తరువును యజమానికి అందజేయవలెను మరియు సదరు ఉత్తరువు పాటించబడునంత వరకు భవనము లేదా పని అభివృద్ధిని లేదా నిర్మాణమును లేదా పునర్ నిర్మాణమును నిలిపి వేయవలసినదని కూడా ఆదేశించవచ్చును:

అయితే ఏదేని భూమి వినియోగమును నిలిపి వేయవలసినట్లుగా ఉత్తర్వులో కోరిన యెడల కమీషనరు, ఆక్రమణదారుకు కూడా ఉత్తరువును జారీ చేయవలెను.

(2) కమీషనరు, ఉప పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన తాత్కాలిక ఉత్తర్వు యొక్క ఒక ప్రతిని, ఉప పరిచ్ఛేదము (1) లో పేర్కొనబడినట్టి వ్యక్తిపై , అట్టి ఉత్తరువులో పేర్కొనబడిన సమయం లోపల ఆ ఉత్తరువును ఎందుకు ఖాయపరచరాదో కారణమును తెలియజేయవలసిందిగా కోరుతూ నోటీసును జారీచేయవలెను.

(3) కమీషనరు యొక్క సంతృప్తిమేరకు, ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన వ్యక్తి నోటీసుకు సమాధానం తెలియజేయుటలో వైఫల్యం చెందిన యెడల, కమీషనరు తాను ఉచితమని భావించునట్టి మార్పుతో ఆ ఉత్తరువును ఖాయపరచవచ్చును మరియు సదరు వ్యక్తి అట్టి ఉత్తరువును పాటించుటకు బద్ధుడై ఉండవలెను; మరియు అట్టి వ్యక్తి, అట్టి ఖాయపు ఉత్తర్వులో నిర్దిష్టపరచబడిన కాలావధి లోపల కమీషనరు యొక్క ఉత్తర్వులను పాటించవలసిఉండును.

(4) అట్టి ఖాయపు ఉత్తరువులో పేర్కొనబడిన కాలావధి లోపల అందులోని ఉత్తర్వులను పాటించని యెడల కమీషనరు, అట్టి అనధీకృత నిర్మాణము లేదా పునర్ నిర్మాణము లేదా పనిని కూల్చివేయవచ్చును మరియు అందుకు అయిన ఖర్చులను సదరు వ్యక్తి నుండి తిరిగి వసూలు చేయవలసి ఉండును.

(5) ఏదేని అభివృద్ధిని తొలగించిన లేదా నిలిపివేసినందు వలన కలిగిన ఏదేని నష్టమునకు ఏ వ్యక్తి ఎట్టి పరిహారమును క్లెయిము చేయరాదు.

(6) ఈ చట్టపు నిబంధనలు, తత్సమయమందు అమలునందున్న భవన నిర్మాణమును నిలిపివేయుటకు సంబంధించిన ఏదేని ఇతర శాసనములోని ఏదేని ఇతర నిబంధనకు అదనముగా ఉండునేగాని వాటిని న్యూనపరచునదిగా ఉండవు.

(7) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద కమీషనరుచే చేయబడిన, ఉత్తరువు వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, ఉత్తరువు అందిన తేదీ నుండి పదిహేను దినముల లోపల సదరు ఉత్తరువు పై, ఈ చట్టపు 118వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ట్రిబ్యునలుకు అప్పీలును దాఖలు చేయవచ్చును.

(8) ఉపపరిచ్ఛేదము (3) క్రింద చేయబడిన ఉత్తరువుపై ఉపపరిచ్ఛేదము (7) క్రింద అప్పీలు దాఖలు చేయబడినపుడు, ట్రిబ్యునలు, తాను సబబని భావించునట్టి కాలావధిపాటు అట్టి నిబంధనలపై ఆ ఉత్తర్వు అమలును నిలిపి వేయవచ్చును:

అయితే, భవన నిర్మాణము లేదా పునర్ నిర్మాణమును లేదా పని నిర్వహణను, ఉపపరిచ్ఛేదము (3) క్రింద చేయబడిన ఉత్తరువులోని సమయం లోపల పూర్తి చేయని యెడల, ట్రిబ్యునలులో అపీలు పెండింగులో ఉండగా అట్టి నిర్మాణము లేదా పునర్ నిర్మాణము లేదా పనిని కొనసాగించరాదని సదరు ట్రిబ్యునలు అభిప్రాయపడినపుడు, ఆ ఉప-పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువు అమలును నిలుపుదల చేస్తూ తగిన పూచీని అపీలుదారు ఇచ్చిననే తప్ప ట్రిబ్యునలు ఎట్టి ఉత్తర్వును చేయరాదు.

(9) ఈ పరిచ్ఛేదములో ఇతర విధంగా నిబంధించడిననే తప్ప, ఈ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి ఏదేని చర్యను లేదా ఏదేని ఉత్తర్వును చేయుట నుండి అవరోధించుచూ కమిషనరుపై వేయబడిన ఏదేని దావా, అపీలు, దరఖాస్తు లేదా నిషేధాజ్ఞ లేదా ఏదేని సహాయమునకైన ఇతర శాసనిక చర్యను ఏ న్యాయస్థానము స్వీకరించరాదు.

(10) అపీలుపై ట్రిబ్యునలుచే చేయబడిన ప్రతి ఉత్తరువు, అట్టి ఉత్తరువుకు లోబడి ఉప పరిచ్ఛేదము (3) క్రింద కమిషనరుచే చేయబడిన ఉత్తరువు అంతిమమైనదిగా ఉండును మరియు అది నిశ్చయాత్మకమైనదిగా ఉండును.

(11) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద కమిషనరుచే చేయబడిన ఉత్తరువుపై ఎట్టి అపీలు చేయబడనపుడు లేదా అపీలులో ఆ ఉపపరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తర్వు ఖాయపరచబడినపుడు, మార్పులతోగాని, మార్పులు లేకుండాగాని ఉత్తరువు చేయబడిన వ్యక్తి, అందు నిర్దిష్టపరచబడిన కాలావధి లోపల లేదా సందర్భానుసారం, అపీలుపై ట్రిబ్యునలుచే నిర్ధారించబడు కాలావధి ఏదైన ఉన్న యెడల ఆ కాలావధి లోపల ఉత్తరువును పాటించవలెను, అట్టి కాలావధి లోపల అట్టి వ్యక్తి ఉత్తరువును పాటించుటలో వైఫల్యం చెందిన యెడల, కమిషనరు స్వయంగా నేలమట్టం చేయుటకు సంబంధించిన ఉత్తరువు ననుసరించి సదరు భవనము లేదా పనిని పూర్తి చేయించవచ్చును మరియు ఆ విధంగా పడగొట్టుటకు అయిన ఖర్చులను అట్టి వ్యక్తి నుండి ఈ చట్టము క్రింద ఆస్తి పన్ను బకాయివలె వసూలు చేయవలెను.

అనధికృతమైన అభివృద్ధిని ఆపివేయుటకు అధికారము.

116.(1) 114వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడినట్లుగా ఏదేని భూమి అభివృద్ధి లేదా భవనపు నిర్మాణమును కొనసాగించుచూ అయితే అది ఇంకా పూర్తి కానపుడు, కమిషనరు యజమానిపై మరియు అభివృద్ధిని చేపడుతున్న వ్యక్తిపై, ఉత్తర్వు అందజేయబడిన సమయము నుండి భూమి అభివృద్ధి నిలిపి వేయవలసిందిగా కోరుతూ సదరు ఉత్తరువును జారీ చేయవచ్చును అటు మీదట 115వ పరిచ్ఛేదపు ఉపరిచ్ఛేదములు (1) నుండి (4)ల యొక్క నిబంధనలు 115వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువుకు సంబంధించి వర్తించునట్లుగానే అట్టి ఉత్తరువుకు సంబంధించి వర్తించునంత మేరకు కూడా వర్తింప చేయవలెను.

(2) అట్టి ఉత్తరువు అందజేయబడిన తరువాత కూడ తన స్వంతమునకు లేదా యజమాని లేదా ఇతర వ్యక్తి తరఫున భూమి యొక్క అభివృద్ధిని సాగించుచున్న ఎవరేని వ్యక్తి భూమి లేదా భవన అభివృద్ధిని చేపట్టిన సమయమున రిజిస్ట్రేషను శాఖచే నిర్ధారించబడినట్లుగా భూమి యొక్క విలువలో ఇరవై శాతమునకు సమానమైన జరిమానాతోను మరియు కొనసాగుచున్న అపరాధము విషయంలో మొదటి అపరాధమునకు నేర నిర్ణయము చేయబడిన తరువాత అపరాధము కొనసాగుతున్న ప్రతి ఒక దినమునకు భూమి అభివృద్ధిని చేపట్టిన సమయంలో రిజిస్ట్రేషను శాఖచే నిర్ధారించబడినట్లుగా భూమియొక్క విలువలో ఒక శాతమునకు సమానమైన జరిమానతోనూ శిక్షింపదగియుండును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉత్తర్వును పురస్కరించుకొని అట్టి అభివృద్ధులు నిలిపి వేయబడనిచో, కమీషనరు లేదా ప్రాధికార సంస్థ యొక్క అధికారి లేదా సందర్భానుసారంగా సమర్థ ప్రాధికారి, అభివృద్ధిని ప్రారంభించిన వ్యక్తిని, అతని సహాయకులను మరియు పనివారలనందరిని సదరు అభివృద్ధి ప్రదేశము నుండి అభ్యర్థనలో నిర్దిష్టపరచబడునట్టి సమయం లోపల తొలగించుటకై ఎవరేని పోలీసు అధికారిని కోరవచ్చును, మరియు అట్టి పోలీసు అధికారి, అభ్యర్థనను పాటించవలెను.

(4) ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని అనధికృత అభివృద్ధిని లేదా నిర్మాణమును తొలగించుటకు లేదా కొనసాగింపును నిలిపి వేయు నిమిత్తం ఉత్తరువు చేయుటకు ముందు లేదా అటు పిమ్మట చట్టపు నిబంధనలకు నెరవేర్చు నిమిత్తం అట్టి అభివృద్ధిని లేదా ఆస్తిని లేదా పోలీసు సహాయాన్ని తీసుకొనుటకు ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారంగా కమిషనరుకు ఎప్పుడైనను శాసన సమ్మతమై ఉండవలెను.

(5) ఏదేని అభివృద్ధి లేదా ఆస్తి సీలు వేయబడినపుడు ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారంగా కమిషనరు, అట్టి అభివృద్ధిని లేదా ఆస్తిని తొలగించు లేదా కొనసాగింపును నిలుపుదల చేయునిమిత్తం, అట్టి సీలును తొలగించవలసినదని ఉత్తరువు చేయవచ్చును.

(6) ఉప-పరిచ్ఛేదము (4) క్రింద కమిషనరుచే చేయబడిన ఉత్తరువు వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, ఉత్తరువు తేదీ నుండి ఏడు దినముల లోపల ఆ ఉత్తరువుపై, 118వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ట్రిబ్యునలుకు, ఉత్తరువుపై అప్పీలును దాఖలు చేయవలెను.

(7) ఉప పరిచ్ఛేదము (4) క్రింద చేయబడిన ఉత్తరువుపై ఉప పరిచ్ఛేదము (6) క్రింద అపీలు దాఖలు చేయబడినపుడు, ట్రిబ్యునలు, తాను సబబని భావించునట్టి షరతులపై మరియు అట్టి కాలావధి పాటు ఉత్తరువు అమలును నిలిపివేయవచ్చును.

(8) ఈ పరిచ్ఛేదములో ఇతర విధంగా నిబంధించబడినవే తప్ప, ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పురస్కరించుకొని ఏదేని చర్య లేదా ఏదేని ఉత్తరువు చేయుట నుండి అవరోధించుచూ కమీషనరు పై వేయబడిన ఏదేని దావా, అపీలు, దరఖాస్తు లేదా నిషేదాజ్ఞ లేదా ఇతర సహాయమునకై ఏదేని శాసనిక చర్యను ఏ న్యాయ స్థానము స్వీకరించరాదు.

(9) ఉప పరిచ్ఛేదము (4) క్రింద కమీషనరుచే చేయబడిన ఉత్తరువు అంతిమమైనదిగాను మరియు నిశ్చయమైనదిగాను ఉండును.

(10) ఉప పరిచ్ఛేదము (4) క్రింద కమిషనరుచే చేయబడిన ఉత్తరువుపై ఎటువంటి అపీలు చేయబడని యెడల లేదా, మార్పులతోగాని మార్పులు లేకుండా గాని ఆ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు ఖాయపరచబడినపుడు ఉపపరిచ్ఛేదము (4) క్రింద చేయబడిన ఉత్తరువు అమలునకు కమిషనరు చర్యను తీసుకొనవలెను.

(11) ప్రాధికార సంస్థ లేదా కమీషనరుచే చేయబడిన ఉత్తరువు క్రింద తప్ప అట్టి సీలును ఏ వ్యక్తియు తొలగించరాదు.

ఖర్చుచేసిన వ్యయమును వసూలు చేయుట.

117. ఈ చట్టపు పరిచ్ఛేదములు 115 మరియు 116ల క్రింద కమిషనరుచే చేయబడిన ఏవేని వ్యయములను ఉపేక్షించిన వ్యక్తి నుండి లేదా ప్లాటు యజమాని నుండి రావలసి ఉన్న బకాయిగా పరిగణించబడవలెను.

భవన నిర్మాణ ట్రిబ్యునలు ఏర్పాటు.

118.(1) ప్రభుత్వము 114, 115 మరియు 116 పరిచ్ఛేదములలో పేర్కొనబడిన విషయములలో ఉత్పన్నమైన అపీళ్లను విచారించి, నిర్ణయించుటకు మరియు అట్టి ప్రక్రియ ననుసరించి చట్టము యొక్క నిబంధనలను ఉల్లంఘించుటకు సంబంధించిన అపరాధములను న్యాయనిర్ణయము చేయుటకు, మరియు విహితపరచబడునట్టి అపీళ్లకు సంబంధించినట్టి ఫీజులు లేదా జరిమానాలను వసూలు చేయుటకు (ఇందు ఇటు పిమ్మట "ట్రిబ్యునలు"గా పేర్కొనబడు) ఒక భవన నిర్మాణ ట్రిబ్యునలు లేదా ట్రిబ్యునళ్ళను ఏర్పాటుచేయవలెను.

(2) ట్రిబ్యునలు, ప్రభుత్వము నిర్ధారించునట్టి ఛైర్మన్ మరియు ఆరుగురికి మించనట్టి ఇతర సభ్యులతో కూడి యుండవలెను. సభ్యులు న్యాయ మరియు సాంకేతిక సభ్యులై ఉండవలెను.

(3) ఛైర్మన్ ఒకటి లేదా అంతకు మించిన ధర్మాసనములను ఏర్పాటు చేయవచ్చును ప్రతి ధర్మాసనము కనీసము ఇద్దరు సభ్యులతోకూడి వుండవలెను. వారిలో ఒకరు న్యాయ మరొకరు సాంకేతిక సభ్యులై ఉండవలెను.

(4) ఛైర్మన్ లేదా న్యాయ సభ్యుడు విహితపరచబడునట్టి అనుభవము కలిగియుండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ సర్వీసు సభ్యునిగా ఉండిన లేక నిర్వహించి యుండిన వ్యక్తి అయి ఉండవలెను.

(5) సాంకేతిక సభ్యుడు ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక సర్వీసులో పట్టణ మరియు గ్రామ ప్రణాళిక డైరెక్టరు హోదాలో పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన వ్యక్తి అయి ఉండవలెను.

(6) ప్రభుత్వము, ట్రిబ్యునలు ఛైర్మన్ మరియు ఇతర సభ్యులను నిర్ధారించునట్టి కాలావధికి మరియు అట్టి నిబంధనలు, షరతులపై నియమించవలెను మరియు వారి జీతభత్యములను అభివృద్ధి నిధి నుండి చెల్లించవలెను.

(7) ప్రభుత్వము, తాను సబబని భావించిన యెడల, ట్రిబ్యునలు యొక్క ఛైర్మనును లేదా ఎవరేని ఇతర సభ్యుడిని, అసమర్థత లేదా దుష్ప్రవర్తన కారణములపై లేదా ఏదేని వత్తిడి చేయు లేదా తగిన ఇతర కారణంపై తొలగించవచ్చును.

(8) ట్రిబ్యునలు, విహితపరచబడునట్టి నిబంధనలు మరియు షరతులపై నియమించబడినట్టి అధికారులు మరియు ఉద్యోగులతో కూడి వున్న సిబ్బందిని కలిగి ఉండ వలెను మరియు ట్రిబ్యునలు యొక్క వ్యయములు అభివృద్ధి నిధి నుండి చెల్లించబడవలెను.

(9) కాలపరిమితి చట్టము, 1963 (1963లోని 36వ కేంద్ర చట్టము) యొక్క భాగము-II మరియు III లలో అపీలుకు సంబంధించిన నిబంధనలు ఈ పరిచ్ఛేదము క్రింద దాఖలు చేయు ప్రతి అపీలుకు వర్తించును.

(10) ట్రిబ్యునలుకు అపీలు చేయుట కొరకు ఈ అధ్యాయములో చేయబడిన నిబంధనలలోని ఏ విషయములోను సివిలు న్యాయస్థానమునకు అధికారితా పరిధి ఉండదు.

## అధ్యాయము - 12

## ఫీజులు మరియు ఛార్జీల విధింపు, నిర్ధారణ మరియు వసూలుకు సంబంధించిన నిబంధనలు.

119.(1) ఈ చట్టపు నిబంధనలకును, వాటి క్రింద చేసిన నియమములకు లోబడి, ప్రాధికార సంస్థ ఇందులో ఇటుపిమ్మట:- అభివృద్ధి ఛార్జీల విధింపు.

(ఎ) భూమి లేక భవనము లేక రెండింటి వినియోగ మార్పిడిపై;

(బి) ఏదేని భూమి లేక భవనము లేక రెండింటి అభివృద్ధిని నిర్వర్తించుటపై.

అభివృద్ధి ఛార్జీలు అని పేర్కొనబడిన ఛార్జీలను విధించవచ్చును.

(2) అభివృద్ధి ఛార్జీల రేట్లు, వాటి నిర్ధారణ మరియు వసూలు విహితపరచబడిన విధముగా ఉండవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమున్నప్పటికినీ, కేంద్రప్రభుత్వ శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖలుచేపట్టు ఏదేని నిర్వహణ నిర్మాణం విషయంలో ఎట్టి అభివృద్ధి ఛార్జీలను విధించరాదు.

అభివృద్ధి ఛార్జీల నిర్ధారణ, వసూలు.

120.(1) ఈ చట్టము క్రింద అవసరమగు అనుమతి కొరకు ఏదేని భూమిలేదా భవనమును ఏదేని వినియోగమునకు లేదా వినియోగమును మార్పుచేయుటకు గురించిన ఏదేని అభివృద్ధి లేదా స్థాపన చేయుటను నిర్వర్తించుటకై ఉద్దేశించు ఏ వ్యక్తి అయినను, అట్టి అనుమతి నిమిత్తం అతను దరఖాస్తు చేసినను లేక చేయకపోయినను, మరియు అట్టి అభివృద్ధి లేదా ఏదేని అట్టి వినియోగమును ప్రారంభించుట లేదా మార్పుచేయు నిర్వహణను ప్రారంభించిన ఏ వ్యక్తి అయినను, ఆ విషయములో చెల్లించదగు అభివృద్ధి ఛార్జీలను నిర్ధారణ చేయుట కొరకు విహితపరచబడునట్టి గడువు లోపల మరియు అట్టి రీతిలో కమీషనరుకు దరఖాస్తు చేయవలెను.

(2) కమీషనరు అభివృద్ధి అనుమతి కొరకు ఏదేని దరఖాస్తును స్వీకరించిన తరువాత లేక అట్టి దరఖాస్తు ఏదియు చేయబడనిచో అట్టి చెల్లింపు చేయవలసియున్న వ్యక్తిపై నోటీసును జారీలు చేసి, వ్రాతపూర్వకంగా చెల్లించవలసిన అభివృద్ధి ఛార్జీలను గూర్చి తెలియజేయవలెను మరియు అట్టి చెల్లింపును ఏ తేదీ లోపల చేయవలెనో ఆ తేదీని నియతము చేయవలెను.

(3) ఏదేని భూమి, లేక భవనానికి సంబంధించి, వినియోగింపులో లేదా కార్యకలాపంలో లేదా చేర్పులు/పొడిగింపులలో కొత్త అభివృద్ధి ఛార్జీలు వర్తించు ఏ మార్పులు లేవను షరతుకు లోబడి, ఎవరేని వ్యక్తి, చెల్లించవలసిన అభివృద్ధి ఛార్జీలు అట్టి భూమి, లేక భవనంపై ప్రథమ ప్రభారమై యుండును.

(4) దశలవారీ అనుమతి యొక్క విడుదల తేదీ నాటికి అమలులో ఉన్న వర్తమాన ధరల ప్రకారం అభివృద్ధి ఛార్జీలను చెల్లించుటకు లోబడి, దశలవారీ అభివృద్ధి విషయంలో ప్రాధికార సంస్థ దశల వారి రీతిలో అభివృద్ధి ఛార్జీని చెల్లించుటకు అనుమతించవచ్చును.

(5) అభివృద్ధి ఛార్జీలు అవి వసూలు అయ్యే తేదీ వరకు జాప్యమైన కారణంగా అపరాధ వడ్డీతో సహా, అట్టి వ్యక్తి నుండిగాని, ఆ భూమి లేక భవనంపై అతని హితమునకు ఉత్తరాధికారియైన వ్యక్తి నుండి గాని భూమిశిస్తు బకాయిల వలె వసూలు చేయవలెను. అపరాధ వడ్డీని లెక్కించు నిమిత్తం, భారతీయ స్టేటు బ్యాంకుచే విధించబడుతున్నట్టి వడ్డీ రేట్లను అనుసరించవలెను.

యూజర్ ఛార్జీల విధింపు

121.(1) ప్రాధికార సంస్థచే కల్పించబడిన ఇతర మౌలిక సదుపాయములతో సహా వినియోగ సంస్థలు, సదుపాయములు, సేవలు లేక సౌకర్యముల ఏర్పాటుకొరకు భరించిన లేక భరించబోవు మూలధన, కార్యవర్తన మరియు నిర్వహణ వ్యయములను పూర్తిగా గాని లేక భాగతః గాని రాబట్టుకొనుటకు ప్రాధికార సంస్థ వాడకందారుల నుండి ఇందు ఇటు పిమ్మట యూజర్ ఛార్జీలుగా పేర్కొనబడు, ఛార్జీలకు విధించి వసూలు చేయవచ్చును.

(2) విధించవలసిన యూజర్ ఛార్జీ మొత్తం మరియు దాని నిర్ధారణ పద్ధతి విహితపరచబడినట్లుండవలెను.

(3) ప్రాధికార సంస్థ, తన అధికారితా పరిధిలో అంగీకారం కుదిరినట్టి నిబంధనలు మరియు షరతులపై ఏదేని వినియోగ, సదుపాయము, సేవ లేక సౌకర్యమును కల్పించు మరియు నిర్వహించు పనిని ఎవరేని వ్యక్తి లేదా లైసెన్సు పొందిన అభివృద్ధి దారునికి లేక అసోసియేషను లేక నిగమితమైనను కాకున్నను వ్యక్తుల నికాయముతో సహా ఏజెన్సీకి అప్పగించ వచ్చును. మరియు విహితపరచబడునట్టి నిబంధనలు మరియు షరతులకు లోబడి అట్టి లబ్ధిదారుల నుండి అట్టి యూజర్ ఛార్జీలను వసూలు చేయుటకు అనుమతించ వచ్చును.

(4) పైన పేర్కొనిన 120వ పరిచ్ఛేదపు నిబంధనలకు సంబంధించిన నిర్ధారణ మరియు అభివృద్ధి ఛార్జీల వసూలు అవసరమైన మార్పులతో ఈ పరిచ్ఛేదమునకు వర్తించును.

మౌలిక సదుపాయముల ప్రాజెక్టుల మూలధనం నిమిత్తం నిర్దిష్ట సెస్సును విధించుట.

122. ప్రాధికార సంస్థ నిర్దిష్టపరచునట్టి నిబంధనలు, మరియు షరతులపై నిర్దిష్ట మూలధనం అవసరమైనట్టి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అమలు చేయుట కొరకు నిర్దిష్ట సెస్సును విధించవచ్చును.

స్వాధీనం చేయు విలువకై అభివృద్ధి ఛార్జీ లేదా ఫీజు విధింపు ప్రభావం మున్నగు వాటిని విధించుట.

123.(1) ప్రాధికార సంస్థ లేదా ప్రభుత్వం లేదా మూడవ కక్షిదారు ప్రతిపాదించిన లేదా అమలు చేసిన ఒక కొత్త అభివృద్ధి వల్ల భూ యజమానులకు ప్రాప్తించగల మూల్య నిర్ధారణలో పెరుగుదల యొక్క కొంత వాటాను పొందుటకై విహితపరచబడునట్లు ప్రాధికార సంస్థ, అభివృద్ధి ఛార్జీ లేదా ఫీజు విధింపు ప్రభావం లేదా పట్టణ మౌలిక సదుపాయములను విధించవచ్చును.

(2) అంతేకాకుండా, ప్రతిపాదించిన లేదా అమలుపరచిన భూసమీకరణ పథకము లేదా పట్టణ ప్రణాళిక పథకము లేదా కొత్త రోడ్డు ఏర్పాటు లేదా ఏదేని ఇతర అభివృద్ధి యొక్క సామీప్య ప్రాంతం లోపల అభివృద్ధులపై ప్రాధికార సంస్థ, ఇతర ఫీజులు మరియు ఛార్జీలకు అదనముగా ప్రత్యేక ఫీజుని విధించవచ్చును.

## అధ్యాయము-13

## భూమి మరియు ఆస్తికి సంబంధించిన నిబంధనలు

ప్రాధికార సంస్థ ద్వారా ఆస్తి అర్జన.

124. ప్రాధికార సంస్థ, కొనుగోలు, మార్పిడి, కానుక, లీజు, తాకట్టు, సంప్రదింపుల ద్వారా లేదా ఏదేని శాసనము క్రింద అనుమతించదగు ఏదేని ఇతర విధానము ద్వారా స్థిర, చరాస్తిని ఆర్జించవచ్చును.

సంప్రదింపుల ద్వారా భూమి అర్జన.

125. విహితపరచబడినట్టి రీతిలో సంప్రదింపుల ద్వారా అట్టి మొత్తమును చెల్లించుట ద్వారా అంతేకాకుండా అంగీకరించబడునట్టి ఇతర నిబంధనలు, షరతులపై పరస్పర అంగీకారం ద్వారా ప్రాధికార సంస్థ భూమిని ఆర్జించవచ్చును.

2013లోని 30వ చట్టము క్రింద భూమి అర్జనకు అధికారం.

126. ఏదేని అభివృద్ధి ప్రణాళిక పథకము (డి.పి.ఎస్)లో అవసరమైనట్టి ప్రత్యేకించినట్టి లేదా వినియోగించినట్టి ఏదేని భూమిని, భూమి అర్జన, పునరావాసం మరియు సంప్రదింపుల చట్టము, 2013లోని సముచిత నష్టపరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క అర్థములో ప్రజాప్రయోజనము కొరకు అవసరమైన భూమిగా భావించవలెను, మరియు ప్రాధికార సంస్థగాని లేక ఇతర ప్రాధికార సంస్థగాని లేక కార్యనిర్వాహక యూనిటు యొక్క అభ్యర్థనపై ప్రభుత్వము సదరు భూమిని ఆర్జించవచ్చును.

భూమి అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు మరియు నిర్వహణ.

127. ప్రాధికార సంస్థ, రాజధాని ప్రాంత భూమి అభివృద్ధి బ్యాంకును ఏర్పాటుచేసి నిర్వహించవలెను. అందులో ఆర్జించిన, కేటాయించిన, కొనుగోలు చేసిన మరియు ఏదేని పద్ధతిలో పొందిన భూములన్నింటిని ఈ చట్టము యొక్క ఉద్దేశమును నెరవేర్చు విధముగా నిర్వహించి, రక్షించి, వినియోగించవలెను.

ప్రాధికార సంస్థకు ప్రభుత్వ భూమి బదిలీ.

128.(1) రాజధాని ప్రాంతంలోపల ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయుటకు ప్రాధికార సంస్థకు ప్రథమ హక్కు ఉండును. మరియు ప్రాధికార సంస్థకు అవసరమైన అట్టి భూమిని రాజధాని ప్రాంత భూమి అభివృద్ధి బ్యాంకుకు బదిలీ చేయవలెను.

(2) ప్రభుత్వము నిర్దిష్టమైన ఉత్తర్వుల ద్వారా, ప్రభుత్వము మరియు ప్రాధికార సంస్థ పరస్పరం అంగీకరించినట్టి నిబంధనలు, షరతులపై రాజధాని ప్రాంతములో ఉన్న అభివృద్ధి చేసిన మరియు అభివృద్ధి చేయని ప్రభుత్వ భూములను ప్రాధికార సంస్థ ఆధీనములోనుంచవలెను.

(3) అభివృద్ధి పథకములను చేపట్టుటకు లేక ప్రజా వినియోగ సంస్థలు, సదుపాయములు మరియు సౌకర్యముల కొరకు ఏదేని ప్రభుత్వ అసైన్డ్ భూములను విహితపరచబడునట్టి ప్రక్రియనను సరించి జిల్లా కలెక్టరుచే నిశ్చయించబడిన నష్టపరిహారం చెల్లించి ప్రాధికార సంస్థ స్వాధీనం చేసుకొనవచ్చును.

129. ప్రాధికార సంస్థ యజమాని యొక్క సమ్మతితో విహితపరచినట్టి రీతిలో భూమి ధరను చెల్లించుటకు బదులుగా అభివృద్ధి హక్కు ధృవపత్రము (డి.ఆర్.సి)ను జారీచేయడం ద్వారా బదిలి చేయదగిన అభివృద్ధి హక్కుల (టి.డి.ఆర్) మంజూరీ రూపేణా మౌలిక సదుపాయములు, సదుపాయములు మరియు సౌకర్యములను సమకూర్చుట కొరకు ప్రజా ప్రయోజనముల కొరకు భూమిని ఆర్జించవచ్చును: బదిలీచేయదగిన అభివృద్ధి హక్కుల ద్వారా భూమి ఆర్జన.

అయితే, బదిలీ చేయగల అభివృద్ధి హక్కును తత్సంబంధిత భూమి విలువలు మరియు రిజిస్ట్రేషన్ శాఖ రికార్డుల ప్రకారం దానికి సమానమైన, ఎగుమతి మరియు దిగుమతి ప్రాంతముల రెండింటి మొత్తమును బట్టి నిర్ణయించవచ్చును. అట్టి బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కును యజమాని దానిని అదనపు నిర్మిత స్థలముగా వినియోగించ వచ్చును లేదా విహితపరచబడునట్టి విధముగా తక్కువ అభివృద్ధి జరిగిన ప్రాంతములో వినియోగించుట కొరకు పూర్తిగాగాని లేదా అందులో కొంత భాగమును గాని ఎవరేని ఇతర వ్యక్తికి బదిలీ చేయవచ్చును, లేదా భవనములను నిర్మాణం చేయుట కొరకు నిర్వహించు అన్ని ఇతర నియమములు మరియు స్థాయీ ఉత్తర్వులను నెరవేర్చుటకు లోబడి అభివృద్ధి మంజూరు లేదా భవన నిర్మాణ మంజూరు నిమిత్తం ఫీజులు మరియు ఛార్జీలకు డబ్బును పొందవచ్చును.

130. ప్రభుత్వము ఆర్జించి, అభివృద్ధి చేసి గాని ప్రాధికార సంస్థకు లేదా చేయకుండా గాని బదిలీ చేయబడిన ఏదేని భూమిని లేదా ప్రాధికార సంస్థకు అన్యాక్రాంతం చేయబడిన ఏదేని ప్రభుత్వ భూమిని లేదా ప్రాధికార సంస్థకు చెందిన ఏదేని ఇతర స్థిరాస్తిని ఈ విషయమై అందునిమిత్తం చేసిన స్థాయీ ఉత్తర్వులననుసరించి వ్యయనము చేయవచ్చును. ప్రాధికార సంస్థచే భూమి మరియు ఇతర ఆస్తి వ్యయము.

## అధ్యాయము - 14
## వివిధ విషయములు

131.(1) ప్రాధికార సంస్థ తను ఎంపిక చేసుకున్న లేక రూపొందించినట్టి చిహ్నమును లేక ప్రతిరూపమును (ఈ పరిచ్ఛేదములో ప్రాధికార సంస్థ చిహ్నముగా పేర్కొనబడును) ఉపయోగించుకొను విశిష్ట హక్కును కలిగియుండవలెను. ప్రాధికార సంస్థ చిహ్నము.

(2) ప్రాధికార సంస్థ యొక్క అనుమతి లేకుండా సంస్థ చిహ్నమును లేక ప్రతిరూపమును, లేక సంస్థ చిహ్నమును పోలియున్న చిహ్నమును ఉపయోగించు, మోసగించగల వ్యక్తి దోషస్థాపితుడైన మీదట పదివేల రూపాయలకు మించని జరిమానా తోను లేక ఆరు నెలలకు మించని కారావాసముతోను లేక రెండింటితోను శిక్షింపబడవలెను.

132(1) ప్రాధికార సంస్థ లేక ఈ విషయములో ప్రాధికార సంస్థచే ప్రాధికారమీయ బడిన ఎవరేని ఉద్యోగి, గణాంక సమాచారమును పొందు నిమిత్తం 133వ పరిచ్ఛేదములో తెలిపిన రీతిగా ఎవరేని వ్యక్తిని నోటీసు ద్వారా, ప్రాధికార సంస్థకు అవసరమైన అట్టి విషయములకు సంబంధించిన మరియు ఆ వ్యక్తికి తెలిసియున్న లేక అతని అభిరక్షలో లేక సమాచారమును సమర్పించుట.

అతని నియంత్రణ క్రింద ఉన్న అట్టి వివరములను లేక సమాచారమును నోటీసులో తెలిపిన గడువులోపల ప్రాధికార సంస్థకు లేక ప్రాధికారము పొందిన ఉద్యోగికి సమర్పించవలసినదిగా కోరవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని వివరములను లేక సమాచారమును సమర్పించవలసినదిగా కోరబడిన ఎవరేని వ్యక్తి:-

(ఎ) నోటీసులో తెలిపిన గడువు లోపల అట్టి వివరములను లేక సమాచారమును సమర్పించుటకు బుద్ధి పూర్వకముగా తిరస్కరించిన యెడల లేక తగిన కారణము లేకుండా (ఋజావు చేయవలసిన బాధ్యత అతనిపై ఉండును) ఉపేక్షించిన యెడల, లేక

(బి) వివరములను లేక సమాచారమును ఇవ్వవలసినదిగా నోటీసులో తెల్పిన ఏదేని విషయమునకు సంబంధించి ఏదేని తప్పుడు వివరములను లేక తప్పుడు సమాచారమును బుద్ధిపూర్వకముగా సమర్పించిన లేక సమర్పించినట్లు చేసిన యెడల.

అట్టి వ్యక్తి అపరాధమునకు పాత్రుడై రూ.పది వేల రూపాయలకు మించని జరిమానాతోను లేక ఆరు నెలలకు మించని కాలావధికి కారావాసముతోనూ, లేక రెండింటితోనూ శిక్షింపబడవలెను.

(3) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియూ, ప్రాధికార సంస్థకు లేక ఈ విషయములో ప్రాధికారము పొందిన ఎవరేని ఉద్యోగికి, ఏదేని ప్రభుత్వ శాఖను దాని కర్తవ్య నిర్వహణలో పొందిన, దాని ఆధీనములోనున్న ఏదేని వివరములను లేక సమాచారమును సమర్పించవలసిందిగా కోరుటకు ప్రాధికార సంస్థకు లేక ప్రాధికారము పొందిన ఎవరేని ఉద్యోగికి ప్రాధికారమువీయదు.

నోటీసును అందజేయుట.

133.(1) ఉపపరిచ్ఛేదము (5)కు లోబడి, నోటీసును ఈ క్రింద తెల్పిన రీతిలో అందజేయవచ్చును.

(ఎ) వైయక్తిక వ్యక్తి విషయంలో,-

(i) వ్యక్తిగతముగా ఆ వ్యక్తికి బట్వాడా చేయుట ద్వారా;

(ii) ఆ వ్యక్తి సాధారణముగా లేక చివరి సారిగా నివసించుచున్నట్లు తెలిసిన నివాస స్థలము చిరునామా వద్ద నివసించుచున్నట్లు భావించబడిన వయోజనుడైన వ్యక్తికి ఇచ్చుట లేక ముందు చెల్లించిన రిజిష్టరు పోస్టు ద్వారా పంపుట ద్వారా;

(iii) సాధారణముగా లేక చివరిసారిగా తెలిసిన ఆ వ్యక్తికి చెందిన వ్యాపార స్థలము చిరునామా వద్ద అందు ఉద్యోగములోనున్నట్లు భావించబడు పయోజనమవైన వ్యక్తికి ఇచ్చుట లేక ముందు చెల్లించిన రిజిష్టరు పోస్టు ద్వారా పంపుట ద్వారా;

(iv) ఆ వ్యక్తి సాధారణముగా లేక చివరిసారిగా తెలిసిన ఆ వ్యక్తి నివాస స్థలము లేక వ్యాపార స్థలము వద్ద ప్రముఖముగా కనిపించునట్టి స్థలములో నోటీసును అంటించుట ద్వారా;

(v) ఆ వ్యక్తికి దస్తావేజులను అందజేయుటకై ప్రాధికార సంస్థకు చివరిసారిగా తెల్పిన ఈమెయిల్ చిరునామాకు ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థ ద్వారా నోటీసును పంపుట ద్వారా;

(బి) పరిమిత భాగస్వామ్య బాధ్యత కానట్టి, భాగస్వామ్య సంస్థ విషయములో,-

(i) ఎవరేని భాగస్వామికి లేక కార్యదర్శి లేక ఇతర అధికారికి అందజేయుట ద్వారా;

(ii) భారతదేశంలో భాగస్వామ్య వ్యాపార ప్రధాన స్థలము లేక చివరి సారిగా తెలిసిన స్థలము వద్ద వదిలి వెళ్ళుట లేక ముందు చెల్లింపుపై రిజిష్టరు పోస్టు ద్వారా పంపుట ద్వారా;

(iii) భారత దేశంలో భాగస్వామ్య వ్యాపార ప్రధాన స్థలము లేక చివరి సారిగా తెలిసియున్న స్థలము వద్ద నిర్వహించబడుచున్న ఫ్యాక్స్ నంబరుకు ఫ్యాక్స్ ద్వారా పంపుట ద్వారా;

(iv) ఆ భాగస్వామ్య సంస్థకు దస్తావేజులను అందజేయుటకై ప్రాధికార సంస్థకు చివరిసారిగా తెల్పిన ఈమెయిల్ చిరునామాకు ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థ ద్వారా నోటీసులను పంపుట ద్వారా; మరియు

(సి) పరిమిత బాధ్యతగల భాగస్వామ్య సంస్థ లేక ఏదేని ఇతర నిగమ నికాయము విషయములో, -

(i) నిగమ నికాయమునకు చెందిన కార్యదర్శి లేక అట్టి ఇతర అధికారికి, లేక పరిమిత బాధ్యతగల భాగస్వామ్య సంస్థ యొక్క మేనేజరు లేక ఆ సంస్థ తరపున నోటీసుకు సంబంధించిన అట్టి వ్యాపార నియంత్రణ యాజమాన్యం పై అధికారములు కలిగిన ఏవరేని వ్యక్తికి బట్వాడా చేయుట ద్వారా;

(ii) భారతదేశములో పరిమిత బాధ్యతగల భాగస్వామ్య సంస్థ లేక నిగమ నికాయము యొక్క రిజిష్టరు కార్యాలయము లేక ప్రధాన వ్యాపార స్థలము వద్ద వదిలి వెళ్ళుట లేక ముందు చెల్లింపు పై రిజిష్టరు పోస్టు ద్వారా పంపుట ద్వారా;

(iii) భారత దేశంలో లేక ఎక్కడైనను పరిమిత బాధ్యతగల భాగస్వామ్య సంస్థ లేక నిగమ నికాయము యొక్క రిజిష్టరు కార్యాలయము లేక ప్రధాన వ్యాపార స్థలము వద్ద నిర్వహించబడుచున్న ఫ్యాక్స్ నంబర్‌కు ఫ్యాక్స్ ద్వారా పంపుట:

(iv) పరిమిత బాధ్యతగల భాగస్వామ్య సంస్థ లేక ఇతర నిగమ నికాయమునకు చివరిసారిగా తెలిపిన ఈమెయిల్ చిరునామాకు ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థ ద్వారా నోటీసును పంపుట ద్వారా.

(2) నోటీసు ఎవరికి అందజేయవలసి యున్నదో అట్టి వ్యక్తికి భారతదేశం లోపల ఏజెంటు ఉన్నయెడల, ఆ ఏజెంటుకు నోటీసును బట్వాడా చేయవచ్చును.

(3) ఏదేని ఆవరణలోని ఆక్రమణదారుకు నోటీసు అందజేయవలసియున్నప్పుడు అట్టి నోటీసును,-

(ఎ) ఆ ఆవరణలోనున్న వయోజన వ్యక్తికి బట్వాడా చేయుట ద్వారా లేక తగిన విధముగా అట్టి నోటీసును అందజేయుటకు ఆ ఆవరణలో అట్టి వ్యక్తి ఎవరు లేనియెడల ఆ ఆవరణ యొక్క ప్రముఖమైన భాగములో సదరు నోటీసును అంటించుట ద్వారా అందజేయవచ్చును; మరియు

(బి) ఆ ఆవరణలోనున్న ఆక్రమణదారు చిరునామాను సవివరముగా ఇతర పేర్లు లేకుండా, రాసి పంపిన యెడల దానిని తగిన విధముగా పంపినట్లు భావించవలెను.

(4) ఎవరేని వ్యక్తికి అందజేయవలిసియున్న ఏదేని నోటీసు,

(ఎ) రిజిష్టరు పోస్టు ద్వారా ఎవరేని వ్యక్తికి పంపినప్పుడు అది బట్వాడా కాకుండా తిరిగివచ్చినను లేకున్నను అది సాధారణ పోస్టులో పంపబడినపుడు అది అందజేయబడు సమయమునకు అట్టి నోటీసు అందజేయబడినట్లు భావించవలెను. మరియు ఆ నోటీసు అందజేసినట్లు ఋజువు చేయుటలో, నోటీసు ఉన్న కవరుపై సరియైన చిరునామా, స్టాంపులు, రిజిష్టరు పోస్టు ద్వారా పోస్టు చేయుట సరిపోవును.

(బి). ఎవరేని వ్యక్తికి సాధారణ పోస్టులో పంపబడినప్పుడు ఎవరి చిరునామా పై పంపబడినదో ఆ వ్యక్తికి, సాధారణ పోస్టు మాదిరిగా అందజేయబడు తేదీన, అది అందినట్లుగా భావించవలెను.

(సి) చివరిసారిగా తెలిపియున్న నివాస స్థలము, వ్యాపార స్థలము లేక రిజిష్టరు కార్యాలయము లేక ప్రధాన వ్యాపార స్థలము వద్ద నిర్వహించబడుచున్న

ఫ్యాక్స్ మిషను నంబరుకు ఫ్యాక్స్ ద్వారా పంపబడినప్పుడు అట్లు పంపిన ఫ్యాక్స్ మిషనుతో అవతలి ఫ్యాక్స్ మిషనులోనికి చేరినట్లు ఒక సమాచారం సూచించబడుటకు లోబడి, ఆ నోటీసు ఎవరికి ఉద్దేశింపబడినదో ఆ వ్యక్తికి అదే రోజున అందినట్లుగా భావించవలెను.

(డి) ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థ ద్వారా ఈమెయిల్ చిరునామాకు పంపబడినపుడు, అట్టి సమాచార వ్యవస్థలో ఈమెయిల్ చిరునామాను చేర్చిన సమయములోనే ఈ వ్యక్తికి అందజేసినట్లుగా భావించవలెను.

(5) ఈ పరిచ్ఛేధము క్రింద ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థ ద్వారా నోటీసును అందజేయుటలో సదరు వ్యక్తి లేక సంస్థ తన ఈమెయిల్ చిరునామాను ఇచ్చినట్లయితేనే అట్లు పంపుట ప్రభావము కలిగియుండును.

134(1) రాజధాని ప్రాంతములోని పోలీసు కమీషనర్లు లేక పోలీసు సూపరింటెండెంట్లు ఈ చట్టము యొక్క నిబంధనలను నిర్వహించుటకు లేక అమలుపర్చుటకు లేక ప్రజా శాంతిని కాపాడుటకు కమీషనరుకు అవసరమైన సహాయమును అందజేయవలెను. పోలీసు అధికారుల అధికారములు, కర్తవ్యములు.

(2) ప్రాధికార సంస్థ నుండి ఫిర్యాదు అందిన మీదట, ఎవరేని పోలీసు అధికారి, అతని అభిప్రాయములో, ఈ చట్టమునకు వ్యతిరేకముగా లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమము, వినియమము, లేక స్థాయీ ఉత్తర్వునకు వ్యతిరేకముగా ఏదేని అపరాధము చేసిన ఎవరేని వ్యక్తిని అరెస్టు చేయవచ్చును.

(3) ఆ విధముగా అరెస్టు అయిన ఏ వ్యక్తిని సమీప మెజిస్ట్రేటు యొక్క ఉత్తర్వు లేకుండా, అరెస్టు చేసిన స్థలము నుండి మెజిస్ట్రేటు న్యాయ స్థానమునకు ప్రయాణించుటకు పట్టు సమయమును మినహాయించి అరెస్టు సమయము నుండి 24 గంటల సమయమునకు మించి అభిరక్షయందు ఉంచరాదు.

(4) ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమము, వినియమము లేక స్థాయీ ఉత్తర్వుకు వ్యతిరేకముగా అపరాధము జరుపుటకు ప్రయత్నించుటపై కమీషనరుకు వెంటనే సమాచారమును అందజేయుట మరియు శాసనపరంగా విధులను నిర్వర్తించుటలో ప్రాధికార సంస్థ యొక్క ఉద్యోగులందరికి సహాయపడుట పోలీసు అధికారులందరి బాధ్యత అయి ఉండును.

135(1) ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక చట్టము, 1920 లేక గ్రేటరు హైదరాబాదు పురపాలక కార్పొరేషన్ చట్టము, 1955, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 లేదా ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) చట్టము, 1975 లేక విజయవాడ పురపాలక కార్పొరేషను చట్టము, 1981 లేదా ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1994; ఇతర శాసనముల ప్రభావము.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టము, 1994 లేక ఏదేని ఇతర శాసనములలో ఏమున్నప్పటికినీ, ఈ చట్టము యొక్క నిబంధనలు అట్టి శాసనములన్నింటిని అధిగమించు ప్రభావమును కలిగియుండును ఈ చట్టము ఇతరశాసనములకు అదనంగా ఉండును కానీ, వాటికి విరుద్ధము కాదు.

(2) ఈ చట్టము క్రింద ఈయబడిన ఏదేని అభివృద్ధి అనుమతి, నిరభ్యంతర ధృవీకరణ పత్రము లేక ఇతర క్లియరెన్సును ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోణం నుండి పరిశీలించవలెను మరియు భూమిశిస్తు శాసనముల క్రింద యాజమాన్యపు హక్కులు ఒనగునట్లుగాను లేక యాజమాన్యపు హక్కులు భంగపరచునట్లుగాను అన్వయించరాదు. ఏదైనా యాజమాన్యపు వివాదములు లేక అవకతవకల నుండి ప్రాధికార సంస్థను విముక్తి చేయవలెను.

(3) ఒకసారి అభివృద్ధి అనుమతి ఇచ్చిన తర్వాత భూమిని అభివృద్ధిపరచు హక్కును భూమిని ఆర్జించు మరియు ఆక్రమించు ఎవరైనను ఆ దిశగా వినియోగించవచ్చును. అభివృద్ధి అనుమతి మంజూరీలో నిర్దిష్టషరతును చేర్చిననే తప్ప, దరఖాస్తు చేయుచున్న వ్యక్తికే అది పరిమితము కాదు.

(4) (ఎ) (ప్లాటు లేదా నిర్మాణము యొక్క లే-అవుట్ లేదా ఉపవిభజన కొరకు) ఏదేని భూమి లేదా భవనము అభివృద్ధి విషయమునకు సంబంధించి లేదా ఏదేని భూమి లేక భవనము వినియోగమునకు లేదా మార్పు చేయుటకు చట్టం క్రింద అనుమతిని పొందినపుడు, అట్టి ఏదేని ఇతర శాసనము క్రింద కోరబడిన అనుమతి, ఆమోదం లేదా మంజూరును పొందలేదనే కారణమున మాత్రమే చేపట్టినట్టి అభివృద్ధి శాసన విరుద్ధముగా చేసినట్లు లేదా నెరవేర్చినట్లుగా భావించరాదు

(బి) (ప్లాటు లేదా నిర్మాణము యొక్క లే-అవుట్ లేదా ఉపవిభజన కొరకు) ఏదేని భూమి లేదా భవనము అభివృద్ధి విషయమునకు సంబంధించి అభివృద్ధి కొరకు లేదా ఏదేని భూమి లేక భవనము వినియోగమునకు లేదా వినియోగపు మార్పునకు చట్టం క్రింద అనుమతిని పొందినపుడు, అట్టి ఏదేని ఇతర శాసనము క్రింద అభివృద్ధి కొరకు కోరబడిన అనుమతి, ఆమోదం లేదా మంజూరును పొందినంత మాత్రమున చేసినట్టి అభివృద్ధి లేదా చేపట్టిన మార్పు శాసనపూర్వకముగా జరిగినట్లు భావించరాదు.

బహిరంగ నోటీసును తెలియపరచుట.

136. ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన నియమములు లేక స్థాయీ ఉత్తర్వుల క్రింద ఇచ్చిన ప్రతి బహిరంగ నోటీసు వ్రాతపూర్వకముగా ఉండవలెను మరియు దాని వలన ప్రభావితమగు ప్రాంతములో విస్తృతంగా తెలియజేయుటకు ఆ ప్రాంతంలోని ముఖ్యమైన బహిరంగ స్థలములలో నోటీసు నకళ్ళను అంటించుట ద్వారాను, ప్రాధికార సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచుట ద్వారా మరియు స్థానిక వార్తా పత్రికలలో ప్రకటించు ద్వారా తెలియపరచవలెను.

నోటీసులు మొదలైన వాటిలో తగిన గడువును నిర్ణయించుట.

137 ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమము లేక స్థాయీ ఉత్తర్వు క్రింద జారీ చేయబడిన ఏదేని నోటీసు, ఉత్తర్వు లేక ఇతర దస్తావేజులో ఏదేని చేయుటకు కోరబడినప్పుడు, ఈ చట్టము క్రింద లేదా దాని క్రింద చేయబడిన నియమము లేక స్థాయీ ఉత్తర్వులో అట్లు చేయుటకు ఎట్టి సమయమును నిర్దిష్టపరచనప్పుడు, సదరు నోటీసు, ఉత్తర్వు లేక ఇతర దస్తావేజులో అట్లు చేయుటకు అవసరమైన యుక్తమైన గడువును నిర్దిష్టపరచవలెను.

ప్రాధికార సంస్థయొక్క అధికారులను అడ్డగించుట.

138 ప్రాధికార సంస్థ యొక్క అధికారిని లేక ఏజెంటును ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన ఏదేని వినియమము క్రింద అతని కర్తవ్యమును నిర్వర్తించుటలో అడ్డగించు, గాయపరుచు లేక ఆటంకపరుచు ఎవరేని వ్యక్తి, అపరాధము చేసిన వాడై రూ.10,000 (పదివేల రూపాయలు) లకు మించని జరిమానాతోనూ లేక మూడు మాసముల వరకు ఉండగల కాలావధికి కారావాసముతోను లేక రెండింటితోనూ శిక్షింపబడదగియుండును.

అభియోగము నడుపుట, మెజిస్ట్రేటు అధికారము మొదలగునవి.

139(1) ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధము కొరకు కమీషనరు యొక్క పూర్వానుమతితో తప్ప ఎట్టి అభియోగమును నడుపరాదు.

(2) ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమును మొదటి తరగతి మేజిస్ట్రేట్ స్థాయి కంటే తక్కువ హోదాగల ఏ న్యాయ స్థానము విచారణ జరుపరాదు.

(3). క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973లోని 32వ పరిచ్ఛేధములో ఏమి ఉన్నప్పటికిని, మొదటి తరగతి మెజిస్ట్రేట్ న్యాయస్థానమునకు సదరు పరిచ్ఛేధము క్రింద దాని అధికారమునకు అధనంగా ఈ చట్టము క్రింద ప్రాధికారమీయబడిన ఏదేని శిక్షను విధించుట న్యాయసమ్మతమై ఉండును.

అందజేసిన సమాచారములో తప్పులకు, వదిలివేతలకు బాధ్యతను మినహాయించుట.

140 ప్రజల కొరకు ఒక సేవను ఏర్పాటు చేసి దానికి సంబంధించిన సమాచారమును నిర్ణీత ఫీజు చెల్లింపుపై అందజేసినప్పుడు, అట్టి సమాచారములో కనిపించు ఎటువంటి స్వభావముదైననూ, ఏదేని తప్పిదము లేక వదలివేత కారణముగా ప్రజలకు కలిగిన ఏదేని నష్టము లేక చెరుపునకు, అట్టి ఉద్యోగులు వారి సాధారణ కర్తవ్య నిర్వహణతో, విశ్వాసముతో చేసిన యెడల ప్రాధికార సంస్థ గానీ, అట్టి సమాచారమును అందించుటలో నిమగ్నమైన దాని ఉద్యోగులు గానీ బాధ్యులు కారాదు.

నిగమ నికాయముచే అపరాధము.

141. ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన ఏదేని వినియముల క్రింద ఒక నిగమ నికాయము అపరాధము చేసినప్పుడు, మరియు ఆ నిగమ నికాయము యొక్క డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి అట్టి హోదాలో వ్యవహరించుచున్న ఎవరేని వ్యక్తి యొక్క అనుమతితో లేక ఉపేక్షణ వలన లేక వారి పై ఆపాదించగల ఒక చర్య లేక అతిక్రమణ వలన జరిగినదని నిరూపించబడిన యెడల, అతడు మరియు నిగమ నికాయము కూడా అట్టి అపరాధమునకు పాత్రుడై అతని పై చర్యను కొనసాగించి తదనుసారముగా శిక్షింపబడవలెను.

జరిమానాలను ప్రాధికార సంస్థకు చెల్లించుట.

142. ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన వినియమముల క్రింద, అపరాధమును విధించిన జరిమానాలన్నింటిని ప్రాధికార సంస్థ యొక్క అభివృద్ధి నిధికి చెల్లించవలెను.

అపరాధములను రాజీ చేయుట.

143(1) ప్రాధికార సంస్థ, తనకు గల విచక్షణతో, ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన ఏవేని వినియమముల క్రింద రాజీ చేయగల అపరాధముగా విహితపరచిన ఏదేని అపరాధమును, అపరాధము చేసినట్లు తగు విధముగా అనుమానింపబడిన వ్యక్తి నుండి ఐదువేల రూపాయలకు మించని మొత్తమును వసూలు చేయుట ద్వారా రాజీ చేయవచ్చును.

(2) అట్టి మొత్తమును చెల్లించిన పిదప, ఆ అపరాధమునకు సంబంధించి అట్టి వ్యక్తి పై తదుపరి చర్య తీసుకొనరాదు.

(3) ప్రాధికార సంస్థ, ప్రభుత్వ ఆమోదముతో, రాజీ చేయదగిన అపరాధములను విహితపర్చుట కొరకు వినియములను చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద వసూలు చేసిన మొత్తములన్నింటిని ప్రాధికార సంస్థకు చెల్లించవలెను.

మినహాయింపు.

144(1) ఈ చట్టము యొక్క నిబంధనలలో ఏమి ఉన్నప్పటికినీ, ప్రభుత్వము ఎవరేని వ్యక్తిని లేక వ్యక్తుల వర్గమును ఈ చట్టము యొక్క ఏవేని లేక అన్ని నిబంధనల నుండి మినహాయించవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏ ఉత్తర్వునైనను, దానిని అధికారిక గెజెటులో ప్రచురించిన వెంటనే సాధ్యమయినంత త్వరగా రాష్ట్ర శాసనమండలి సమక్షంలో సమర్పించవలెను

ఈ చట్టము యొక్క అర్థాన్వయము.

145 ఈ చట్టము యొక్క నిబంధనలను లేక ఈ చట్టము క్రింద చేయబడిన నియమములు లేక స్థాయీ ఉత్తర్వులు లేక ఏదేని ఇతర చట్టమును అర్థాన్వయము చేయుటలో ఏదేని అభిప్రాయభేదము ఉత్పన్నమైన యెడల, దాని పై ప్రభుత్వ అర్థాన్వయ వ్యాఖ్యానము లేక నిర్ణయము అంతిమమై ఉండును.

**శాసనిక చర్యలకు అడ్డంకి.**

146 ఈ చట్టము లేక దాని క్రింద చేసిన నియమములు లేక స్థాయీ ఉత్తర్వుల క్రింద లేక వాటిననుసరించి చేసిన లేక చేసినట్లు అనిపించు చర్యపై ప్రభుత్వముపై, లేక ప్రాధికార సంస్థ పై లేక అధికారి లేక వ్యక్తి పై ఎట్టి దావా, అభియోగము లేక ప్రోసీడింగు ఉండరాదు.

**అధికారిత పరిధి వెలుపల ఉంత సరిహద్దు మరియు రాజధాని ప్రాంతంలో స్థానిక సంస్థల అధికారముల రద్దు.**

147 ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయబడిన మీదట, ఈ చట్టములో చేసిన నిబంధనలకు సంబంధించినంత వరకు పరిపాలన, స్థానిక సంస్థ యొక్క నియంత్రణ మరియు అధికారిక పరిధి నుండి రద్దగును.

**రాజధాని ప్రాంతపు సరిహద్దు ప్రాంతము.**

148.(1) ప్రభుత్వము, ఈ చట్టపు 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (26) క్రింద విహితపరచబడినట్టి రీతిలో అధిసూచన ద్వారా, రాజధాని ప్రాంతమునకు ఆనుకొని ఉన్న దాని వెలుపలి ప్రాంతమును, రాజధాని ప్రాంతము యొక్క అన్ని వైపుల నిర్దిష్టపరచబడిన దూరం లోగల గ్రామాలు లేదా, వాటిని కలిగి ఉన్న ప్రాంతమును ప్రాధికార సంస్థ తాను ఉచితమని భావించునట్టి విధముగా, దాని యొక్క సరిహద్దు ప్రాంతముగా ప్రఖ్యానించ వచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ప్రాంతమును సరిహద్దు ప్రాంతంగా ప్రఖ్యానించిన మీదట,-

(ఎ) ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, దాని సరిహద్దు ప్రాంతమునకు కూడా అది ప్రాధికార సంస్థగా ఉండవలెను; మరియు

(బి) ప్రాధికార సంస్థ, కార్యనిర్వాహక కమిటీ మరియు కమీషనరు యొక్క అధికారములు మరియు కృత్యములు సరిహద్దు ప్రాంతమునకు విస్తరించును.

(3) సరిహద్దు ప్రాంతంలోని అభివృద్ధులను క్రమబద్ధంచేయుటలో, ప్రాధికార సంస్థ, ఈ చట్టపు నిబంధనలననుసరించి సరిహద్దు ప్రాంతం కొరకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయవలెను.

**ప్రభుత్వము ద్వారా ప్రాధికార సంస్థల విఘటన మొనర్చుట.**

149.(1) ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన ప్రాధికార సంస్థను స్థాపించిన ప్రయోజనముల విషయంలో ప్రభుత్వం సంతృప్తి చెందిన యెడల, అది ఆశించిన లక్ష్యాలను తగినంత సమర్థవంతంగా సాధించినందున, దానిని ఇంకా కొనసాగించడం అనవసరమని ప్రభుత్వం భావించిన యెడల, అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచబడినట్టి తేదీ నుండి సదరు ప్రాధికార సంస్థను విఘటన మొనర్చవచ్చును. అటు మీదట సదరు ప్రాధికార సంస్థ, తదనుసారంగా విఘటన మొనర్చబడినట్లు భావించవలెను.

(2) సదరు తేదీ నుండి,-

(ఎ) ప్రాధికార సంస్థలో నిహితమై ఉన్న లేదా దానిచే విడుదల చేయదగు అన్ని ఆస్తులు, నిధులు మరియు బకాయిలు ప్రభుత్వంలో నిహితం చేయబడి లేదా దానిచే విడుదల చేయబడదగి ఉండవలెను;

(బి) ప్రాధికార సంస్థ వద్ద గల ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ భూములను పరిష్కారం నిమిత్తం ప్రభుత్వమునకు తిరిగి వాపసు చేయవలెను;

(సి) ప్రాధికార సంస్థచే అమలువేయబడదగు అన్ని బాధ్యతలు, ప్రభుత్వముచే నిర్వహించబడవలెను; మరియు

(డి) ప్రాధికార సంస్థ ద్వారా పూర్తిగా నెరవేర్చబడనట్టి ఏదేని అభివృద్ధి పనిని, ఖండము (ఎ)లో నిర్దేశించబడిన ఆస్తులు, నిధులు మరియు బకాయిలు, మరియు ప్రాధికార సంస్థ యొక్క కృత్యములను ప్రభుత్వము నెరవేర్చ వలసిఉండును.

గోప్యనీయత మరియు మేధోసంపత్తి హక్కులు

150. ప్రాజెక్టును అమలుపర్చుటకు సంబంధించిన డిజైన్లు గోప్యనీయమై ఉండును. మరియు ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ దానిపై పూర్తి మేధోసంపత్తి హక్కులను కలిగియుండును.

ప్రభుత్వముచే అధికారముల ప్రత్యాయోజనము.

151. ప్రభుత్వము, 61వ పరిచ్ఛేధము నుండి 107వ పరిచ్ఛేధములలోనిర్దిష్టపరిచిన తన కృత్యములతో అధికారములలో ఒకటి లేక అంతకన్నా ఎక్కువ వాటిని అధిసూచన ద్వారా ప్రాధికార సంస్థకు ప్రత్యాయోజనము చేయవచ్చును.

పరివర్తనకాలిక నిబంధనలు.

152. ఆస్తులు, అప్పులు, కృత్యములు మరియు మునుపటి ప్రాధికార సంస్థ ఉద్యోగుల బదిలీకి సంబంధించి నాల్గవ అనుసూచిలో పొందుపరచిన నిబంధనలు మరియు ఐదవ అనుసూచిలోని పరివర్తనకాలిక మరియు వ్యావృత్తుల నిబంధనలు అమలులో ఉండును.

డా. పి. నారాయణ

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి,

పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి

## మొదటి అనుసూచి

(5వ పరిచ్ఛేదమును చూడుము)

### ప్రాధికార సంస్థ యొక్క కార్యకలాపములు

1. **తాత్కాలిక చైర్మను లేదా వైస్-చైర్మను.** అనారోగ్య కారణంగా లేక ఇతర విధంగా తాత్కాలికంగా అశక్తుడైనపుడు లేక చైర్మను లేక సందర్భానుసారముగా వైస్-చైర్మను భారత దేశము నుండి తాత్కాలికముగా హాజరులో లేనపుడు, చైర్మను, వైస్-చైర్మనును తాత్కాలిక చైర్మనుగాను లేక ఎవరేని సభ్యుడిని తాత్కాలిక వైస్-చైర్మనుగాను నియమించవచ్చును.

2. **సభ్యుని పదవిని ఖాళీ చేయుట.** ఒక సభ్యుడు ఏ విధముగానైననూ అనర్హుడైనపుడు ప్రాధికార సంస్థ యొక్క సభ్యత్వము నుండి ఖాళీ చేయవలెను.

3. **సభ్యత్వము నుండి అనర్హత:** ఏ వ్యక్తియైననూ , -

(ఎ) మానసికముగా అశాంతతతో మరియు తనంతట తానుగా లేదా తన కార్యక్రమాలను నిర్వహించుకోలేని అశక్తతతో ఉన్నప్పుడు ;

(బి) అనున్ముక్త దివాళాదారునిగా లేదా ఋణదాతలతో కూడి ఏదైన ఏర్పాటు చేసుకున్నపుడు;

(సి) అపరాధమునకు దోష స్థాపితుడైనపుడు,

సభ్యునిగా నియమింపబడుటకు లేదా కొనసాగింపబడుటకు అనర్హుడగును.

4. **సభ్యుల యొక్క హితమును తెలుసుకొనవలెను.-**

(1) ప్రాధికార సంస్థ యొక్క వ్యవహారము లేక ప్రాజెక్టులో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా ఏ విధమైన హితమును కలిగియున్న సభ్యుడు, తనకు తెలిసియున్న సంబంధిత నిజములన్నింటిని ప్రాధికార సంస్థ యొక్క మొదటి సమావేశంలో వెల్లడి చేయవలెను.

(2) ఉప పరిచ్ఛేదము (1) క్రింద వెల్లడి చేయబడిన వాటిని ప్రాధికార సంస్థ యొక్క సమావేశపు మినిట్స్‌లో నమోదు చేసిన పిదట ఆ సభ్యుడు -

(ఎ) ఆ వ్యవహారము లేక ప్రాజెక్టుకు సంబంధించి ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమాలోచన లేక నిర్ణయములో పాల్గొనరాదు; మరియు

(బి) ప్రాధికార సంస్థ యొక్క అట్టి సమాలోచన లేదా నిర్ణయము కొరకైన కోరమును ఏర్పాటు చేయు ప్రయోజనము కొరకు అతనిని ఉపేక్షింపవలెను.

(3) ఒక సభ్యుడు ఈ పరిచ్ఛేదము ఉల్లంఘించెనను కారణముపై ప్రాధికార సంస్థ యొక్క ఏదేని చర్య లేక ప్రొసీడింగును ప్రశ్నించరాదు.

5. ప్రాధికార సంస్థ సమావేశములు:

(1) ఛైర్మను, ప్రాధికార సంస్థ యొక్క అధికారితా పరిధిలోనున్నట్టి స్థలము మరియు తాను నిర్ణయించునట్టి సమయములో అవసరమైన అవధిలో అయితే మూడు మాసములకు ఒకసారికి తగ్గకుండా సమావేశమునకు పిలువవలెను.

(2) ప్రాధికార సంస్థ యొక్క ప్రతి సమావేశములో మొత్తము సభ్యుల సంఖ్యలో మూడింట ఒక వంతు లేదా ముగ్గురు సభ్యులు, ఈ రెండింటిలో ఏది ఎక్కువైన అంతమంది కోరము ఉండవలెను.

(3) ప్రాధికార సంస్థ సమావేశమునకు హాజరై తీసుకున్న నిర్ణయమును మరియు ఓటు చేయు సభ్యుల సాధారణ మెజారిటీ ఓట్లచే వర్తింప చేయవలెను; మరియు సమానమైన ఓట్ల విషయంలో ఛైర్మను లేదా అతను హాజరులో లేనపుడు వైస్-ఛైర్మను ఓటు చేయవలెను.

(4) ఛైర్మను లేదా అతను హాజరులో లేనపుడు వైస్-ఛైర్మను ప్రాధికార సంస్థ సమావేశములకు అధ్యక్షత వహించవలెను.

(5) సభ్యత్వములో ఏదేని ఖాళీ ఉన్నప్పటికినీ ప్రాధికార సంస్థ పనిచేయవలెను.

(6) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థ తన స్వంత ప్రక్రియ క్రమబద్ధము చేసుకొనుటకు, ప్రత్యేకించి, సమావేశములు నిర్వహించుకొనుటకు, అట్టి సమావేశముల నోటీసునిచ్చుటకు, దానికైన ప్రొసీడింగులకు, మినిట్స్‌ను సంరక్షణలో ఉంచుటకు మరియు అట్టి మినిట్స్‌ను పరిశీలించి సమర్పించుటకైన స్థాయి ఉత్తరువులను చేయవచ్చును.

6. సభ్యుల చర్యలకు మాన్యత: నియామకములోను లేక అర్హతలలోని ఏదేని లోపము తరువాత తెలియవచ్చిననూ సభ్యుని చర్యలు మాన్యమై ఉండును.

## రెండవ అనుసూచి

(11వ మరియు 12 వ పరిచ్ఛేదములను చూడుము)

ప్రాధికార సంస్థ అధికారములు.

(1) ప్రాధికార సంస్థ అధికారములు:

(ఎ) రాజధాని నగరాభివృద్ధి మరియు రాజధాని ప్రాంత పట్టణాభివృద్ధితో సంబంధమున్న ఏదేని ప్రాజెక్టును నిర్వహించుట లేదా నిర్వహణలో సహాయపడుట;

(బి) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థపై విధించబడిన ఒకటి లేక అంతకెక్కువ కృత్యములకు సంబంధించిన లేక దానితో సంబంధమున్న ఒకటి లేక అంతకెక్కువ లక్ష్యములను నెరవేర్చుటలో భాగంగా రాజధాని ప్రాంతములో పట్టణాభివృద్ధిని చేయు లేదా చేయుటకు ఉద్దేశించిన కంపెనీ లేదా కార్పొరేషనుకు ఋణములు లేదా అడ్వాన్సులను మంజూరు చేయుట;

(సి) డైరెక్టర్లను లేదా సలహాదారులను నామనిర్దేశము చేయుట లేదా ఇతర విధముగా వారితో సహకరించుట లేదా భాగస్వామ్యములో చేరుట లేదా వారితో కలిసి పనిచేయుటకైన ఏదేని ఇతర ఏర్పాటు ద్వారా అట్టి కంపెనీ లేక కార్పొరేషనును నడుపుట, నియంత్రించుట లేదా పర్యవేక్షించుట;

(డి) ప్లానులను ఆమోదించుట;

(ఇ) ఈ చట్టపు ప్రయోజనములకై రెవెన్యూలను పంచుకొనుట లేక ఇతర విధముగా ప్రభుత్వముతో ఉమ్మడి రంగ సంస్థలో చేరుట లేదా ఏర్పాటు చేసుకొనుట;

(ఎఫ్) కంపెనీ లేదా కార్పొరేషనులో స్టాకులు, షేరులు, బాండ్లు లేక డిబెంచర్లలో వాటా తీసుకొనుట;

(జి) ఈ చట్టపు ప్రయోజనములకై ప్రాధికార సంస్థ ద్వారా, ఏదేని చర లేక స్థిరమైన నిర్వహణ లేదా ఎటువంటి మరమ్మతునైనా ఆర్జించుట, అద్దెకిచ్చుట, సేకరించుట, నిర్మించుట, నెలకొల్పుట, తయారు చేయుట, ఏర్పరచుట, నడుపుట;

(హెచ్) ఖరారులు, ఒడంబడికలు, బాండ్లు, దస్తావేజులు లేదా ఒప్పందములు లేదా ఈ చట్టపు ప్రయోజనముల కొరకు అన్ని రకములైన దస్తావేజుల తయారీలో ప్రవేశించుట;

(ఐ) ఈ చట్టము క్రింద ప్రభుత్వముచే చేయబడిన నియమములకు లోబడి ప్రాధికార సంస్థ ద్వారా సదుపాయములు కల్పించబడి, నిర్వహించబడి, నియంత్రించబడి లేదా నడుపబడు వసతి, సేవలు లేదా పనులు లేదా భవనముల, వినోద స్థలములు సాధన సామాగ్రి, సౌకర్యముల ఏర్పాటు కొరకు ప్రాధికార సంస్థ నిర్ధారించునట్టి ఛార్జీలు లేక ఫీజులు విధించుట;

(జె) ప్రాధికార సంస్థచే నియమించబడిన వ్యక్తుల నైపుణ్యమును పెంపొందించు ప్రయోజనమునకైన లేక ప్రాధికార సంస్థచే ఏర్పాటు చేయబడిన సాధన సామాగ్రిని నిర్వహించు రీతితో సహా ప్రాధికార సంస్థ యొక్క సాధన సామాగ్రి సామర్థ్యం కొరకైన మరియు విద్య, పరిశోధన, శిక్షణా సౌకర్యముల ఏర్పాటు కొరకు సహాయపడు ఉత్తరువుల దేనినైనను చేయుట;

(కె) ప్రాధికార సంస్థచే నియమించబడిన వ్యక్తుల కొరకు కన్సల్టెంట్ లేదా విశ్రాంతి గృహములు, క్లబ్ గృహములు మరియు ఆట స్థలములతో సహా అట్టి ఇతర వసతులు మరియు హాస్టళ్లు, గృహముల ఏర్పాటు;

(ఎల్) ప్రాధికార సంస్థచే నియమించబడిన ఎవరేని వ్యక్తికి, వాహన కొనుగోలు, గృహ నిర్మాణము, అతని ఉపయోగము లేదా అతని కుటుంబ నివాసము కొరకై గృహము నిర్మించబడిన ఏదేని స్థలము లేదా గృహమును కొనుగోలు చేయుటకై ఋణముల పూచీకత్తును ఇచ్చుట;

(ఎమ్) ప్రాధికార సంస్థచే ప్రత్యేకముగా ఆమోదించబడిన ప్రయోజనముల కొరకై ఎవరేని సభ్యుడు లేక అతని కుటుంబ సభ్యులకు ఋణములు లేదా స్కాలర్‌షిప్పులను ఇచ్చుట;

(ఎన్) ఏ పేరుతో పిలువ బడినప్పటికినీ వివిధ వర్గాలకు పన్నుల అనుసూచీలను మరియు రాజధాని ప్రాంత వార్షిక బడ్జెటును ఆమోదించుట;

(ఒ) ఈ చట్టపు ప్రయోజనముల పొందికతో కూడిన ఏదేని చర్య లేక ఇతర నిర్ణయము.

2. కార్యపాలక కమిటీ అధికారములు.

(ఎ) ఏ పేరుతో పిలువబడినప్పటికినీ వివిధ వర్గాలకైన పన్నుల అనుసూచీలను మరియు వార్షిక బడ్జెటును చేయునట్లు చూచుట;

(బి) అభివృద్ధి నిధి, వనరుల సమీకరణ ప్రతిపాదనలు, ఆర్థిక స్థోమత, పెట్టుబడి ప్రణాళికలు మరియు ప్రాధికార సంస్థ సమక్షమున ఉంచవలసినట్టి ఇతర విషయములకు సంబంధించిన అన్ని విషయములను పరిశీలించుట మరియు ఆమోదించుట;

(సి) నిర్ణయించబడిన విధంగా ఫీజుల చెల్లింపుపై సహాయపడుటకు లేదా సలహాల కొరకు నిపుణులు, ప్రభుత్వ లేక ప్రైవేటు ఆర్గనైజేషన్లతో సంప్రదించుట;

(డి) ఈ చట్టము క్రింద రూపొందిన కంపెనీల, ఎస్‌పీవీల లేదా అట్టి ఇతర ఉమ్మడి రంగ సంస్థల నిర్వర్తనను పునరీక్షించుట;

(ఇ) ప్లానులు అభివృద్ధి పథకములు, భూసేకరణ ప్రతిపాదనలు మరియు అభివృద్ధి వినియమముల ఆమోదమునకు ముందు వాటిని పరిశీలించుట.

3. కమీషనరు అధికారములు.

(ఎ) ప్రాధికార సంస్థ లేదా కార్యపాలక కమిటీచే ఆమోదించబడిన ప్రాజెక్టులను అమలు పరచుట మరియు ప్రాజెక్టుల అమలు కొరకు అవసరమైన దినవారీ నిర్ణయములను తీసుకొనుట;

(బి) కార్యపాలక కమిటీ మరియు ప్రాధికార సంస్థ యొక్క సమావేశముల కొరకు ఎజెండాను తయారు చేయుట;

(సి) సముచిత సంఖ్యలోని వ్యక్తులతో కమీషనరు కార్యాలయమును ఏర్పాటు చేయుట;

(డి) ఏవేని విలువైన ప్రాజెక్టులు మరియు పెట్టుబడి ప్రణాళికలను తయారు చేసి పరిశీలించుట మరియు ఈ చట్టపు నిబంధనల ననుసరించి ఆమోదమునకు సమర్పించుట;

(ఇ) ప్రాధికార సంస్థ కార్యకలాపముల ఆచరణ సహాయము కొరకు ఈ చట్టపు నిబంధనల ననుసరించి వృత్తిపరసేవలను కల్పించు వారిని మరియు నిపుణులను నియోగించుట;

(ఎఫ్) ప్రాజెక్టుల అందుబాటు మరియు కాలానుగుణంగా తీసుకున్న ప్రథమ చర్యలపై వివిధ శాఖల నిర్వాహక పురోభివృద్ధిని పునరీక్షించుట;

(జి) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థయందు నిహితమైవున్న అధికారములను ప్రాధికార సంస్థ లేక కార్యపాలక కమిటీ యొక్క ఆమోదమును పొందిన మీదట సంబంధిత స్థానిక సంస్థలకు మరియు ప్రాధికారములో పనిచేయుచున్న సిబ్బందికి ప్రత్యాయోజనం చేయుట కొరకు ఏర్పాటు చేయుట;

(హెచ్) ప్రాధికార సంస్థ యొక్క వార్షిక బడ్జెటును మరియు ఏ పేరుతో పిలువబడినప్పటికీ వివిధ వర్గాల పన్నుల అనుసూచిని తయారు చేయుట;

(ఐ) ప్లానులు, భూసేకరణ ప్రతిపాదనలు లేదా అభివృద్ధి పథకములు తయారు చేయుట మరియు వాటి ఆమోదము తరువాత అమలు చేయుట;

(జె) రాజధాని నగర ప్రాంతపు ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు ఆర్థిక వనరులను పెంపొందించుట, కాంట్రాక్టర్లను సేకరించుట, కాంట్రాక్టులను నిర్వహించుట, ప్లానులను ఉద్దేశింపజేసి తయారు చేయుట;

(కె) స్థానిక నికాయములచే ఆమోదిత ప్లానులు, పథకములు మరియు ప్రాజెక్టులు అమలు పరచబడునట్లు చూచుట;

(ఎల్) ఏదేని అభివృద్ధి ప్రాజెక్టు లేక ఈ చట్టము లేదా అభివృద్ధి వినియమముల క్రింద ఆర్థిక సహాయమొసగబడిన పథకము యొక్క అమలుకు సంబంధించి ఏదేని సంస్థ లేక శాఖ లేక కార్యపర ఏజెన్సీ లేక వ్యక్తి లేక ప్రత్యేక ప్రయోజన వాహనము లేదా సర్వే చేయించిన రోడ్ల అభివృద్ధి మరియు హద్దుల నిర్ణయము, సౌకర్యముల దారిహక్కు, బహిరంగ స్థలముల రక్షణ లేదా సదుపాయ కల్పనలపై తాను సబబని భావించునట్టి ఆదేశములను ఇవ్వవచ్చును మరియు ఏదేని అట్టి ప్రాధికారము లేదా వ్యక్తి అట్టి ఆదేశములను పాటించుటకు బద్ధులై ఉండవలెను;

(ఎమ్) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ, జారీ చేయబడినట్టి ఆదేశములను సంస్థ లేక శాఖ లేక కార్యపర ఏజెన్సీ లేక వ్యక్తిచే పాటించబడవలెను:

అయితే, ఆదేశములను నెరవేర్చుటలో అట్టి వ్యక్తి విఫలమైనచో, ఉపపరిచ్ఛేదము (2) క్రింద జారీచేయబడిన ఆదేశములను పాటింపజేయుటకు అవసరమైన చర్యను తీసుకొనుటకు కమీషనరు అర్హత కలిగియుండును మరియు దీనికైన ఖర్చులను సంబంధిత వ్యక్తి/నికాయము నుండి వసూలు చేయవచ్చును;

(ఎన్) రాజధాని నగర ప్రాంతములో పట్టణ నాగరిక మరియు ఉపయోగిత సేవలను నిర్వహించుట;

(ఒ) ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి అభివృద్ధి నిధిని నిర్వహించుట;

(పి) ప్రాధికార సంస్థ యొక్క హితములకు అవసరమైన లేక అనుషంగికమైన ఏదేని ఇతర కార్యకలాపమును దానికైన కారణములను నమోదు చేయుటను చేపట్టుట.

మూడవ అనుసూచి

(35వ పరిచ్ఛేదమును చూడుము)

ఆర్థిక నిబంధనలు.

1. ప్రాధికార సంస్థ యొక్క మొదటి ఆర్థిక సంవత్సరము శాసన ప్రారంభ తేదీన మొదలై 2015 మార్చి 31వ తేదీతో అంతమగును, అంతేతప్ప, ప్రాధికార సంస్థ యొక్క ప్రతి ఆర్థిక సంవత్సరము ఏప్రిల్ 1వ తేదీతో ప్రారంభమై ఆ తరువాత వచ్చే సంవత్సరం మార్చి 31 వ తేదీతో ముగియును.

2. ప్రాధికార సంస్థ తన లావాదేవీల మరియు వ్యవహారాల లెక్కలను మరియు దాని రికార్డులను సరియైన పద్ధతిలో ఉంచవలెను మరియు తన డబ్బులో నుండి చెల్లింపులన్నింటిని సరిగా చేయబడినవని మరియు ప్రాధికార సంస్థచే ఖర్చు చేయబడిన వ్యయములపై సక్రమముగా ప్రాధికార మొసగబడినవని మరియు ఆస్తులపై చాలినంత నియంత్రణను నిర్వహించబడినదని లేదా సంరక్షణలో ఉన్నవని భావించుటకైన అవసర చర్యలన్నింటిని చేపట్టవలెను.

3.(1) ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను అక్కౌంటెంట్ జనరలు లేదా అక్కౌంటెంట్ జనరల్‌తో సంప్రదించిన మీదుట ప్రభుత్వముచే నియమించబడునట్టి ఇతర ఆడిటరుచే ఆడిట్ చేయించవలెను.

(2) కంపెనీల చట్టము 2013 క్రింద కంపెనీ ఆడిటరుగా ఆమోదించబడిననే తప్ప, 2013 లోని 30వ చట్టము ఉపపేరా (1) క్రింద ఆడిటరుగా నియమింప బడుటకు ఒక వ్యక్తి అర్హత కలిగియుండడు.

4. ఆడిటరు యొక్క పారితోషికమును ప్రాధికార సంస్థ నిధుల నుండి చెల్లించవలెను.

5. ప్రాధికార సంస్థ, ప్రతి సంవత్సరము సాధ్యమైనంత వరకు అయితే జూలై 31వ తేదీకి దాటకుండా గడచిన ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆర్థిక వివరణలను తయారుచేయవలెను మరియు వాటిపై ఆడిటు నివేదిక కొరకు ఆడిటరుకు సమర్పించవలెను.

6. (1) ఆడిటరు తన నివేదికలో ఈ క్రింది వాటిని తెలుపవలెను , -

(ఎ) ఆర్థిక నివేదికలు ప్రాధికార సంస్థ యొక్క లావాదేవీలను, వ్యవహారాల పరిస్థితి స్పష్టముగా ఉన్నదీ, లేనిదీ;

(బి) ప్రాధికార సంస్థ ఆస్తులు కొనినటువంటివైననూ, దానముగా ఇచ్చినవైననూ, లేదా ఇతర విధములవైవంటివైననూ వాటి రికార్డులన్నింటితో సహా సరియైన లెక్కలను మరియు ఇతర రికార్డులను ఉంచినదని;

(సి) గడిచిన సంవత్సరమునకు వర్తింపజేసుకున్న అదే పద్ధతిలోని ప్రతిపదికపై ఆర్థిక వివరణలు తయారు చేయబడినవని;

(డి) ఆర్థిక వివరణలు, అకౌంటింగు మరియు ఇతర రికార్డులతో ఒప్పందమై ఉన్నవని;

(ఇ) రశీదులు, వ్యయములు, డబ్బు పెట్టుబడులు మరియు ఆర్థిక సంవత్సరములో ప్రాధికార సంస్థచే ఆస్తుల ఆర్జన మరియు విక్రయములు ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి వున్నవని; మరియు

(ఎఫ్) తాను సబబని భావించునట్టి, ఆడిటు నుండి ఉత్పన్నమైనట్టి ఇతర విషయములు.

(2) ఆడిటరు, ప్రతి సంవత్సరము సెప్టెంబరు 30 తేదీకి తరువాత కాకుండా తన ఆడిటు వార్షిక నివేదికను ప్రాధికార సంస్థకు పంపవలెను.

7. ఆడిటరు ప్రాధికార సంస్థ ద్వారా తన ఆడిటు నిర్వహణలో ఉత్పన్నమైన ఏదేని విషయముపై ఏదో ఒక సమయములో ప్రభుత్వమునకు నివేదించవచ్చును.

8. ప్రాధికార సంస్థ యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి నియమించబడిన అక్కౌంటెంట్ జనరలు లేదా అతనిచే నియమించబడిన ఎవరేని వ్యక్తి, రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి అయన కలిగియున్న అవే హక్కులను, ప్రత్యేకాధికారములను కలిగియుండును మరియు ప్రత్యేకించియు ప్రాధికార సంస్థ యొక్క ఆర్థిక లావాదేవీలకు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా అన్ని సమయాలలోను లెక్కల మరియు ఇతర విషయముల రికార్డులకు సంబంధించిన పూర్తి మరియు స్వేచ్ఛా హక్కును కలిగియుండును.

9. ఆడిటరు లేదా అతని అధీకృత వ్యక్తి అట్టి లెక్కలు మరియు ఇతర రికార్డుల నుండి ఉదాహృతులను లేదా నకళ్ళను తీసుకొనవచ్చును.

10. ఆడిటరు, ఈ చట్టము క్రింద అతని కృత్యముల నిమిత్తం అవసరమని తాను భావించునట్టి వ్యక్తితో సౌలభ్యత లేదా అట్టి వ్యక్తి స్వాధీనములో వున్నట్టి సమాచారమును అందించవలసినదిగా ఎవరైనా వ్యక్తిని కోరవచ్చును.

మూడవ అనుసూచి

(35వ పరిచ్ఛేదమును చూడుము)

ఆర్థిక నిబంధనలు.

1. ప్రాధికార సంస్థ యొక్క మొదటి ఆర్థిక సంవత్సరము శాసన ప్రారంభ తేదీన మొదలై 2015 మార్చి 31వ తేదీతో అంతమగును, అంతేతప్ప, ప్రాధికార సంస్థ యొక్క ప్రతి ఆర్థిక సంవత్సరము ఏప్రిల్ 1వ తేదీతో ప్రారంభమై ఆ తరువాత వచ్చే సంవత్సరం మార్చి 31 వ తేదీతో ముగియును.

2. ప్రాధికార సంస్థ తన లావాదేవీల మరియు వ్యవహారాల లెక్కలను మరియు దాని రికార్డులను సరియైన పద్ధతిలో ఉంచవలెను మరియు తన డబ్బులో నుండి చెల్లింపులన్నింటిని సరిగా చేయబడినవని మరియు ప్రాధికార సంస్థచే ఖర్చు చేయబడిన వ్యయములపై సక్రమముగా ప్రాధికార మొసగబడినవని మరియు ఆస్తులపై చాలినంత నియంత్రణను నిర్వహించబడినదని లేదా సంరక్షణలో ఉన్నవని భావించుటకైన అవసర చర్యలన్నింటిని చేపట్టవలెను.

3.(1) ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను అక్కౌంటెంట్ జనరలు లేదా అక్కౌంటెంట్ జనరల్‌తో సంప్రదించిన మీదట ప్రభుత్వముచే నియమించబడునట్టి ఇతర ఆడిటరుచే ఆడిట్ చేయించవలెను.

(2) కంపెనీల చట్టము 2013 క్రింద కంపెనీ ఆడిటరుగా ఆమోదించబడిననే తప్ప, 2013 లోని 30వ చట్టము ఉపపేరా (1) క్రింద ఆడిటరుగా నియమింప బడుటకు ఒక వ్యక్తి అర్హత కలిగియుండడు.

4. ఆడిటరు యొక్క పారితోషికమును ప్రాధికార సంస్థ నిధుల నుండి చెల్లించవలెను.

5. ప్రాధికార సంస్థ, ప్రతి సంవత్సరము సాధ్యమైనంత వరకు అయితే జూలై 31వ తేదీకి దాటకుండా గడచిన ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆర్థిక వివరణలను తయారుచేయవలెను మరియు వాటిపై ఆడిటు నివేదిక కొరకు ఆడిటరుకు సమర్పించవలెను.

6. (1) ఆడిటరు తన నివేదికలో ఈ క్రింది వాటిని తెలుపవలెను , -

(ఎ) ఆర్థిక నివేదికలు ప్రాధికార సంస్థ యొక్క లావాదేవీలను, వ్యవహారాల పరిస్థితి స్పష్టముగా ఉన్నదీ, లేనిదీ;

(బి) ప్రాధికార సంస్థ ఆస్తులు కొనినటువంటివైననూ, దానముగా ఇచ్చినవైననూ, లేదా ఇతర విధములవైనవంటివైననూ వాటి రికార్డులన్నింటితో సహా సరియైన లెక్కలను మరియు ఇతర రికార్డులను ఉంచినదని;

(సి) గడిచిన సంవత్సరమునకు వర్తింపజేసుకున్న అదే పద్ధతిలోని ప్రతిపదికపై ఆర్థిక వివరణలు తయారు చేయబడినవని;

(డి) ఆర్థిక వివరణలు, అకౌంటింగు మరియు ఇతర రికార్డులతో ఒప్పందమై ఉన్నవని;

(ఇ) రశీదులు, వ్యయములు, డబ్బు పెట్టుబడులు మరియు ఆర్థిక సంవత్సరములో ప్రాధికార సంస్థచే ఆస్తుల ఆర్జన మరియు విక్రయములు ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి వున్నవని; మరియు

(ఎఫ్) తాను సబబని భావించునట్టి, ఆడిటు నుండి ఉత్పన్నమైనట్టి ఇతర విషయములు.

(2) ఆడిటరు, ప్రతి సంవత్సరము సెప్టెంబరు 30 తేదీకి తరువాత కాకుండా తన ఆడిటు వార్షిక నివేదికను ప్రాధికార సంస్థకు పంపవలెను.

7. ఆడిటరు ప్రాధికార సంస్థ ద్వారా తన ఆడిటు నిర్వహణలో ఉత్పన్నమైన ఏదేని విషయముపై ఏదో ఒక సమయములో ప్రభుత్వమునకు నివేదించవచ్చును.

8. ప్రాధికార సంస్థ యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి నియమించబడిన అక్కౌంటెంట్ జనరలు లేదా అతనిచే నియమించబడిన ఎవరేని వ్యక్తి, రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి ఆయన కలిగియున్న అవే హక్కులను, ప్రత్యేకాధికారములను కలిగియుండును మరియు ప్రత్యేకించియు ప్రాధికార సంస్థ యొక్క ఆర్థిక లావాదేవీలకు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా అన్ని సమయాలలోను లెక్కల మరియు ఇతర విషయముల రికార్డులకు సంబంధించిన పూర్తి మరియు స్వేచ్ఛా హక్కును కలిగియుండును.

9. ఆడిటరు లేదా అతని ఆధీకృత వ్యక్తి అట్టి లెక్కలు మరియు ఇతర రికార్డుల నుండి ఉదాహృతులను లేదా నకళ్ళను తీసుకొనవచ్చును.

10. ఆడిటరు, ఈ చట్టము క్రింద అతని కృత్యముల నిమిత్తం అవసరమని తాను భావించునట్టి వ్యక్తితో సౌలభ్యత లేదా అట్టి వ్యక్తి స్వాధీనములో వున్నట్టి సమాచారమును అందించవలసినదిగా ఎవరైనా వ్యక్తిని కోరవచ్చును.

11. పదవ పేరాగ్రాఫు క్రింద ఆడిటరు యొక్క ఏదేని కోరికను సరియైన కారణము లేకుండా నెరవేర్చుటలో విఫలమైన లేదా ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో ఆడిటరును ఇతర విధముగా ఆటంకపరచు, నిరోధించు లేదా ఆలస్యమునకు గురిచేయు ఎవరేని వ్యక్తి అపరాధము చేసినట్లుగా భావించబడవలెను మరియు 10,000/- రూపాయలకు మించనట్టి జరిమానాతోను మరియు ఆ అపరాధము కొనసాగుతున్న సందర్భంలో అట్టి నిర్ణయము చేయబడిన తదుపరి ఆ అపరాధము కొనసాగుతున్న ప్రతి దినమునకు 1,000/- రూపాయలకు మించని జరిమానాతోను శిక్షింపబడవలెను.

12. ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి, అయితే ప్రతి సంవత్సరము సెప్టెంబరు 30వ తేదీకి దాటకుండా ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను మరియు ఆర్థిక వివరణను ఆడిటు చేసిన వెంటనే, ఆడిటరుచే ఆడిటు చేయబడి, ధ్రువీకరించబడిన మరియు కమీషనరుచే సంతకము చేయబడిన ఆర్థిక వివరణల ప్రతిని ఆడిటరు రిపోర్టుతో పాటుగా ప్రభుత్వమునకు సమర్పించవలెను.

13. అక్కౌంటు జనరలు ప్రాధికార సంస్థ యొక్క ఆడిటరు కానప్పుడు, ఆడిటరుచే ఆడిటు చేయబడిన ఆర్థిక వివరణలు మరియు అతనిచే చేయబడిన ఏదేని రిపోర్టు ప్రతిని అక్కౌంటెంటు జనరలుకు మరియు అదే సమయములో ప్రాధికార సంస్థకు సమర్పించవలెను.

14. ప్రభుత్వము, ఆడిటు చేయబడిన ఆర్థిక వివరణలు మరియు ఆడిటరు రిపోర్టును అందుకొనిన వెంటనే వీలయినంత త్వరగా దానిని రాష్ట్ర శాసన మండలికి సమర్పించవలెను.

## ఏడవ అనుసూచి

(151 వ పరిచ్ఛేదమును చూడుము )

(ఆస్తులు, బాధ్యతలు, కృత్యములు మరియు ఉద్యోగుల బదిలీ .)

1. పూర్వ ప్రాధికార సంస్థ రద్దు.

శాసనపు తేదీ నుండి పూర్వ ప్రాధికార సంస్థ తన అస్తిత్వమును కోల్పోవును.

2. ఆస్తులు మరియు బాధ్యతలు బదిలీ:

ఈ చట్టము యొక్క ప్రారంభపు తేదీకి ముందు వెంటనే పూర్వ ప్రాధికార సంస్థ యందు నిహితమైయున్న భూములు, భవనములు ఇతర చర మరయు స్థిరమైన ఆస్తులు హక్కులు, హితములు మరియు ఈ సందర్భంగా పూర్వ ప్రాధికార సంస్థచే చేయబడిన బకాయి, ఉన్న అప్పులు, బాధ్యతలు మరియు ఉత్తరదాయిత్వములు అన్నియు శాసనపు తేదీ తరువాత ఎటువంటి హామీలు లేకుండా బదిలీ అగును మరియు గత ప్రాధికార సంస్థ యందు నిహితమగును.

3. ప్రస్తుతమున్న అగ్రిమెంట్లు మొదలగునవి:

చట్టము చేసిన తేదికి అవ్యవహిత పూర్వము అస్తిత్వములో ఉన్నటువంటి దస్తావేజులు బాండ్లు. అగ్రిమెంట్లు, పత్రములు మరియు నిర్వహణ ఏర్పాట్లు, ప్రభావితమగు ఏదేని ఆస్తి, హక్కులు, హితములు, బాధ్యతలు మరియు ఉత్తరదాయిత్వములు నిహితమైయున్నవన్నియు, ఆ తేదీ తరువాత పూర్వ ప్రాధికార సంస్థకు బదులుగా క్రొత్త ప్రాధికార సంస్థకు యందు నిహితమై పూర్వ ప్రాధికార సంస్థయైన ఏట్లో అట్లే అమలు కలిగియుండుమ మరియు ప్రాధికార సంస్థ దానిలో ఒక పక్షకారుగా ఉండును.

4 శాసనిక ప్రొసీడింగులు పెండింగులో నుండుట:

(1) ఈ చట్టపు ప్రారంభ తేదీకి ముందు వెంటనే పూర్వ ప్రాధికార సంస్థ లేదా దాని తరపున పని చేయుచున్న ఏవరేని వ్యక్తిచే లేక అతని పై పెండింగులో ఉన్న లేదా ప్రస్తుతం ఉన్న ఏదేని ప్రోసీడింగులు, దావా చర్యలు కొనసాగును మరియు ప్రస్తుత ప్రాధికార సంస్థచే దానిని కొనసాగించి, అమలుపరచవలెను.

(2) పూర్వ ప్రాధికార సంస్థకు వాయిదాల రూపంలో చెల్లించిన లేదా చెల్లించవలసిన ఏదేని డబ్బుకు సంబంధించిన ఏదేని ప్రోసీండింగులకు లేదా దావా చర్యలకు ఉప పరిచ్ఛేదము (1) వర్తించదు.

5. ఉద్యోగుల బదిలీ:

(1) ఈ చట్టపు అమలు తేదీ నుండి అంతకు పూర్వము గత ప్రాధికార సంస్థ ద్వారా నియమింపబడిన తేదీకి అవ్యవహితపూర్వము ప్రతి వ్యక్తి అవసరమైనంత నైపుణ్యము మరియు అనుభవము కలిగియున్నట్టి వ్యక్తులను ప్రాధికార సంస్థ యొక్క సమ్మతికి లోబడి ప్రాధికార సంస్థకు బదలీ చేయబడవలెను.

(2) ఉపరిచ్ఛేదము (1) లో ఏమి ఉన్నప్పటికి అటువంటి ఇతర ప్రాధికార సంస్థలు లేదా రాష్ట్రంలోని ఇతర స్థానిక సంస్థలు లేక ఏవేని ఇతర ప్రభుత్వ శాఖలు లేక ఏజెన్సీ, గత ప్రాధికార సంస్థ ఉద్యోగము క్రింద తిరిగి నియమింపబడుటకు ప్రభుత్వము హక్కు కలిగి ఉండును.

6. సేవా షరతులు:

(1) ప్రాధికార సంస్థ ద్వారా అట్టి సమయము వరకు సర్వీసు సేవా షరుతులు, నిబంధనలు రూపొందించునంత వరకు గత ప్రాధికార సంస్థ యొక్క షరతులు, సేవా షరతులు, నిబంధనలు, పథకాలు వర్తించుట కొనసాగును. ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ సేవకు బదిలీ చేయబడిన ప్రతి వ్యక్తి గత ప్రాధికార సంస్థ సర్వీసులో ఇంకనూ కొనసాగుతున్నట్లుగా భావించవలెను.

(2) ప్రాధికార సంస్థ తయారు చేయు షరతులకు, నిబంధనలకు ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ సర్వీసుకు బదిలీ అయిన వ్యక్తులకు ఏర్పడు ఏవేని హక్కులు, సెలవుతో సహా జీతము మరియు సేవా షరతులు మరియు నిబంధనలను పరిగణలోనికి తీసుకోవలెను. ప్రాధికార సంస్థ చేసిన సర్వీసు కాలానికి సంబంధించి ఏదేని అట్టి షరతు లేక నిబంధనము ప్రాధికార సంస్థ క్రింద సేవకు అట్లు బదిలీ అయిన వ్యక్తుల సర్వీసును గత ప్రాధికార సంస్థ క్రింద చేసిన సర్వీసుగా గుర్తించుట కొరకు నిబంధన చేయవలెను.

7. పెన్షను ఉపలబ్ధులు:

(1) ఏదేని పెన్షను గ్రాట్యుటీ లేక వారికి చెల్లించదగు అలవెన్సుల విషయములో ప్రాధికార సంస్థ సర్వీసుకు బదిలీ చేయబడిన వ్యక్తికి వర్తించదగు నిబంధనలు ప్రాధికార సంస్థ ద్వారా తయారు చేయబడు షరతులు, నిబంధనలు ఏవియూ వారి పై విరుద్ధ ప్రభావము చూపరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద పేర్కొనబడిన ఏదేని పెన్షను లేదా ఇతర పథకము యొక్క పరిధిలోవు లేని యెడల మరియు ప్రాధికార సంస్థ సర్వీసులోనున్న ఎవరేని వ్యక్తి పదవీ విరమణ పొందిన లేక చనిపోయిన లేక తీసివేయబడినచో ప్రాధికార సంస్థ తాను సబబని భావించినట్టి అలవెన్సు లేదా గ్రాట్యుటిని అతనికి గాని లేక అట్టి ఇతర వ్యక్తికి లేక అతని పై ఆధారపడియున్న వ్యక్తులకు పూర్తిగా గానీ లేక పాక్షికంగా గానీ నిర్ధారించవచ్చును.

8. క్రమశిక్షణ చర్యల కొనసాగింపు మరియు పూర్తి అగుట:

(1) ఈ చట్టపు అమలు తేదీ నాటికి ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ సర్వీసుకు గత ప్రాధికార సంస్థ నుండి బదిలీ చేయబడిన ఎవరేనీ వ్యక్తి పై ఏదేనీ క్రమశిక్షణ ప్రోసీడింగు పెండింగులో ఉన్నప్పుడు, సాధ్యమైనంత వరకు దానిని ఈ చట్టము క్రింద మరియు దానికి అనుగుణంగానున్న ప్రాధికార సంస్థ ద్వారా కొనసాగించి పూర్తి చేయబడవలెను. అయితే ఆ తేదీన ఏదేనీ విషయము గత ప్రాధికార సంస్థ ద్వారా ఆకర్ణింపబడి లేదా పరిశోధనలో ఉన్నప్పుడు గత ప్రాధికార సంస్థ ద్వారా ఏ విధమైన ఉత్తర్వు లేదా నిర్ణయము చేయబడునో సందర్భానుసారము అట్టి ఉత్తర్వు లేదా నిర్ణయము చేయబడుటకు మరియు ఆకర్ణించబడి పరిశోధన పూర్తిచేయు నిమిత్తము ఈ చట్టములో ఏమున్నప్పటికిని కొనసాగుచున్నట్లు చూడవలెను.

(2) ఈ చట్టపు అమలు తేదీకి పూర్వము తమ సమక్షములో ఆకర్ణించుటకు లేదా పరిశోధించు నిమిత్తము లేదా ఈ చట్టపు అమలు తేదీకి పూర్వము ఆకర్ణించబడి, పరిశోధించిన మీదట ఉత్తర్వు చేయుట కొరకు లేదా నిర్ణయము చేయుట కొరకు గత ప్రాధికార సంస్థ అవ్యవహిత పూర్వము తనలో నిహితమైన ప్రాధికార సంస్థ గత ప్రాధికార సంస్థ అట్టి ఉత్తర్వు లేదా ఆదేశము చేసినట్లుగా భావించి ఆ తేదీకి అవ్యవహిత పూర్వము గత ప్రాధికార సంస్థ లేదా కమిటీకి గల ప్రాధికార నిహితమును అనుసరించి ఆకర్ణన లేక పరిశోధనను పూర్తి చేయవలెను.

(3) ఈ పరిచ్ఛేదమునను సరించి గత ప్రాధికార సంస్థ చేసిన లేక ఇచ్చిన ఏదేని ఉత్తర్వు, నియమము లేదా నిర్దేశము ప్రాధికార సంస్థ ఇచ్చిన ఉత్తర్వు లేక నిర్దేశము ఇచ్చినట్లుగా భావించవలెను. మరియు అది ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థలో నిహితమైన ప్రాధికారమును అనుసరించి ప్రాధికార సంస్థచే చేసిన లేక ఇచ్చిన ఉత్తర్వుగా భావించి అమలులోనికి వచ్చును మరియు ప్రభావము కలిగియుండును.

9. బదిలీకి పూర్వము ఉద్యోగి కర్తవ్య నిర్వహణలో దుర్వర్తన లేక నిర్లక్ష్యము:

ఒక వ్యక్తి గత ప్రాధికార సంస్థ ఉద్యోగములో ఉన్నప్పుడు అతవి కర్తవ్య నిర్వహణలో దుర్వర్తన లేక నిర్లక్షమునకు గురి అయిన యెడల అతను దండింపబడుటకు, హోదాను తగ్గింపబడుటకు, పదవీ విరమణ చేయబడుటకు, తొలగింపుబడుటకు లేదా గత ప్రాధికార సంస్థ ద్వారా ఏదేని ఇతర పద్ధతిలో శిక్షింపబడుటకు బాధ్యుడైనప్పుడు ప్రస్తుత ప్రాధికార సంస్థ అతనిని దండింపవచ్చును, హోదాను తగ్గించవచ్చును మరియు పదవీ విరమణ చేయించవచ్చును, తొలగించవచ్చును లేక ఏదేని ఇతర రీతిలో శిక్షించవచ్చును అయితే అది ఈ చట్టము అమలులోనికి రానిచో ఏట్లో అట్లు తన ప్రాధికారము లేదా ఆదేశము లేక ఇతర విధమైన చర్యకు పాత్రుడైనట్లు చేయవలెను.

ఐదవ అనుసూచి

(151వ పరిచ్ఛేదమును చూడుము)

పరివర్తన కాలిక మరియు వ్యావృత్తులకు సంబంధించిన నిబంధనలు

1. మొదటి ముఖ్య కార్యనిర్వహణాధికారి :

ప్రాధికార సంస్థ యొక్క మొదటి ముఖ్య కార్య నిర్వహణాధికారి ఈ చట్టము అమలు తేదీకి అవ్యవహిత పూర్వము రాజధాని పట్టణమునకు ప్రత్యేక కమీషనరుగా బాధ్యతలు నిర్వహించుటకు నియమింపబడిన వ్యక్తి అయి ఉండవలెను.

2. గత ప్రాధికార సంస్థ యొక్క ప్రాజెక్టులు:

ఈ చట్టపు అమలు తేదీకి పూర్వము గత ప్రాధికార సంస్థ ద్వారా సమర్పించబడిన ప్రణాళిక మరియు ప్రాజెక్టు యొక్క ప్రతిపాదన అయితే వాటిని సంబంధిత చట్టము క్రింద ప్రభుత్వము ద్వారా ఆమోదింపబడని లేక త్రోసిపుచ్చిన ప్రతిపాదనలు కాలాతీతమైనట్లుగా భావించవలెను.

3. వార్షిక నివేదిక:

(1) ఈ చట్టపు నిబంధనలలో ఏమి ఉన్నప్పటికినీ గత ప్రాధికార సంస్థ (వార్షిక రిపోర్టుగా ఈ పేరాలో పేర్కొనబడిన; మరియు ఈ చట్టపు సంబంధిత కృత్యముల నివేదకను) ఒకదానిని తయారు చేసి ప్రయోజనము నిమిత్తము ఆ నివేదిక సమర్పింపబడునంత వరకు అమలులో కొనసాగుతున్నట్లుగా భావించవలెను.

(2). గత ప్రాధికారి వీలైనంత త్వరగా ఈ చట్టపు అమలు తేదీ తరువాత 2014 ఏప్రిల్ 1న ప్రారంభమగు మరియు ఈ చట్టపు అమలు తేదీకి అవ్యవహిత పూర్వము ముగియు కాలావధికి ఒక వార్షిక నివేదికను తయారు చేసి ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(3) వార్షిక నివేదిక అందిన పిమ్మట వీలైనంత త్వరగా ప్రభుత్వము వార్షిక నివేదిక యొక్క ప్రతి నొకదానిని రాష్ట్ర శాసన మండలి సమక్షమున ఉంచుటకు చర్య తీసుకొనవలెను.

(4) ప్రాధికార సంస్థ గత ప్రాధికార సంస్థకు వార్షిక నివేదికను తయారు చేయుటకు అవసరమైన అట్టి గుమాస్తాలను మరియు ఇతర సహాయకులను అందించవలెను.

4. కాంట్రాక్టులు, దస్తావేజులు మొదలగునవి:

(1) సంబంధిత చట్టపు నిబంధనలు క్రింద గత ప్రాధికార సంస్థ ద్వారా లేక దాని తరపున తయారు చేసిన, చేయబడిన, మంజూరు చేసిన ఆమోదించిన లేదా జారీ చేసిన ఏదేని పథకము, కాంట్రాక్టు, దస్తావేజు, లైసెన్సు, సమ్మతి లేక తీర్మానము ఈ చట్టములో

ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప లేక ఏదేని ఇతర వ్రాత పూర్వక శాసనము ద్వారా కొనసాగించి ప్రాధికార సంస్థ ద్వారా తయారు చేసి, చేయబడి, మంజూరు చేయబడి లేక ఆమోదింపబడునట్లుగా భావించవలెను.

(2) ఈ చట్టపు అమలు తేదీకి పూర్వము గత ప్రాధికార సంస్థచే లేక దాని ద్వారా ప్రారంభించబడు ఏ విషయమైననూ ప్రాధికార సంస్థ యొక్క ప్రాధికారము ద్వారా లేక దాని క్రింద కొనసాగించి పూర్తి చేయవలెను.

(3) గత ప్రాధికార సంస్థ చేసిన ఏదేని ప్రత్యేకింపు సందర్భానుసారము అవసరమైననే తప్ప ఏ వ్రాతపూర్వక శాసనముగాని మరియు ఏదేని దస్తావేజుగాని ప్రాధికార సంస్థకు చేసిన ప్రత్యేకింపుగా పరిగణింపరాదు.

5 ఇది వరకే తయారు చేసి మంజూరు చేయబడిన కొన్ని ప్రణాళికలు ఈ చట్టము క్రింద తయారు చేసి మంజూరు చేయబడినవిగా భావించుట:

(1) ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక చట్టము,1920 క్రింద తయారు చేసిన ఏదేని సాధారణ పట్టణ ప్రణాళిక పథకము లేక ఏదేనీ ఇతర శాసనాత్మక అభివృద్ధి ప్రణాళిక లేక ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టము, 1975 క్రింద లేక ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 క్రింద తయారు చేయబడిన మాస్టరు ప్లాన్ రాజధాని ప్రాంతము కొరకు తయారు చేసి మరియు సంబంధిత స్థానిక నికాయము లేక పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ ద్వారా ప్రచురింపబడి మరియు ఈ చట్టపు ప్రారంభమునకు పూర్వము ప్రభుత్వము ద్వారా మంజూరు చేయబడినవి మరియు ఈ చట్టము క్రింద నూతనంగా తయారు చేయబడి మరియు తొలగింపబడి లేదా మార్పు చేయబడిననే తప్ప అమలులో కొనసాగదు.

(2) ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా చట్టము, 1920 క్రింద తయారు చేయబడిన ఏదేనీ వివరణాత్మక పట్టణ ప్రణాళిక పథకము లేక ఏదేని ఇతర శాసన ప్రాంత అభివృద్ధి ప్రణాళిక లేదా జోనులు అభివృద్ధి ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) చట్టము, 1975 లేక ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 క్రింద తయారుచేసిన మరియు పూర్తి రాజధాని ప్రాంతపు లేక అందులోని భాగము మరియు ఈ చట్టపు ప్రారంభమునకు పూర్వము ప్రభుత్వము ద్వారా మంజూరు చేయబడి సంబంధిత స్థానిక సంస్థ లేదా పట్టణ అభివృద్ధి ప్రాధికార సంస్థ ద్వారా ప్రచురించినవి, ఈ చట్టము క్రింద నూతనముగా తయారు చేసి, తొలగించి లేక మార్పు చేసిననే తప్ప అమలులో కొనసాగదు.

డా. పి. నారాయణ

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి,

పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి

## ఉద్దేశాలు కారణాలు

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 (2014లోని 6వ చట్టము) యొక్క 5వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)ననుసరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని, హైదరాబాదును నియత దినమున అనగా 2-06-2014వ తేదీన మరియు అప్పటి నుండి పది సంవత్సరములకు మించని కాలావధి పాటు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉండటానికి మరియు సదరు ఉప-పరిచ్ఛేదము (1)లో తెలిపిన కాలావధి ముగిసిన తరువాత, హైదరాబాదు తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా ఉండటానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వేరొక కొత్త రాజధాని ఏర్పాటునకు సదరు ఉప-పరిచ్ఛేదము (2) వీలు కలిగిస్తున్నది.

ఆవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు రాజధానిగా ఉండే స్థలాన్ని నిర్ధారించి, సదరు ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన రీతిలో రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధిపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుచేత ఇతర విషయాలతోపాటు ఈ క్రింది లక్ష్యాలను సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏ.పి.సి.ఆర్.డి.ఏ) చట్టమును చేయడానికి నిర్ణయించడమైనది.

చర్యల ప్రధానాంశములు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

(i) రాజధాని ప్రాంతం అభివృద్ధి ప్రాంతంలో ప్రణాళిక, సమన్వయం, నిర్వహణ, ఆర్థిక సహాయం, నిధులు సమకూర్చుకొనుట మరియు సదరు ప్రాంతపు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని పెంపొందించుట;

(ii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు 'రాజధాని ప్రాంతము'ను ప్రఖ్యానించుట;

(iii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కొరకు కొత్త రాజధాని నిర్మాణమును చేపట్టుట;

(iv) కొత్త రాజధాని ప్రాంతంలో పట్టణ సేవలను సమకూర్చుట, యాజమాన్యము వహించుట, నిర్వహించుట మరియు పర్యవేక్షించుట;

(v) రాజధాని ప్రాంతంలో నివసించే పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచుట;

ఇతర విషయములతోపాటుగా ఈ క్రింది వాటిని ఏర్పాటుచేయుటకు కూడా నిర్ణయించడమైనది:-

(i) పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాలతో కూడిన అభివృద్ధి ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార ప్రాంతాన్ని ప్రఖ్యానించుట;

(ii) ప్రఖ్యానించబడిన అభివృద్ధి ప్రాంతము కొరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు;

(iii) ప్రాధికార సంస్థ యొక్క అధికారములు మరియు కృత్యములు;

(iv) కార్యనిర్వహణ కమిటీ యొక్క అధికారములు మరియు కృత్యములు;

(v) రాజధాని ప్రాంత అభివృద్ధి కమీషనరు యొక్క అధికారములు మరియు కృత్యములు;

(vi) వంద సంవత్సరముల కాలావధికి సమ్యగ్దృష్టి (పర్స్పెక్టివ్) ప్రణాళిక, ఇరవై సంవత్సరముల కాలావధికి రూపకల్పన ప్రణాళిక మరియు పది సంవత్సరముల కాలావధికి సవివరమైన మాస్టర్ ప్రణాళికల తయారీ;

(vii) అభివృద్ధి ప్రణాళికల తయారీ మరియు అమలు అనగా,-

(1) భూమి సమీకరణ పథకము, (2) పట్టణ ప్రణాళిక పథకము, (3) ప్రాధికార సంస్థ అధికారితా పరిధి లోపలి ప్రత్యేక ప్రాంత అభివృద్ధి పథకము;

(viii) భూమి అభివృద్ధి మరియు వినియోగమును ప్రోత్సహించుట;

(ix) భూమి మరియు భవనములను అనధికారికంగా అభివృద్ధిపరచినందుకు చేపట్టదగు చర్య;

(x) భూముల ఆర్జన, సేకరణ మరియు వ్యయనము;

(xi) ఫీజు మరియు ఛార్జీల నిర్ధారణ, విధింపు, మరియు వసూలు చేయుట;

(xii) ఆర్థిక, అక్కౌంట్లు, బడ్జెటు మరియు ఆడిటు;

5. ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

డా. పి. నారాయణ

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి,

పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి

## ఆర్థిక వివరణ

1. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ బిల్లు, 2014, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతమును ప్రఖ్యాపించుటకు ఉద్దేశిస్తున్నది. ఇది పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాలతో కూడి ఉంటుంది ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయుటకు వీలు కలిగిస్తున్నది.

2. ప్రాధికార సంస్థ యొక్క కృత్యములలో అభివృద్ధి ప్రాంతమునకు సమ్యగ్దృష్టి (పర్స్పెక్టివ్) ప్రణాళిక, స్వరూప బృహత్ ప్రణాళిక మరియు ప్రత్యేక మౌళిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళిక చేరి ఉంటాయి. మరియు ప్రాధికార సంస్థ అధికార పరిధిలో (1) భూ సమీకరణ పథకము, (2) పట్టణ ప్రణాళిక పథకము, (3) ప్రత్యేక ప్రాంత అభివృద్ధి ప్రాంతము వంటి అభివృద్ధి పథకాల తయారీ మరియు అమలు చేరి ఉంటాయి.

3. ఈ చట్ట ప్రయోజనము నిమిత్తము ఈ బిల్లు రూ.1,000 కోట్ల (ఒక వెయ్యి కోట్ల రూపాయలు) ప్రథమ మూలధనంతో రాజధాని ప్రాంత అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయుటకు వీలు కల్గిస్తున్నది. ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, అభివృద్ధి ప్రాంతములో అభివృద్ధి సదుపాయాలు మరియు మౌళిక సదుపాయాలను చేపట్టుటకు రూ.250 కోట్లతో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ కొరకు ఆవృత నిధిని ఏర్పాటు చేయుటకు కూడా ఈ బిల్లు వీలు కలిగిస్తున్నది.

4. ప్రప్రథమంగా రూ.1,250 కోట్ల ఆర్థిక వ్యయం ఉంటుంది.

డా. పి. నారాయణ

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి,
పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండములు 1(2), 2(2), (30)(కె), (31), 3, 4, 5, 6, 8,9, 12, 13, 15, 17, 19, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 30, 31, 32, 33, 34, 36, 37, 38, 41, 42, 44, 45, 46, 47, 48, 50, 51, 61, 62, 64, 65, 66, 67, 68, 69, 79, 82, 89, 90, 97, 99, 102, 103, 105, 106, 107, 108, 109, 110, 112, 113, 114, 115, 119, 120, 121, 126, 131, మరియు 132 వాటిలో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనలను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారము ఇచ్చుచున్నది.

అట్లు జారీ చేసిన అధిసూచనలు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షము నందు ఉంచవలెను. అవి శాసన మండలి చేయు ఏవేని మార్పులకు లోబడి ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

డా. పి. నారాయణ

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి,

పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి

Printed by the Commissioner of Printing, Govt. of Andhra Pradesh, Hyderabad.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ :

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ బిల్లు, 2014ని రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. పి. నారాయణ
పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి,
పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి

కె. సత్యనారాయణ రావు.
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, Govt. of Andhra Pradesh, Hyderabad.